ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 351, పేజీలు : 10+4 వెల : 6.50

జమ్మూ చేరిన రాహుల్ జోడో యాత్ర 2లో

రేపు ఎఇఇ పరీక్ష.. ఉదయం, మధ్యాహ్నం నిర్వహణ 7లో

## మాడిన డెక్కన్ మాల్‌ను ఇక కూల్చడమే!



మంటల్లో మాడిన మాల్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది

### భారీ అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులకు అందిన అగ్నిమాపక, నిట్, బల్దియా నివేదిక

### భవన యజమానిపై కేసు

### ఆచూకీ తెలియని ముగ్గురు

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన కిషన్‌రెడ్డి, కలెక్టర్, అధికారులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** నగరంలోని మినిస్టర్స్ రోడ్‌లో గురువారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదంపై అగ్నిమాపక శాఖతో పాటు వరంగల్ నిట్, బల్దియా ఇతర విభాగాలతో కూడిన బృందం అందించిన నివేదిక పోలీసులకు అందింది. మంటల తాకిడికి భవనం పూర్తిగా పగుళ్ల బారి ఏ క్షణమైనా కూలిపోయే పరిస్థితిలో వుందని ఆ నివేదికలో వుండడంతో భవనం చుట్టుపక్కల ప్రాంతంలో బందోబస్తు పెంచి రాకపోకలను నిలిపివేశారు. ఈ ప్రమాదంలో గల్లంతయిన ముగ్గురు కార్మికుల ఆచూకీ 24 గంటలు గడిచిని ఇంకా తెలియరాలేదు. భవనం పరిస్థితిని అంచనా వేసేందుకు పోలీసు, అగ్నిమాపక శాఖలు డ్రోన్‌ను వాడారు. హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో డ్రోన్‌ను తొలిసారిగా వాడడంగమనార్హం. మరోవైపు ప్రమాదం కారణంగా చుట్టుపక్కనగల బస్తీల ప్రజలను ≫2



కాలి బూడిదైన భవనం



### రిపబ్లిక్‌డే విశిష్ట అతిథిగా
## ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా ఎల్‌సిసీ హాజరవుతున్నారు. వచ్చేవారమే ఎల్‌సిసీ భారత్‌కు రానున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అధికారికంగా ప్రకటించింది. పశ్చిమాసియా, అరబ్ ప్రపంచం నుంచి ఐదో నేతగా ఎల్‌సిసీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నారు. 24వ తేదీ న్యూఢిల్లీకి రానున్న ఎల్‌సిసీని విదేశాంగశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ ఎయిర్ పోర్టులో స్వాగతిస్తారు. తర్వాత ≫2

### కామారెడ్డి, జగిత్యాల
# మాస్టర్ ప్లాన్‌ల రద్దు



మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్

### మున్సిపల్ కౌన్సిళ్ల తీర్మానం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** వివాదాస్పదంగా మారిన కామారెడ్డి, జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌లు రద్దుచేస్తూ రెండు మున్సిపాలిటీల పాలకవర్గాలు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. రెండు మున్సిపాలిటీల పరిధిలోని కొన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించి మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారు. అయితే అందులో పలువురు రైతులకు చెందిన పొలాలు ఉండటం, వారు దీనిపైనే ఆధారపడి జీవనాధారం పొందుతూ ఉండటంతో రైతుల్లో ఆందోళనలు మొదలయ్యాయి. కామారెడ్డిలో రైతు ఆత్మహత్యకు పాల్పడటం, కామారెడ్డి, జగిత్యాల ప్రాంతాల్లో రైతులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడటంతో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. రైతులకు సంఘీభావంగా పలువురు అండగా నిలవడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. నిత్యం ధర్నాలు, ఆందోళనలతో ఈ ప్రాంతాలు సమస్యాత్మకంగా మారాయి. భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసినా వందలాదిగా కదిలివస్తున్న రైతులను కట్టడి చేసే పరిస్థితి లేకుండా పోయింది. దీనిపై మంత్రి కెటిఆర్ కూడా గతంలో స్పందించారు. ప్రజల ఆమోదం లేకుండా అభివృద్ధి చేయడం జరగదని, ఈ విషయంలో ముందుగా రైతులకు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

కాగా శుక్రవారం కామారెడ్డి, జగిత్యాల మున్సిపల్ కౌన్సిళ్ల ప్రత్యేక సమావేశం జరిగింది. జగిత్యాలలో మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పాతముసాయిదా డ్రాఫ్ట్‌ను రద్దుచేస్తున్నట్లు పాలక వర్గం ప్రకటించింది. గత కొన్ని రోజులుగా మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని ఆరు గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. పాత మాస్టర్‌ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ చేసిన నిరసనలు, రాస్తారోకోలతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. గత డిసెంబరు 15వ తేదీన మాస్టర్ ప్లాన్ ముసాయిదాకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. రైతుల నిరసనలతో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తున్నామని చెప్పడం, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో ≫2



### 71 వేల మందికి
## నియామక పత్రాలు

### రోజ్‌గార్ మేళాలో పంపిణి చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం 71వేలమందికి నియామక పత్రాలను పంపిణీచేసారు. ప్రధాని మోడీ ఈ కార్యక్రమాన్ని విడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించారు. రోజ్‌గార్ మేళాతో తమ ప్రభుత్వ సుపరిపాలనను స్పష్టం చేస్తున్నదని ≫2

### రూ. 36,300 కోట్ల అమెజాన్‌వెబ్ పెట్టుబడులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి20:** ప్రముఖ ఇంర్నేషనల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ రాష్ట్రంలో పెట్టుబడులు పెంచుతున్నట్లు ప్రకటించింది. 2030 నాటికి రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏడబ్ల్యూఎస్ ఎంపవర్ ఇండియా ఈవెంట్‌లో అమెజాన్ ప్రకటించింది. ఈ ప్రకటనను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ≫2

# రేవంత్, కోమటిరెడ్డి భేటీ



శుక్రవారం గాంధీభవన్‌లో రేవంత్‌తో భేటీ అయిన కోమటిరెడ్డి

### గాంధీభవన్‌లో అలిగి బయటకు వచ్చిన విహెచ్

### అసంతృప్తులను చల్లార్చే పనిలో మాణిక్‌రావు ఠాక్రే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి20:** గాంధీభవన్‌లో శుక్రవారం రోజు ఆసక్తికర సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే హాథ్ సే హాథ్ కార్యక్రమంపై పార్టీ నేతలతో చర్చించేందుకు గాంధీభవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఠాక్రేను కలిసేందుకు వచ్చిన ఎంపీ కోమటిరెడ్డి.... టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. కాసేపు వీరిద్దరూ సీరియస్‌గా చర్చించుకోవడం... కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి రేపింది. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత... టిపిసిసి,కోమటిరెడ్డి మధ్య గ్యాప్ మరిం పెరిగింది. ఈ నేపథ్యంలో ఇరువురు నేతలు ఏదో అంశంపై సీరియస్‌గా చర్చించుకోవడంతో పార్టీ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇద్దరూ నేతలూ ఏం మాట్లాడుకున్నారా? అని మీడియాతో పాటు, పార్టీ నేతలు కూడా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. రేవంత్ పిసిసి చీఫ్ అయినప్పటి నుంచి వెంకట్‌రెడ్డి పార్టీ కార్యకలాపాలక దూరంటా ఉంటున్నారు. ఇటీవల మునుగోడు ఎన్నిక నేపథ్యంలో విభేదాలు మరింత ముదిరాయి. రేవంత్‌ను లక్ష్యంగా చేసుకుని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాంటిది,ఇప్పుడు ఇద్దరూ కలవడం విశేషమని చెప్పాలి. కాగా, ఏడాదిన్నర తర్వాత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గాంధీభవన్‌లో అడుగు పెట్టారు.

**తానెప్పుడూ గాంధీభవన్‌కు రానని చెప్పలేదు**

అంతకు ముందు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మాణిక్‌రావు ఠాక్రే తనకు ఫోన్‌చేశారని చెప్పారు. అందుకే ఆయనతో భేటీ అయ్యేందుకు వచ్చాననితెలిపారు. తన నియోజకవర్గ పనుల్లో బిజీగా ఉండటం ≫7



### టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి 2లో

### ఐఎఎస్‌ల కేసు విచారణ
## 27కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** తెలంగాణలో పనిచేసే 12 మంది ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ కేటాయింపుల వివాదంపై విచారణను హైకోర్టు ఈనెల 27కు వాయిదా వేసింది. డిజిపి అంజనీకుమార్ సహా 12 మంది కేడర్ కేటాయింపుల వివాద పిటీషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్. తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. ట్రిబ్యునల్ వేర్వేరుగా తీర్పులు వెలువరించిందని ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ అభిప్రాయపడ్డారు. ≫2

### గృహనిర్మాణం - రోడ్లు, భవనాల
# శాఖలో విలీనం

### ఆస్తులు, ఉద్యోగులు ఆర్ అండ్ బికి బదలీ చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ నిర్మాణ శాఖ రద్దు అయింది. రోడ్లు, భవనాలు శాఖలో (ఆర్ అండ్ బి) గృహ నిర్మాణ శాఖను విలీనం చేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. గృహ నిర్మాణశాఖ ఆస్తులు, ఉద్యోగులు, సిబ్బంది రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవాలని సాధారణ పరిపాలన, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. కాగా ఈ శాఖలోని గృహ నిర్మాణ సంస్థ, రాజీవ్ స్వగృహ, దక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విధంగా గృహ నిర్మాణ శాఖలో ఎలాంటి కార్యక్రమాలు లేకపోవడంతో పాటు, బలహీన వర్గాల గృహనిర్మాణాన్ని ఇతర శాఖలు నిర్వహిస్తుండటంతో ఆ శాఖను మూసివేతకు ఉపక్రమించింది.

కాగా దశాబ్దాలుగా పేదల ఇండ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, అందువల్ల సిబిసిఐడి విచారణకు ఆదేశిస్తూ గతంలోనే కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు చాలా మంది అవినీతికి పాల్పడ్డారని తేల్చింది. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తలదన్నే పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు సీఎం కెసిఆర్ అదే సమయంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఇందిరమ్మ ఇండ్ల స్థానంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చి వాటిపనులను ఇతర శాఖలకు అప్పగిం ≫2

(నేడు మరియు రేపు) భారతదేశపు అతి పెద్ద డిస్కౌంటు ఆఫరు

ఒక్క సిద్ధ నవరత్న ఉంగరం చమత్కారములు అనేకం...

రాశి రత్నములు మరియు నవరత్న ఉంగరములలో దేశపు అతి పెద్ద సంస్థానం, గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్. ప్రపంచంలోని ఏ రంగంలోనైనా కానివ్వండి, లేదా ఏదేని మతానికి చెందిన వారైనా కానివ్వండి, వ్యాపారంలో గాని, ప్రైవేటు లేదా ప్రభుత్వ ఉద్యోగంలో గాని, విశ్వాసంతో ఉంగరాన్ని ధరించిన వెంటనే లాభాలు మొదలవుతాయి, విద్యార్థులకు కూడా లాభాలు మరియు నిరుద్యోగులకు కూడా ఉపాధి లభిస్తుంది. మన:శ్శాంతి కోసం కూడా నవరత్న ఉంగరాన్ని ధరించండి. ఇది అడ్జస్టబుల్ ఉంగరం. దీనిని ఎవరైనా ధరించవచ్చు, స్త్రీలు గానీ, పురుషులు గానీ, చిన్నాపెద్దా ఎవరైనా ధరించవచ్చు.



ఏదేని జ్యోతిష్యుడు లేదా పండితుణ్ణి అడగాల్సిన అవసరం లేదు, ఇందులో అన్ని నవగ్రహ సమస్యల పరిష్కారం గలదు. మరియు ధరించగానే అన్ని కార్యములు సిద్ధించడం ప్రారంభమవుతుంది. పంచధాతువులతో తయారైన బంగారు తాపడం చేసిన నవరత్న ఉంగరం శుభ ముహూర్తంలో విధి విధానాలతో పూజింపబడి పంపబడుతుంది-పగడము, ముత్యము, పచ్చ, పుష్యరాగం, అమెరికన్ వజ్రము, నీలము, గోమేధికము, మాణిక్యం, వైఢూర్యము వంటి అన్ని సహజ రత్నాలు ఇందులో పొదగబడతాయి.

గుర్తుంచుకోండి-నవరత్న ఉంగరాన్ని అన్ని మతాలకు చెందిన వ్యక్తి ధరించవచ్చు, దీనిని శాస్త్రం మరియు జ్యోతిష్యం రెండూ అంగీకరించాయి. ధరించగానే లాభాలు మొదలు...

నవరత్న ఉంగరాలకు సంబంధించి ఇది మునుపెన్నడూ మీరు చూసి ఎరుగని భారతదేశపు అది పెద్ద డిస్కౌంట్ ఆఫరు, గురుకుల ఆశ్రమం నుండి ఇది మహా బంపర్ డిస్కౌంట్ ఆఫరు, 6,000/- విలువ గల నవరత్న సిద్ధ ఉంగరం కేవలం రూ.1490 లకే ఆర్డరు చేయండి. 2 రోజుల వరకు మాత్రమే.

రాశి ఉంగరం వేలికి ధరించిన వెంటనే లాభాలు ప్రారంభమవుతాయి. అయినా ఎవరికైనా ఎపుడైనా ప్రభావం తగ్గుతుందనిపిస్తే 70% సొమ్ము వాపసు తీసుకోవచ్చును

నవరత్న ఉంగరం మీ యొక్క పేరు మరియు ప్రదేశం ఆధారంగా శుభ ముహూర్తంలో విధి విధానాల ప్రకారం అభిమంత్రించబడిన మీదట మీకు పంపబడుతుంది. ఆ తర్వాత మాత్రమే మీరు రూ.1490/-లు చెల్లించాల్సి ఉంటుంది. మరేమీ చెల్లించనవసరం లేదు (ఉచిత హోం డెలివరీ)

ఆర్డరు చేసేందుకు- అన్నింటికీ మించినది వాట్సాప్ నెం.93958033102, 9828310000 పై మీ పేరు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్ వ్రాసి పంపండి, ఆర్డరు బుక్ అవుతుంది లేదా క్రింద రాయబడిన నెంబరుకు SMS చేయండి, లేదా Gurukulashram.com వెబ్‌సైట్ పై కూడా ఆర్డరు బుక్ చేయవచ్చు, లేదా హిందీ, ఇంగ్లీషులో (ఫోన్ పై ఆర్డరు చేయవచ్చు) ధన్యవాదములు

గ్రహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)

11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్

ఆర్డరు చేయండి సమయం: ఉ॥8 నుండి సా॥8 గం.ల వరకు

9166021237, 9636092237, 9672708648, 9672645185



అగ్ని ప్రమాదానికి గురైన మాల్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# మాస్టర్ ప్లాన్‌ల రద్దు

≫ ఈ తీర్మానాన్ని ఆమోదించడంతో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ ముసాయిదా రద్దు అయ్యింది. కామారెడ్డి మున్సిపాలిటీలో కూడా మాస్టర్‌ప్లాన్ రద్దు చేస్తూ తీర్మానం చేశారు. చైర్‌పర్సన్ జాహ్నవి, వైస్‌చైర్మన్‌తో పాటు 49 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. మాస్టర్ ప్లాన్ పై రైతులు ఆందోళన చేస్తున్నారని, దానిపై స్పష్టత కోసమే ఈఅత్యవసర సమావేశం ఏర్పాటుచేసినట్లు చైర్‌పర్సన్ జాహ్నవి తెలిపారు. రైతుల పక్షానే మున్సిపల్ కౌన్సిల్ ఉంటుందని, బిఆర్‌ఎస్ పార్టీ కూడా రైతుల పక్షపాతిగా ఉందని ఆమె అన్నారు. డిజైన్ డెవలప్‌మెంట్ ఫోరమ్ ఇచ్చిన మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేస్తున్నట్లు తీర్మానించామని ఆమె స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదారి పట్టించడం వల్ల కొంత అయోమయం ఏర్పడి రైతులు ఆందోళనకు దిగారని ఆమె అన్నారు. ఎవ్వరికీ అన్యాయం చేసేది ఉండదని, ఈ విషయంలో ప్రతిపక్షాలు చేసేకుట్రలను నమ్మవద్దని ఆమె అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపొందించిన తరువాత కూడా 60 రోజుల పాటు ప్రజలు, రైతుల నుంచి అభ్యంతరాలు తీసుకున్నామని ఆమె అన్నారు. అన్నింటినీ పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని ఆమె అన్నారు. వాటిని కూడా ప్రభుత్వానికి పంపించామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఇండస్ట్రియల్ జోన్ చేయడం జరగదని ఆమె స్పష్టం చేశారు.

# ఐఎఎస్‌ల కేసు విచారణ 27కు వాయిదా

≫ అన్ని పిటీషన్లను రెగ్యులర్ బెంచ్ విచారిస్తుందని సూచించారు. వ్యక్తిగత వాదనలు వినిపిస్తామని అధికారుల తరఫు అడ్వకేట్‌లు కోర్టుకు తెలుపగా తదుపరి విచారణను 27కు వాయిదా వేసింది.కోర్టు విచారణ సందర్భంగా పికె మహంతి, అభిషేక్ మహంతి, ఐఎఎస్ రోనాల్డ్ రోస్ తదితరులు హాజరయ్యారు. ఏపీ క్యాడర్‌కు చెందిన 12 మంది ఆల్ ఇండియా సర్వీస్ ఆఫీసర్ల క్యాడర్ క్యాట్ మధ్యంతర ఉత్వర్వులతో తెలంగాణలో పనిచేస్తున్నారు. సోమేశ్‌కుమార్ క్యాడర్ విషయంలో వారం కిందటే హైకోర్టు స్పష్టమైన తీర్పును ఇవ్వడం అందుకు అనుగుణంగా డీవోపీటీ ఆదేశాలు రావడంతో ఆయన తెలంగాణలో సిఎస్ పోస్టును వదులుకుని రెండు రోజుల వ్యవధిలోనే ఏపీలో రిపోర్ట్ చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డీజీపీ హోదాలో ఉన్న అంజనీకుమార్ కూడా ఏపీ క్యాడరే. ఆయనతో పాటు ఐపిఎస్‌లు సంతోష్ మెహ్రా, అభిలాష్ భిష్త్ ఉన్నారు. ఐఎఎస్‌లలో టిఎస్‌పీఎస్సీ సెక్రటరీగా ఉన్న వాణీ ప్రసాద్,ఎడ్యుకేషన్ సెక్రటరీ వాకాటి కరుణ, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రోనాల్డ్ రాస్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి,ఆయుష్ కమిషనర్ ఏ.ప్రశాంతి, మరో ఐఏఎస్ సేతు మాధవన్,కాటా ఆమ్రపాలి(ప్రస్తుతం సెంట్రల్ డిప్యూటేషన్) ఏపీలో పనిచేయాల్సి ఉండగా క్యాట్ ఉత్తర్వులతో తెలంగాణ క్యాడర్‌లో పనిచేస్తున్నారు. సోమేశ్‌కుమార్‌కు వచ్చిన మాదిరే వీళ్లకూ వచ్చే అవకాశం ఉంది. ఇక తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐఎఎస్‌లు శివశంకర్ లహోటీ, హరికిరణ్, గుమ్మల్ల సృజన ఏపీలో పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కేటాయింపులను సవాలు చేస్తూ 12 మంది అధికారులు... గతంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు.

# మాల్‌ను ఇకకూల్చడమే!

≫ అధికారులు ఖాళీ చేయించగా ఇందులో కొందరు శుక్రవారం నాడు తమ ఇళ్లకు చేరుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనం యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పరారీలో వున్న అతని కోసం గాలింపు చేబట్టారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్రతో పాటు అగ్ని మాపక శాఖ అధికారులు పలువురు సందర్శించారు.

సంచలనం రేపిన మినిస్టర్స్ రోడ్‌లోని డెక్కన్ స్టోర్స్ భవనం అగ్ని ప్రమాదం ధాటికి పాడైపోయి కుప్పకూలే స్థితికి చేరుకుంది. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు ఈ భవనంలో ఏకధాటిగా మంటలు చెలరేగడం తెలిసిందే. అగ్నిమాపక శాఖ అతికష్టంతో మంటలను ఆర్పివేసినా మంట ల ధాటికి భవనంలోని దాదాపు అన్ని చోట్ల పగుళ్లు బారాయి. భవనం పరిస్థితిని అంచనా వేసేందుకు అగ్నిమాపక శాఖతో పాటు వరంగల్ నిట్ డైరక్టర్ రామారావు, బల్దియా, విద్యుత్ విభాగం అధికారులతోకూడిన ఓబృందం రంగంలో దిగి పలు అంశాలను పరిశీలించి శుక్రవారం సాయంత్రం పోలీసు శాఖకు ఓ నివేదికను అంది ంచింది. ఈ నివేదికలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ నివేదికలో అగ్ని ప్రమాదం జరిగిన భవనం బాగాపాడైందని తేలింది. మంటల తాకడికి చాలాచోట్ల బీటలు వారినట్లు వుంది. దీంతో ఈ భవనం ఏ క్షణమైనా కూలిపోయే స్థితిలో వుందని ఆ నివేదిక వెల్లడించడంతో దీని చుట్టుపక్కన ఎవరురాకుండా వుండేందుకు బందోబస్తు చేబట్టారు, భవనం ముందరిరహదారిపై రాకపోకలను నిషేధించారు. నిపుణుల నివేదిక అందిన నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం భవనం పరిస్థితిని అం చనా వేసేందుకు డ్రోన్‌ను వాడారు. ఈ డ్రోన్ భవనం బయటి ప్రాంతంలో చక్కర్లు కొట్టడంతో పాటు కెమెరా సహాయంలో లోపల కొంతభాగం వరకు వీడియో తీసిం ది. ఈ వీడియోలో కూడా భవనం శిథిలాల దిబ్బగా వుందని వెల్లడయ్యింది. దీంతో భవనం దరిదాపులోకి ఎవరు రాకుండా చూడసాగారు.

మరోవైపు ఈ దుర్ఘటనలో గల్లంతయిన ముగ్గురు కార్మికుల ఆచూకీ ఇంకా తెలియ రాలేదు. గురువారం ఉదయం మంటలు చెలరేగిన సమయంలో లోపల వున్న వారిని రక్షించేందుకు వెళ్లిన బిహా ర్‌కు చెందిన వాసిం, జునైద్, జహీర్ అనే కార్మికులు తమ సహచరులను బయటకు పంపినా వారు మాత్రం మంటల్లో చిక్కుకుని బయటకు రాలేక పోవడం తెలిసిందే. వీరి కోసం భవనం వెనుక భాగంలో పై భాగంలో గాలించి నా ప్రయోజనం కలగలేదు. వీరి కోసం అగ్నిమాపక శాఖ అధికారులు కూడా ప్రయత్నించగా ఇందులో ఇద్దరు అస్వస్తతకు లోనయ్యారు. వీరిని వెంటనే ఆసుపత్రిలో చే ర్పించగా ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. అగ్ని ప్రమాదం సంభవించిన భవనంలో మంటలు ఆర్పే ందుకు అగ్నిమాపక శాఖ తీవ్రంగా శ్రమించడం విదితమే. సుమారు 12 గంటల పాటు కష్టపడిన తరువాతే మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. అయితే మంటల తీవ్రతకు భవనంలోని గోదలతో పాటు పైకప్పుకు బీటలు పడి పెచ్చులు ఊడసాగాయి. దీంతో భవనం ఎప్పుడైనా కూలిపోయే అవకాశం వుండడంతో లోపలికి, సెల్లార్ లోపలకు వెళ్లేందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది వెనుకంజ వేశారు. అగ్నిమాపక శాఖ వద్ద గల భారీ ఫైరింజన్ల సహాయంతో మంటలు అదుపులోకి వచ్చినా వీటి ద్వారా భవనం లోపలకు వెళ్లేందుకు సిబ్బంది యత్నించినా కు దరలేదు. కాగా మంటల తాకిడికి పక్కనే గల బస్తీల ప్రజలను అధికారులు వెంటనే ఖాళీ చేయించడం తెలిసిందే. పదుల సంఖ్యలో కుటుంబాలను అక్కడి నుంచి ఖాళీ చేయించి వారిని పునరావాస శిబిరాలకు తరలించిన బల్దియా అక్కడ వారికి భోజన వసతులను కల్పించింది. కాగా శుక్రవారం ఉదయం మంటలు అదుపులోకి రావడంతోపాటు పరిస్థితి సద్దుమణగడంతో ప్రజలు తిరిగి తమ ఇళ్లకు చేరుకోవడం ప్రారంభిం చారు. మంటలు చెలరేగిన భవనం పక్కనే వున్న వారిని ఇళ్లకు రావద్దని అధికా రులు కోరడంతో వారు పునరావాస శిబిరాలలోనే వుండగా కొంతదూరంలో వున్న వారు ఇళ్లకు చేరారు. అగ్ని ప్రమాదం సమయంలో గల్లంతయిన ముగ్గురు కార్మికుల ఆచూకీ కనుగొనేందుకు అగ్నిమాపక శాఖ శుక్రవారం ఉదయం నుంచి ప్రయత్నించినా అక్కడి పరిస్థితులు అను కూలించలేదు. దీంతో మధ్యాహ్నం డ్రోన్ సహాయంతో భవనం లోపలి పరిస్థితులను అధికారులు పరిశీలించారు. ఈ వీడియోలో ఇద్దరు కార్మికుల మృతదేహాలు వున్నట్లు వార్తలు రాగా వీటిని సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్ర ఖండించారు. డ్రోన్ ద్వారా గల్లంతయిన వారి మృతదేహాలను గుర్తించిందనే వార్తలు పుకార్లేనని ఆయన అన్నారు. వారి ఆచూకీ ఇంకా తెలియదని వారికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని, భవనం పూర్తిగా కాలిపోయిన స్థితిలో వున్నందున లోపలికి వెళ్లే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. అయితే గల్లంతయిన వారి కోసం గాలింపు జరుగుతుందని ఆయన తెలిపారు. కాగా అగ్ని ప్రమాదం సంభవించిన భవనం యజమానిపై రాంగోపాల్‌పేట్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. భవనంలో పలు అంతస్తులు అక్రమంగా నిర్మించినట్లు తేలడంతో పాటు అగ్ని ప్రమాదం జరిగేందుకు, మంటల వ్యాపించేందుకు కారణమైనందుకు యజమానిపై కేసులు నమోదు చేశారు. కాగా ఈ భవనాన్ని కూల్చేందుకు బల్దియా సన్నాహాలు చేయసాగింది. పాడైన భవనాలను కూల్చి వేయడంలో పేరున్న ఓ కంపెనీకి ఈ బాధ్యతలను బల్దియా అప్పగించిందని తెలిసింది.



శుక్రవారం జమ్మూలోని కతువా ప్రాంతానికి చేరిన రాహుల్ జోడో యాత్ర

# జమ్మూ చేరిన రాహుల్ యాత్ర

**శ్రీనగర్, జనవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర శుక్రవారం జమ్మూలోని కతువా జిల్లాలో జరిగింది. రాహుల్ బృందం పంజాబ్ నుంచి జమ్మూలోకి గురువారమే ప్రవేశించింది. శుక్రవారం 125వ రోజున రాహుల్ యాత్ర షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా..తీవ్రమైన చలి, మంచు కారణంగా గంట ఆలస్యమైంది. కాసేపు నలుపురంగు రెయిన్ కోటు ధరించిన రాహుల్, ఆ తర్వాత దాన్ని తీసేసి సంప్రదాయిక టీ షర్ట్‌తోనే ముందుకు సాగారు. శుక్రవారం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రాహుల్ యాత్ర కతువాలోని హట్లీమోడ్ నుంచి జమ్మూలోని చద్వాల్ వరకు దాదాపు 23 కిలోమీటర్లమేర సాగాలి. రాహుల్‌తో పాటు యాత్రలో పాల్గొంటున్న ఆయన బృందం సభ్యులకు స్థానిక పోలీసులతోపాటు పారా మిలిటరీ బలగాలు భద్రత కల్పిస్తున్నాయి. రాహుల్‌కు జమ్మూలో ఘన స్వాగతం లభించింది. కతువా జిల్లా సరిహద్దులోని మధోపూర్(పంజాబ్) వద్ద వందలాదిమంది నృత్యాలు, పాటలతో రాహుల్‌కు స్వాగతం పలికారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన రాహుల్ పాదయాత్ర జనవరి 30న శ్రీనగర్‌లో జరిగే భారీ కార్యక్రమంతో ముగియనున్నది.

**ఇలాంటి పాదయాత్ర శంకరాచార్య తర్వాత రాహుల్‌దే : ఫరూఖ్ అబ్దుల్లా**

రాహుల్‌ను కలుసుకునేందుకు కాశ్మీర్ అగ్రనేతల్లో ఒకరైన నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా లఖన్‌పూర్‌కు వెళ్లారు. అక్కడ జరిగిన ర్యాలీలో ఫరూఖ్ మాట్లాడుతూ రాహుల్‌ను అద్వైత సిద్ధాంతి శంకరాచార్యతో పోల్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు యాత్ర జరిపిన శంకరాచార్యుల తర్వాత..మళ్లీ అలాంటి యాత్ర జరిపిన తొలి వ్యక్తి రాహులేనని ఫరూఖ్ ప్రశంసించారు. 'శతాబ్దాల క్రితం శంకరాచార్యులవారు ఇక్కడకు వచ్చారు. అప్పట్లో రోడ్లు లేవు. ఇదంతా అడవి. నడుచుకుంటూ శంకరాచార్య ఇక్కడికి వచ్చారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు పాదయాత్రతో చేరుకున్న రెండో వ్యక్తి రాహుల్‌గాంధీ అని ఫరూఖ్ అన్నారు.

భారత దేశాన్ని ఐక్యంగా ఉంచడమే రాహుల్ యాత్ర ఉద్దేశమని ఫరూఖ్ అన్నారు. 'భారత్‌లో విద్వేషం సృష్టిస్తున్నారు. మతాలను ఉసిగొలుపుతు న్నారు. గాంధీ, రామ్(రాముడు)కు చెందిన ఈ దేశంలో అందరం ఒక్కటే. ఈ యాత్ర ఇండియాను ఐక్యంగా ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నం. దీని శత్రువులు దేశానికీ, మానవత్వానికీ, ప్రజలకు కూడా శత్రువులే అని ఫరూఖ్ అన్నారు.

# ఎన్‌ఎఫ్‌సి హౌసింగ్‌సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్

**ఘట్‌కేసర్, జనవరి 20, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఎన్‌ఎఫ్‌సీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (టిబి-162) ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని ఉద్యోగుల హౌసింగ్ సహకార సొసైటీ మేనేజి ంగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు మేడ్చల్ జిల్లా సహకారశాఖ డిప్యూటీ డైరక్టర్ వి.నాగలింగచారీ నోటిఫికేషన్ జారీ చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 349267
2nd Prize Rs.7000/- 89664
3rd Prize Rs.3500/-
20110 26721 26730 30803 44195
50924 72388 89016 93702 98055
4th Prize Rs.200/-
0765 2226 2633 3324 3761 4987 5368
5374 8202 9567
5th Prize Rs.100/-
0493 0777 3007 3056 3298 5137 7374
7841 8175 8392
6th Prize Rs.50/-
0200 2049 3554 4979 6319 8151 9049
0430 2119 3807 5042 6342 8190 9412
0453 2231 3950 5210 6365 8299 9483
0473 2251 4079 5276 6431 8365 9541
0480 2276 4123 5302 6793 8524 9606
0810 2460 4142 5361 6804 8595 9784
0860 2534 4143 5555 6959 8695 9810
0888 2564 4299 5585 7136 8832 9884
1050 2689 4445 5646 7170 8855 9909
1206 2765 4460 5879 7216 8868 9989
1291 2782 4544 5932 7220 8892
1408 2792 4567 6017 7278 8893
1490 3150 4725 6075 7367 8938
1491 3322 4765 6117 7946 8986
1751 3534 4964 6145 8132 9021

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 885694
2nd Prize Rs.7000/- 64913
3rd Prize Rs.3500/-
19598 19964 29713 31409 47160
59092 75644 83543 88620 94491
4th Prize Rs.200/-
0667 1562 2927 3602 5437 6460 6974
7379 7554 9016
5th Prize Rs.100/-
0564 1107 2148 3888 5889 6278 6623
6746 8407 9857
6th Prize Rs.50/-
0043 2113 3323 5367 6578 7749 8991
0076 2330 3353 5497 6602 7862 9000
0268 2483 3530 5584 6606 7973 9011
0447 2500 3832 5610 6610 8127 9032
0774 2529 3861 5674 6913 8129 9095
1443 2653 4005 5770 6986 8391 9578
1469 2700 4039 5861 7009 8408 9636
1503 2713 4299 5882 7115 8453 9657
1573 2778 4437 5897 7139 8459 9792
1580 2912 4555 5910 7173 8578 9803
1581 2955 4642 5943 7284 8625
1596 2998 4796 5951 7336 8706
1666 3035 4816 6093 7365 8745
1709 3265 5011 6302 7479 8750
1854 3297 5232 6527 7746 8918

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 294579
2nd Prize Rs.7000/- 47936
3rd Prize Rs.3500/-
24946 26978 32170 40355 44032
60269 66221 80986 93441 94027
4th Prize Rs.200/-
0316 1018 1625 4063 4954 5267 6345
7781 9266 9688
5th Prize Rs.100/-
2620 3038 3737 7025 8027 8178 8218
8418 8813 9947
6th Prize Rs.50/-
0063 1614 2953 3869 5223 7073 8479
0102 1727 3096 3895 5254 7110 8681
0220 1834 3184 3982 5273 7117 8942
0254 1860 3218 4104 5308 7309 9029
0507 1961 3260 4124 5405 7323 9237
0719 2016 3321 4162 5770 7448 9336
0933 2248 3401 4376 5866 7565 9376
1019 2263 3495 4476 6106 7566 9494
1058 2399 3496 4479 6287 7631 9721
1070 2412 3553 4618 6325 7831 9805
1188 2428 3595 4621 6642 8017
1268 2838 3640 4628 6746 8019
1306 2907 3719 4765 6845 8078
1472 2926 3857 4790 7055 8123
1504 2938 3862 5153 7060 8381

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 145738
2nd Prize Rs.7000/- 68356
3rd Prize Rs.3500/-
07823 26196 32993 55890 69965
75556 86249 88136 94364 97676
4th Prize Rs.200/-
0380 2943 3543 4556 4876 4997 4998
5625 8816 9409
5th Prize Rs.100/-
2747 2908 3141 5003 6020 6132 6383
6603 7253 7267
6th Prize Rs.50/-
0106 1458 2604 3892 5394 6849 8072
0123 1480 2608 4137 5462 6925 8084
0246 1597 2682 4244 5492 6980 8631
0297 1600 2699 4378 5495 7035 8695
0335 1816 2914 4472 5520 7041 8949
0348 1827 2970 4637 5582 7502 9088
0354 1850 3139 4639 5634 7507 9099
0484 1867 3182 4749 5801 7664 9263
0563 2086 3216 4874 5900 7759 9392
0700 2237 3419 4898 5955 7781 9527
0997 2292 3461 5086 6224 7818
1032 2403 3588 5211 6341 7862
1043 2422 3684 5314 6360 7879
1253 2471 3821 5380 6414 7961
1376 2535 3839 5392 6557 8070

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 498643
2nd Prize Rs.7000/- 67220
3rd Prize Rs.3500/-
10549 19561 20660 21551 32985
33616 48157 79286 79757 98486
4th Prize Rs.200/-
1228 2042 2158 2533 3781 4279 5641
6353 7114 7974
5th Prize Rs.100/-
0043 1227 1469 2702 3529 5633 6939
7033 8179 8514
6th Prize Rs.50/-
0017 1761 3757 4865 6020 7440 9069
0040 1890 3816 5019 6150 7593 9098
0294 2096 4020 5035 6235 7725 9101
0593 2185 4232 5092 6274 8002 9181
0733 2505 4314 5128 6433 8083 9287
0845 2542 4388 5136 6582 8142 9341
0880 2683 4446 5248 6631 8322 9406
1054 2909 4472 5269 6658 8406 9533
1093 3168 4473 5384 6677 8555 9624
1194 3280 4505 5412 6822 8698 9673
1397 3288 4506 5638 6830 8699
1629 3526 4560 5770 6935 8725
1711 3569 4585 5783 7098 8817
1720 3633 4633 5855 7206 8982
1745 3654 4700 5959 7281 9053

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 256325
2nd Prize Rs.7000/- 12660
3rd Prize Rs.3500/-
06909 09842 19376 34020 36894
42086 45131 87731 89095 95501
4th Prize Rs.200/-
0657 1857 2968 3099 3408 5253 5442
5581 6293 9936
5th Prize Rs.100/-
0154 0800 1325 2065 4189 8049 8178
8362 9906 9975
6th Prize Rs.50/-
0001 1773 3024 4695 6475 7504 8888
0215 2030 3061 4749 6500 7701 8894
0548 2079 3086 5154 6528 7704 9158
0626 2127 3093 5275 6709 7722 9165
0713 2176 3215 5322 6762 7749 9482
0862 2224 3375 5451 6791 7912 9494
0946 2257 3499 5468 7021 7943 9559
1090 2355 3623 5553 7044 7991 9656
1179 2362 3792 5573 7046 8139 9682
1345 2465 3824 5599 7067 8229 9803
1404 2815 4005 5725 7078 8274
1499 2914 4159 5852 7234 8288
1502 2966 4192 6214 7235 8440
1549 2977 4348 6369 7358 8758
1677 3020 4591 6433 7466 8804

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 352143
2nd Prize Rs.7000/- 09527
3rd Prize Rs.3500/-
06322 18231 27028 28100 31610
45147 52726 55970 65467 91788
4th Prize Rs.200/-
0616 0620 0984 1759 2247 4563 6163
7583 9569 9946
5th Prize Rs.100/-
0179 0591 0901 2606 2854 3371 7416
7551 8358 8383
6th Prize Rs.50/-
0147 1756 3645 5194 6330 7554 8842
0149 1867 3869 5197 6367 7690 9172
0229 1910 3887 5291 6397 7715 9347
0277 1936 3910 5373 6457 7779 9467
0292 2116 3954 5384 6458 7977 9529
0321 2237 4037 5436 6475 8019 9550
0691 2243 4041 5669 6481 8050 9560
0729 2525 4045 5840 6493 8151 9862
0792 2617 4392 5850 6613 8407 9900
1272 2685 4568 5956 6614 8491 9913
1306 2716 4855 6174 6968 8700
1319 2988 4911 6176 7115 8765
1446 3145 4975 6227 7166 8782
1598 3302 4992 6233 7327 8811
1631 3436 5070 6285 7399 8832

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 593450
2nd Prize Rs.7000/- 16332
3rd Prize Rs.3500/-
30370 38607 45102 49101 64445
67047 76820 79150 80006 85353
4th Prize Rs.200/-
0004 0236 1708 1795 2347 4494 4512
6626 6868 8064
5th Prize Rs.100/-
0009 4572 4686 4900 5157 5250 6016
6576 9063 9778
6th Prize Rs.50/-
0031 1588 3077 4528 6229 7542 9311
0207 1712 3083 4535 6267 7582 9344
0493 1859 3153 4712 6288 7766 9444
0506 1895 3209 4742 6680 8103 9482
0524 2074 3315 4877 6682 8340 9550
0751 2138 3385 5204 6777 8512 9695
0775 2344 3435 5280 6816 8549 9871
0848 2677 3660 5333 6819 8557 9953
0855 2786 3984 5565 6896 8567 9971
1036 2833 4016 5630 6997 8570 9980
1058 2870 4202 5671 7067 8657
1082 2937 4381 5894 7094 8736
1144 2944 4407 5903 7137 8920
1255 3023 4477 6021 7337 8952
1330 3060 4508 6182 7370 9257

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 736721
2nd Prize Rs.7000/- 34602
3rd Prize Rs.3500/-
10969 36169 51500 55461 57814
65726 74235 88212 93730 94187
4th Prize Rs.200/-
0018 0974 1727 2274 2281 3565 4841
6709 6957 9902
5th Prize Rs.100/-
0606 2493 4244 5476 6704 8513 9058
9148 9635 9740
6th Prize Rs.50/-
0008 1751 3923 5553 6996 8690 9507
0169 1927 3940 5605 7146 8702 9536
0191 1981 4086 5698 7219 8813 9589
0213 2445 4107 5737 7376 8840 9606
0595 2635 4125 6017 7384 8898 9697
0613 2840 4294 6181 7465 8912 9769
0645 3163 4354 6279 7718 9083 9808
1043 3243 4553 6402 7790 9091 9816
1056 3397 4785 6475 8188 9134 9864
1292 3427 4859 6480 8335 9296 9873
1346 3475 4907 6646 8339 9338
1354 3497 5198 6674 8443 9377
1467 3544 5270 6875 8495 9475
1591 3808 5344 6990 8659 9482
1726 3912 5469 6992 8682 9484

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 635642
2nd Prize Rs.7000/- 62189
3rd Prize Rs.3500/-
04441 15301 31477 38229 38717
50539 74613 75810 78987 87324
4th Prize Rs.200/-
0450 1028 2096 4164 4222 4874 6703
6774 7316 8216
5th Prize Rs.100/-
1151 2490 2761 2991 5753 6629 7622
7791 8355 9743
6th Prize Rs.50/-
0000 1666 3766 5413 6939 7941 9192
0062 1945 3897 5414 7017 8073 9228
0275 2090 3985 5636 7020 8076 9229
0313 2221 4024 5774 7149 8082 9295
0478 2500 4070 5898 7331 8214 9305
0592 2543 4208 6094 7363 8296 9440
0644 2617 4304 6114 7418 8322 9528
0687 3035 4321 6527 7433 8492 9746
0925 3124 4328 6549 7593 8528 9911
1082 3275 4519 6621 7605 8856 9964
1155 3358 4640 6641 7635 8945
1351 3664 4745 6752 7668 8956
1357 3714 4907 6853 7684 9079
1562 3720 5098 6886 7828 9163
1588 3765 5312 6892 7867 9164

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 965633
2nd Prize Rs.7000/- 54732
3rd Prize Rs.3500/-
19736 21824 32121 32545 43719
54315 65167 76432 87626 98318
4th Prize Rs.200/-
0088 1507 2321 2930 4448 6373 6618
6727 7924 9946
5th Prize Rs.100/-
0061 0862 3463 3591 4964 5985 6092
8205 8731 9178
6th Prize Rs.50/-
0137 1414 3035 4620 6207 7254 9062
0256 1534 3074 4958 6240 7332 9130
0275 1600 3095 4972 6298 7392 9344
0323 1637 3145 5068 6443 7531 9465
0428 2006 3298 5184 6526 7653 9498
0517 2337 3388 5273 6532 7747 9505
0613 2486 3573 5316 6559 7788 9559
0984 2515 3608 5394 6689 7834 9632
1077 2638 3624 5472 6707 7852 9866
1096 2661 3714 5526 6748 8212 9938
1105 2763 3783 5546 6751 8754
1121 2765 3786 5905 6847 8874
1161 2884 3798 5925 6990 8883
1224 2952 4213 5971 7012 8987
1375 3021 4331 6198 7248 9019

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 831712
2nd Prize Rs.7000/- 75132
3rd Prize Rs.3500/-
18264 18803 29819 31221 42524
53881 64571 75633 86522 86937
4th Prize Rs.200/-
1437 1525 2661 3101 5268 5336 5724
6357 7309 8972
5th Prize Rs.100/-
0330 0769 1425 2195 4345 4372 6103
6104 6787 8084
6th Prize Rs.50/-
0009 1955 3311 4692 5981 7396 9186
0212 1974 3368 4717 6080 7928 9242
0242 2144 3381 4761 6114 7935 9298
0433 2249 3577 4933 6187 7990 9427
0537 2335 3579 4968 6448 8081 9442
0927 2402 3593 5022 6528 8247 9452
1060 2498 3717 5144 6539 8270 9586
1447 2519 3778 5327 6644 8389 9733
1548 2562 3927 5396 6679 8496 9785
1610 2582 4269 5681 6706 8582 9896
1669 2712 4310 5713 6886 8692
1675 2818 4396 5793 7003 8772
1799 2998 4444 5804 7073 8872
1845 3249 4643 5937 7108 9038
1915 3305 4687 5951 7169 9132

# ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసీ

≫ రోజు ఎల్‌సిసీ ప్రధానిమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఉపాధ్యక్షుడు ధంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుస్తారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఎల్‌సిసీ గౌరవార్థం విందు ఇస్తారు. జనవరి 26వ తేదీ గణతంత్రదినోత్సవ పేరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా గౌరవ వందనం స్వీకరిస్తారు. ఎల్‌సిసితోపాటే 120 మంది సభ్యులున్న ప్రత్యేక దళం ఈసారి పేరేడ్‌లో పాల్గొంటున్నది. ఈ సందర్భంగానే రెండుదేశాలమధ్య కొన్ని ఒప్పందాలుకూడా జరగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ ఈజిప్టు దేశాలమధ్య 75 ఏళ్లుగా కొనసాగుతున్న దౌత్యబంధాలకు నిదర్శనంగా ఒక తపాలాబిళ్లను కూడా విడుదలచేస్తారు.

రెండుదేశాలమధ్య ఆర్థికసంబంధాలపై చర్చలుజరుగుతాయి. గోధుమ సరఫరాపైనా ప్రస్తావనకు రావచ్చు. భారత్ గత ఏడాది ఇజిప్టుకు 61వేల టన్నుల గోధుమలను మూడు విడతలుగా ఎగుమతిచేసింది. భారత్ గోధుమలపై నిషేధం ఎత్తివేసిన తర్వాత భారీ ఎత్తున సరఫరాలను పెంచింది. ఈజిప్టు వాస్తవానికి ఉక్రెయిన్, రష్యాలనుంచే దిగుమతిచేసుకుంటుంది. రెండుదేశాలమధ్య రక్షణ సంబంధాలుకూడా మెరుగ్గా ఉన్నాయి. మరోసారి మోడీ అధ్యక్షతన జరిగేభేటీలో వీటిపైనా చర్చలుజరుపుతారు. తేజాస్, ఆకాశ్ హెలికాప్టర్ల కొనుగోలుకు సంబంధించి కూడా ఒప్పందాలు జరగవచ్చని అంచనా.

# శాఖలో విలీనం

≫ చారు. దీంతో గృహ నిర్మాణ శాఖను రోడ్లు, భవనాల శాఖలో విలీనం చేసే పనులను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో గత ఏడాది మార్చి నెలలోనే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించిన అధికారులు ఆ ఫైలు ఆమోదానికి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. చివరకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఆ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## వారం - వర్జ్యం

**21-1-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
అమావాస్య రా.03-12; పూర్వాషాఢ ఉ.09-33
వర్జ్యం సా.05-00 ల 06-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు.సహనంతో వ్యవహరించండి.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** వివాదాలు మరింత జటిలం. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**వృశ్చికం:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల ఆగమనం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నియామక పత్రాలు

≫ మా చిత్తశుద్ధి అంకితభావానికి నిదర్శనమని, ఎన్నికల్లో తామిచ్చిన హామీలు నెరవేరుస్తున్నామనడానికి ఇదే తార్కాణమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. వాణిజ్యప్రపంచంలో వినియోగదారులే సర్వశ్రేష్ఠుడన్న నినాదం ఉందని, అదేవిధంగా నిరంతరం పౌరుడే సరైన వ్యక్తి అన్న నినాదంతో మా సుపరిపాలన కొనసాగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం నిరంతరం ఉపాధి కల్పన, స్వయం పాధికి తోడ్పాటు నివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ఏడాది ప్రధాని ప్రారంభించిన ఈరోజ్‌గార్‌మేళానుంచి మొత్తం పది లక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతోప్రారంభించినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్న మోడీ ధృఢనిశ్చయానికి అనుగుణంగా రోజ్‌గార్‌మేళా కొనసాగుతున్నట్లు తెలిపారు. నిరంతర ఉపాధి కల్పనకు రోజ్‌గార్‌మేళా కీలకం అవుతుందని పిఎంఒ తెలిపింది. దేశంలోని యువతకు అర్థవంతమైన అవకాశాలను కల్పించి వారి సాధికారతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంచేసేందుకు ఎంతో దోహదంచేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికయిన కొత్త అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వపరిధిలోని జూనియర్ ఇంజనీర్లు, లోకోపైలట్లు, టెక్నిషియన్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు, స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అకౌంటెంట్లు, గ్రామీణడాక్ సేవకులు, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్లు, టీచర్లు, నర్సులు, డాక్టర్లు, సామాజిక భద్రత అధికారులు వంటి పోస్టుల్లో నియమితులయినట్లు ప్రధాని కార్యాలయం వివరించింది. కర్మయోగి ప్రారంభ్ కింద వారికి శిక్షణ ఇవ్వడంజరుగుతుందని ఆన్‌లైన్ అవగాహన కోర్సులు అందరు కొత్త నియామక అభ్యర్థులకు ఉంటుందని పిఎంఒ వెల్లడించింది. జనవరినుంచి అందరు కేంద్రమంత్రులు విభిన్న రాష్ట్రాల్లో పర్యటించి రోజ్‌గార్‌మేళకింద యువతకు ఉపాధి నియామకాలకు ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. సీనియర్‌మంత్రులు ధర్మేంద్రప్రధాన్, పియూష్‌గోయాల్, హర్‌దీప్‌సింగ్‌పూరి, అనురాగ్‌ఠాకూర్ వంటి వారుకూడా ఈ యాత్రల్లో పాల్గొంటారు. కేబినెట్‌లోని మొత్తం 45 మంది మంత్రులు ఈమేళాలో భాగస్వాములవుతారని పిఎంఒ వివరించింది.

# టిటిడి ధార్మిక సలహాదారుగా చాగంటి

**తిరుమల, జనవరి 20 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా ప్రముఖ ప్రవచనకర్త, పండితుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నియమితుల య్యారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అధ్యక్షతన హెచ్‌డిపిపి,ఎస్వీబిసి కార్యనిర్వాహక కమిటీ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు. టిటిడి ధార్మిక కార్యక్రమాలను, హిందూ ధర్మప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు, జనంలోకి తీసుకెళ్లేందుకు వీలుగా కోటేశ్వరరావు పేరును కమిటీ సూచించింది. గ్రామీణ యువత భాగస్వామ్యంతో మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, మరిన్ని కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. గ్రామస్థులకు భజన, కోలాటం కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైనసామాగ్రిని అందించేందుకు తీర్మానించారు.

# అమెజాన్‌వెబ్ పెట్టుబడులు

≫ కెటిఆర్ స్వాగతించారు. ఏడబ్ల్యూఎస్ ప్రకటన సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ పౌరులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ-గవర్నెన్స్,హెల్త్‌కేర్,మున్సిపల్ కార్యకలాపాలను మెరుగుపరిచేందుకు ఈ డేటా సెంటర్లను ఉపయోగిస్తామన్నారు. ఈ డేటా సెంటర్‌తో దేశంలోనే ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎంపవర్ ఇండియా ఈవెంట్‌లో దావోస్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆమెజాన్ సంస్థ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ ప్రధాన కేంద్రంగా తెలంగాణ మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో ఆగని అగ్నిప్రమాదాలు

**జనావాసాల మధ్య గోదాములు, ఫ్యాక్టరీలు, డిపోలు, వాణిజ్య సంస్థలు.. ఎక్కడా కానరాని భద్రత**

**ప్రమాదాలప్పుడే తూతూ మంత్రం చర్యలు.. ఆనక నిర్లక్ష్యం**

**మొన్న బోయిగూడ, నిన్న రూబీ హోటల్, తాజాగా రాంగోపాల్‌పేట్ దుర్ఘటనలు**




**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** జంటనగరాల్లో వరుస అగ్ని ప్రమాదాలు ఆయా ప్రాంతాల ప్రజలను భీతిల్లేలా చేస్తున్నాయి. జనావాసాల మధ్య ఫ్యాక్టరీలు, గోదాములు, పలు రకాల డిపోలు నిబంధనలకు విరుద్ధంగా వుంటున్నా ఎక్కడా భద్రత ప్రమాణాలు కానరావడం లేదు. ఈ నేపథ్యంలోనే నగరంలో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. రాంగోపాల్‌పేట్‌లోని ఓ అరంతస్తుల భవనంలో గురువారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదం కారణంగా చుట్టుపక్కన గల పలు బస్తీల ప్రజలను ఉన్నపళంగా ఇళ్లను ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో అగ్ని ప్రమాదంలో మంటలను ఆ ర్పేందుకు అగ్నిమాపక శాఖ రాష్ట్ర చరిత్రలోనే 90కి పైగా ఫైర్ ఇంజన్లను వాడాల్సి వచ్చింది. ఇక్కడి మంటలను అదుపు చేసేందుకు జంట నగరాలు, శివార్లలోని అ న్ని అగ్నిమాపక కేంద్రాలకు చెందిన ఫైర్ ఇంజన్లను తరలించాల్సి వచ్చింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు గల్లంతవగా వారి ఆచూకీ తెలియరాలేదు. వారు మరణించి వుం టారని భావిస్తున్నారు. నగరంలో గడచిన 10 నెలల వ్యవధిలో ఇది మూడవ భారీ అగ్ని ప్రమాదంగా చెప్పాలి. గత ఏడాది మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని బోయి గూడ వద్ద టింబర్ డిపో, స్క్రాప్ డిపోలలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 11 మంది బిహార్ వలసకూలీలు సజీవ దహనం అవడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచ లనం రేపింది. దీని తరువాత గత సెప్టెంబర్ నెలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో గల రూబీ హోటల్‌లో సంభవించిన ప్రమాదంలో ఎనిమిది దుర్మరణం చెందారు. బోయిగూడ, రూబీ హోటల్ దుర్ఘటనల తరువాత సర్కారీ విభాగాలు మేలుకుని వుంటే రాంగోపాల్‌పేట్ ఘటర జరిగివుండేది కాదనడంలో అతిశయోక్తి లేదు. దేశంలో ఐదవ అతిపెద్ద నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరంలో అనేకచోట్ల కాలనీలు, జన సమ్మర్థం ఎక్కువగా బస్తీలలో ఏర్పాటైన పరిశ్రమలు, గోదా ములు, డిపోలు, వాణిజ్య సంస్థలు అగ్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. నిన్నమొన్నటి వరకు శివార్లలోని పారిశ్రామికవాడల్లోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించేవి. కానీ నేడు పారిశ్రామికవాడలతో పాటు స్క్రాప్ గోదాములు, ప్లాస్టిక్ వస్తువుల గోదాములు, టింబర్ డిపోలు, హోటళ్లు, వాణిజ్య సంస్థల్లోనూ అగ్నిప్రమా దాలు చోటుచేసుకుంటుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. మామూలుగా అయితే పారిశ్రామికవాడలతో పాటు గోదాములు, డి పోలలో అగ్నిప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి వున్నా ఎక్కడా ఈ ఏర్పాట్లు కానరావడం లేదనేది బహిరంగ రహస్యమే. ఇరుకైనచోట్ల గోదాములు, డిపోలు, వాణిజ్య సంస్థలు, ఇవివున్న భవనాలలో అక్రమంగా వున్న సెల్లార్‌లలో నిబంధనలకు విరుద్ధంగా నిలువ వుంటున్న పెట్రో కెమికల్స్, ఇతర ప్రమాదకరమైన రసాయనాలు నిలువ వుండడం, వీటి పక్కనే కాలనీలు వుండడంతో అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి బాధ్యుడెవరన్న దానికి సర్కారీ విభాగాలే సమాధానం చెప్పాలి. 2019 జనవరి 30వ తేదీన నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రాత్రి ఏడున్నర గంటల సమయంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం కోట్లాది రూపా యల ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. 200కు పైగా స్టాల్స్ అగ్నికి ఆహుతయ్యాయి. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు రాకపోకలు సాగించేందుకు అనేక మార్గాలు వుండడం, ప్రమాదం ఒకచోట మాత్రమే సంభవించడంతో ఆ సమయంలో అక్కడ వున్న వేలాది మంది సురక్షితంగా బయటపడగలిగారు. ఒకవేళ మంటలు అన్ని వైపులా చుట్టుముట్టి వుంటే, ప్రమాదం సంభవించిన స్టాల్స్ వద్ద జనం ఎక్కువగా వుండివున్నా ప్రాణ నష్టం ఊహాకందని విధంగా వుండేదని అగ్నిమాపక అధికారులే చెప్పారు. ఇక అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక యంత్రాలు వచ్చినా ఆ యంత్రాలు మంటలు చెలరేగిన ప్రాంతానికి వెంటనే వెళ్లలేక పోయాయి. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు వుండడం ఇందుకు కారణంగా చెప్పాలి. చివరకు వీటన్నింటిని తొలగించి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక అధికారులకు చాలా సమయం పట్టింది. ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటన తరువాత దీనిపై విచారణ చేసిన సర్కారీ విభాగాలకు షాకింగ్ విషయం వెలుగు చూసింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ఏ ప్రదర్శనకు కూడా ఎలాంటి అనుమతులు వుండవని అందులో తేలింది. ముఖ్యంగా పోలీసు, అగ్నిమాపక విభాగాల అనుమతులు అసలే వుండవని ఈ విచారణలో తేలింది. ఈ ప్రదర్శన నిర్వాహకులు నాయకులతో చట్టాపట్టాలు వేసుకుని తిరుగుతుండడంతో ఏ విభాగం అధికారి కూడా ఇక్కడకు వచ్చి ప్రశ్నించే సాహసం చేయరని తేలింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదం సర్కారుకు ఒక హెచ్చరికలా వున్నా దీని తరువాత కూడా అధికారులు కళ్లు తెరవక పోవడం తో బోయిగూడ, రూబీ హోటల్ దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. మూడేళ్ల క్రితం శివార్లలోని మైలారుదేవుపల్లిలో ఓ ఫ్యాక్టరీలో పట్టపగలు సంభవించిన ప్రమాదాలో తృటిలో పెనుముప్పు తప్పింది. ఈ సమయంలో ఫ్యాక్టరీ నుంచి వెలువడ్డ దట్టమైన పొగ, ఘాటైన దుర్వాసన పక్కనే వున్న పాఠశాలను కమ్మేసింది. దీంతో ఇందులో వున్న 300 మందికి పైగా చిన్నారులు ఊపిరాడక చాలాసేపు విలవిలలాడారు. అయితే ఈ సమయంలో సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించి నిచె ్చనలు తెప్పి ంచి చిన్నారులను వెనుక భాగం నుంచి సురక్షితంగా కిందకు దింపారు. ఒకవేళ పోలీసులు వెంటనే స్పందించి ఈ ఏర్పాట్లు చేయకుంటే పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం సం భవించి వుండేది. ఇక జీడిమెట్ల, కాటేదాన్ సహా పలు పారిశ్రా మికవాడల్లో జరి గిన భారీ అగ్ని ప్రమా దాలలో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా పలు సందర్భా లలో అనేకమంది తృటిలో తప్పించుకున్నారు. ఇక గత ఏడాది మార్చి నెలలో బోయిగూడ టింబర్ డిపోలో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 11 మంది సజీవ దహనం అవడం సంచలనం రేపింది. బోయిగూడలో పక్కపక్కనే గల టింబర్, స్క్రాప్ డిపోలు ఇరుకైన ప్రదేశంలో ఒకదానికి మరొకటి ఆనుకుని వుండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా వుంది. వాస్తవానికి టింబర్ డిపోలకు విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. ఇందులో టేకుతో పాటు అనేకరకాల చెక్కలు వుంటాయి. ఈ కారణంగా వీటికి విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. కానీ టింబర్ డిపోలలో ఇలా ఎక్కడా కానరావడం లేదు. గోదాముల్లో చాలా ప్రాంతం ఇళ్లతో పాటు ఇతర అవసరాలకు వాడడడంతో డిపోలు ఇరుకుగా మారాయి. ఇక స్క్రాప్ డిపోలు సైతం ఇలాగే మారిపోయాయి.

పాతబస్తీతో పాటు ముషీరాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు గల మార్గ ంలో పదుల సంఖ్యలో స్క్రాప్ గోదాములు వున్నాయి. వీటిలో అనేకసార్లు అగ్నిప్రమాదాలు సంభవించి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం సంభవిం చాయి. ఇదే సమయంలో వీటి పక్కనే గల ఇళ్లు సైతం మంటల్లో చిక్కుకున్నాయి. జనవాసాల మధ్య వున్న చిన్నపాటి టింబర్ డిపోలు, గోదాములు, స్క్రాప్ దుకా ణాలను సురక్షిత ప్రాంతాల కు తరలిం చాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరు తున్నా పట్టించుకునే నాథుడు కరువ య్యాడు. ఇక అక్రమ కట్టడాలు, ముఖ్యం గా బహుళ అంతస్తుల భవనాల విష యంలో బల్దియా ఇకనైనా కఠినంగా వ్యవ హ రించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# మంటల ధాటికి పూర్తిగా దెబ్బతిన్న డెక్కన్ మాల్

**ఆ భవనంలో ఇంకా మంటలు, పొగ..**

**కొనసాగుతున్న రెస్క్యూ పనులు**

**అగ్నిప్రమాద స్థలాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 20, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రాంగోపాల్‌పేట నల్లగుట్ట లో డెక్కన్ నిట్ వేర్ స్టోర్ లో జరిగిన అగ్ని ప్రమాదం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. గతంలో కూడా సికింద్రాబాద్ పరిధిలో జరిగిన వేర్వేరు ఘటనల్లో ప్ర జలు ప్రాణాలు కోల్పో యారు. అయితే ఈ సంఘటనలో ఇంత వరకు ఎలాంటి మరణాలు నమోదు కాకపోవడం గమ నార్హం. భవనంలో గురువారం ఉదయం గం 11లకు ప్రారంభమైన మంటలు అదే రోజు రాత్రి గం 9లకు కొంత మేర అదుపులోకి వచ్చాయి. ఘటనా స్థలంలో మొత్తం 40ఫైరింజన్లతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ప్రమాదం జరిగిన రోజు నుంచి అధికారులు రెస్క్యూ చే స్తున్నారు. భవనం గోడల పెచ్చులు ఊడిపోయి వెనుక ఉన్న బస్తీలోని కొన్ని ఇళ్లలో ప డ్డాయి. అయితే గురువారం ఈ భవనంలో మంటలు ప్రారంభమైన సమయంలో వారికి చెందిన సామాన్లు తెచ్చుకునేందుకు భవనం లోపలికి ముగ్గురు వెళ్లారని ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటుండగా, వారి సెల్‌ఫోన్ల సిగ్నల్స్ చివరగా అగ్ని ప్రమాదం జరిగిన భవనం వద్దే చూపించాయని అధికారులు సైతం ధృవీకరిస్తున్నారు. అయితే వారి ఆచూకిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన వసీం (36), జునైద్(32), జహీర్ (22)లు నిన్న ఘటన జరిగినప్పటి నుంచి కనిపించకుండా పోయారు. భవనాన్ని అగ్ని మాపక శాఖ డైరక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రాంతీయ అధికారి పాపయ్యతో కల్సి స్కైలిఫ్ట్ సాయంతో పైకి వెళ్లి భవనాన్ని పరిశీలించారు. మంటలు, పొగ పూర్తిగా అదుపులోకి వచ్చిన అనంతరం భవనాన్ని కూల్చేలా చర్యలు చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందించారు. అయితే భవనాన్ని కూల్చడం అధికారులకు అంత సులభంగా అనిపించడం లేదు. కారణం ఏమిటంటే ఈ భవనం ఎల్ ఆకారం లో ఉండటం, పక్కనే రెండు అంతస్తుల భవనాలు ఉండటం, వెనుక వైపు బస్తీలో పురాతన ఇండ్లు ఉండటంతో భవనం కూల్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్న నిర్ణయానికి అధికారులు వచ్చారు. ఈ భవనంలో 24గంటలు దాటిన తరువాత కూడా మంటలు, పొగ రావడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవనంలోపల ఉన్న రెక్సిన్, బట్టలతోపాటు పేలుడు స్వభావం కలిగినవి నిల్వ చేయడంతోనే మంటలు పూర్తిగా ఆరిపోవడం లేదన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక ్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా భవన యజమానిపై రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన మినిస్టర్ రోడ్డులో ఎక్కువగా ఉన్న కార్ల షాపీల వివరాలను కూడా అధికారులు శుక్రవారం సేకరించారు. ఈ మార్గంలో మొత్తం బ్యారికేడ్లు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

### అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట నల్లగుట్ట మినిస్టర్ రోడ్డులోని అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ ను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం ఉదయం సందర్శించి ను రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌తో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ప్రారంభమైన భారీ మంటలు శుక్రవారం వరకు అదుపులోకి రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేసారు. సికింద్రాబాద్ పరిధిలో ఇటీవల కాలంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయన్నారు. ఈ ప్రమాద ఘటనపై ఆయన కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అగ్ని ప్రమాదం సమయంలో ఈ ప్రాంతంలో దట్టంగా అలుముకున్న పొగ వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించదా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. జీహెచ్ఎంసీ ఆదాయం కోసం చూసుకుంటూ అ క్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేస్తున్నారని, అలా చేయడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయన్నారు. అగ్ని ప్రమాదాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవ సరం ఉందని అన్నారు. అగ్నిప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ ప్రమాద ఘటనలో మంటల ధాటికి పక్కనే కాలనీలో దెబ్బతిన్న ఇళ్లను మంత్రి పరిశీలించారు. సహాయ శిబిరంలో ఉన్న స్థానికులతో ఆయన మాట్లాడి వివ రాలు తెలుసుకున్నారు. ప్రజల నివాసాల మధ్య ప్రమాద కర పరిస్థితుల్లో నిర్వహిస్తున్న వేర్‌హౌజ్‌లు, గోడౌన్లుపై సమగ్ర సర్వే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిం చారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని నగరం వెలుపలికి తరలించాలన్నారు.



శుక్రవారం సికిందరాబాద్‌లో అగ్నిప్రమాదానికి గురైన డెక్కన్ మాల్ భవనాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### 15 మందికి 10వేల చొప్పున ఆర్థిక సహాయం

అగ్నిప్రమాదం కారణంగా కాచిబౌలి బస్తీలో పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపరామర్శించారు. బస్తీలో పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న 15 కుటుం బాలకు ఒక్కో కుటుంబానికి రూ 10వేల చొప్పున తక్షణ సహాయాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌తో కల్సి బాధితులకు అందించారు.

### అగ్నిప్రమాదస్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ మాల్‌ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మాజీ ఎంపీ వీ.హనుమంతరావు, కోదండరెడ్డి, నిరంజన్ ఆప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అక్కడ చేపడుతున్న చర్యలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనివాస ప్రాంతాల్లో ఇలాంటి గోదాములు ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండదన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి వాటిని నివాసాలకు దూరంగా తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
ప్రాథమిక ప్రకటన
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము
G2/1579/2022 తేది: 20.12.2022.
గజిట్ నం. 250/22
నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని ఇంద్రకల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.10 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-26 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 0.10 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-26 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.
షెడ్యూల్
గ్రామము : ఇంద్రకల్ మండలం : తాడూర్ జిల్లా : నాగర్‌కర్నూల్
[illegible]
మొత్తం 0.10
[illegible]
DIPR.NO: 1143/LA/PP/Advt/Pub/2022-23


# దేశ, రాష్ట్రాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకం

**నీటిపారుదల శాఖ దేశంలో రోల్‌మోడల్: చీఫ్ సెక్రటరీ రజత్‌కుమార్**




డైరీ క్యాలండర్ ఆవిష్కరిస్తున్న రజత్‌కుమార్, బండి శ్రీనివాస్, నాగరాజు, సంతోష్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** దేశ, రాష్ట్రాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమైందని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ చీఫ్ సెక్రటరీ డా.రజత్‌కుమార్ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఖైరతాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చీఫ్ సెక్రటరీ డా.రజత్‌కుమార్ ,ఏటీఏఈఈ2023 డైరీ, క్యాలెండర్‌ను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎల్.నాగరాజు, ట్రెజరర్ సంతోష్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నీటిపారుదల శాఖ దేశంలో ఒక రోల్ మోడల్‌గా నిలవాలని సిఎం కెసిఆర్ అనేవారని గుర్తుచేశారు. ఇంజనీర్ల సంక్షేమానికి అండగా ఉంటామని, భవిష్యత్‌లో ఇంజనీర్లు మరిన్ని అద్భుతాలు సాధించాలన్నారు. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా పూర్వ అధ్యక్షులను సన్మానించుకోవడం వారు సాధించిన విజయాలకు ఇచ్చే గౌరవమని రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో ఈఎన్‌సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, నల్లా వెంకటేశ్వర్లు, శంకర్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టివి.ప్రసాద్, పలు ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఐదు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,467పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4223మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,59,524మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,337మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 19కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
ప్రాథమిక ప్రకటన
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము
G2/1523/2022 తేది: 20.12.2022.
గజిట్ నం. 227/22
నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని మేడిపూర్ గ్రామము పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.08 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/ML-13/SM-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 1.08 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/ML-13/SM-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.
షెడ్యూల్
గ్రామము : మేడిపూర్ మండలం : తాడూర్ జిల్లా : నాగర్‌కర్నూల్
[illegible]
మొత్తం 1.08
[illegible]
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది :25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.
సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ | సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్
DIPR.NO: 1133/LA/PP/Advt/Pub/2022-23


# ఏసిబికి చిక్కిన అవినీతి తిమింగలాలు

**మేడారం కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లించడానికి లంచం డిమాండ్**

**రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఐటిడిఎ ఎఇ, డిఇ**

**ఏటూర్‌నాగారం, జనవరి 20, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలంకలం సృష్టించాయి. ఐటీడీఏ ఏఇ, డీఈలు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం ... ములుగుకు చెందిన సంజీవ అనే వ్యక్తి 2022, ఫిబ్రవరి నెలలో జరిగిన సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా ఫేయింటింగ్ కాంట్రాక్ట్‌కు సంబంధించిన రూ. 16 లక్షల పనిని పూర్తి చేసి బిల్లులు రాకపోవడంతో ఏఈ, డీఈలను సంప్రదించినట్లు తెలిపారు. ఇట్టి బిల్లు డిసెంబర్ 2022 లోనే చెక్కు పాస్ అయిందని, కానీ ఇట్టి రూ. 16 లక్షల చెక్కును ఇవ్వడానికి ఏఈ, డీఇలు రూ. 90 లంచం డిమాండ్ చేయగా, సదరు వ్యక్తి ఈ నెల 10న ఏసీబీకి ఫిర్యాదు చేయగా శుక్రవారం సాయంత్రం ఏఇ హాబిద్ ఖాన్, డీఇ నవీన్ కుమార్‌లు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E1922O0423-** Hiring of 10T Non-Tipper Lorries (Long Chassis and Short Chassis) for a period of 4 (Four) Years with a Clause for 1 (One) Year extension based on condition, performance and requirement of SCCL for use at various Areas and Departments on Open Enquiry basis, through Tender-Cum-Reverse Auction (e-Reverse Auction-Critical Mode) from TS Portal-24.01.2023-17.30Hrs.

**E0322O0403-** Procurement of Fully Auto Analyzers (Bio-Chemistry) with 3 Years warranty 5 years CMC use at SCCL Hospitals- 06.02.2023-17.00 Hrs.

**E0722O0320-** Procurement of SMF batteries on Rate Contract for a period of 2 Years- 06.02.2023-17.00 Hrs.

**E0322O0347-** Procurement of ECG Machines and Foetal Monitors with 2 Years warranty and 3 years CMC for use at various SCCL Hospitals- 07.02.2023-17.00 Hrs.

**E0222O0433-** Procurement of Tungsten Carbide Cutting Picks of 500 TPH Feeder Breakers on Trail order basis- 08.02.2023-17.00 Hrs.

**E1322O0428-** Procurement of Soya Lecithin (Industrial Fluid grade) for use in SME Manufacturing Plants at Ramagundam (RGM) & Manuguru (MNG) areas of SCCL for a period of 24 Months- 08.02.2023-17.00 Hrs.

**General Manager (Material Procurement)**

**NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time**

CRP/CVL/COR/TN-72/2022-23, Dt.13.01.2023- Construction of Nursing College inside the Main Hospital, Kothagudem corporate, Bhadradri Kothagudem District, T.S.- Rs. 2,81,79,380/- 30.01.2023- 4.30PM.

**General Manager (Civil)**

PR/2022-23/MP/CVL/76
DIPR.No. 11628-PP/CL/Advt/1/2022-23. Dt:20.01.2023

వార్త

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.

-జెనో

# అగ్నికి మూలం అక్రమాలేనా?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొక పక్క కొందరు అధికారుల,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చ పడుతుందేమోననిపిస్తున్నది. గురువారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులో బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన అగ్నికీలలు ఆ ప్రాంత ప్రజలను అతలాకుతలం చేశాయి. దాదాపు పదకొండు గంటలపాటు నిరవధికంగా కొనసాగిన అగ్నికీలలు మొత్తం భవనానికి బీటలు వారించింది. సుడులు తిరుగుతూ దట్టమైన పొగ పెద్దఎత్తున వ్యాపించడంతో ఆ పరిసరప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరై తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో భవనంలో చిక్కుకుపోయిన నలుగురు కార్మికులను అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. మరో ముగ్గురు మృతి చెందినట్లు శుక్రవారం వెలుగు చూసింది. నిత్యం జన సమ్మర్ధంగా ఉండే ఈ ప్రాంతంలో రెండు సెల్లార్లతో కూడిన ఐదంతస్తుల భవనంలోని దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్‌లో గురువారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. రాత్రి పదకొండు గంటల వరకు మంటలు కొనసాగాయి. పరిసర ప్రాంతాల్లో వందలాది ఇళ్లల్లోని కుటుంబాలను, దుకాణాలను ఖాళీ చేయించారు. మంటలు ఆర్పేపనిలో ఉన్న అగ్నిమాపక సిబ్బందిలో కొందరు ఊపిరి ఆడక స్పృహ తప్పిపడిపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తొలుత సెల్లార్‌లో మంటలుచెలరేగి అగ్నిమాపక సిబ్బంది చర్యలతో కొంత అదుపులోకి వచ్చినట్టు కన్పించినా ఆ తర్వాత అవి పెరిగి పోయాయి.కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాను బట్టి తెలుస్తున్నది. సెల్లార్‌లోని ఒక దాంట్లో క్రీడాదుస్తుల తయారీ యూనిట్ ఉండగా మరొక దాంట్లో కార్ల అలంకరణ షాప్ నడుస్తున్నట్లు పోలీసులు చెప్పారు. టన్నుల కొద్దీ దుస్తులు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంచి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఒకటి, రెండు అంతస్తులు కూడా వస్త్రగోదాములుగానే ఉపయోగిస్తున్నట్లు చెప్తున్నారు.దాదాపు ముప్ఫై అగ్నిమాపక శకటాలతో సిబ్బంది మంటలతో పోరాడి గురువారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా నిబంధనల ప్రకారం భవనానికి చుట్టూ ఉండాల్సిన ఖాళీ స్థలం లేకపోవడం, నీళ్ల వెదజల్లడానికి అగ్నిమాపకదళం తీవ్రఇబ్బందులకు గురైంది.సికింద్రాబాద్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు.గత యేడాది జనవరి 16న సికింద్రాబాద్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా భారీగా ఆస్తినష్టం జరిగింది. అదే యేడాది మార్చి 23న తెల్లవారుజామున సికింద్రాబాద్ బోయిగూడాలోని తుక్కుగోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో డజన్ మంది బీహార్ కూలీలు మరణించారు. మే 18న గోలక్‌పూర్‌లోని మరొక తుక్కుగోదాము మంటల్లో చిక్కుకొన్నది. ఇక సెప్టెంబరు 12న సికింద్రాబాద్ రూబీ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలోమరో డజన్‌మంది చనిపోయారు. గురువారం జరిగిన దుర్ఘటన వ్యవస్థలోని లోపాలను, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది.ప్రధాన రహదారిపై అవసరమైన అన్ని అనుమతులు తీసుకోకుండా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు ఎవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలువిమర్శలకు తావిస్తున్నది. దక్కెన్ మాల్ నిర్మాణంలో అనేక నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఇప్పుడు వెలుగుచూస్తున్నది.అగ్నిమాపకశాఖ నుంచి నిరభ్యంతర సర్టిఫికేట్ కానీ సెడ్‌బ్యాక్ లేకపోవడాన్ని గుర్తించారు. ఎందుకోఏమోకానీ జంటనగరాల్లో నిర్మాణాల విషయంలో హైదరాబాద్ కార్పొరేషన్ అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతుందనే ఆరోపణలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. దేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూనే ఉంది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతోఇళ్లు కూలగొడుతున్నారు.మరొకపక్క నడిరోడ్డులో ఇళ్లు నిర్మిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారనే ఆరోపణలను తోసిపుచ్చలేం. నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ నుంచి అనుమతులు పొందిన ప్లాన్లలో ఇష్టానుసారంగా మార్పులు చేర్పులుచేసి నిర్మిస్తున్నారు. ఏకంగా చెరువును ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకుంటున్నారు. మురికికాలువలను కూడా వదిలిపెట్టడం లేదు. మరమ్మత్తుల పేరుతో రోడ్లపైకోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నా ఒకపక్క రోడ్డువేస్తుంటే మరొకపక్క పెచ్చులు లేచి గుంతలు ఏర్పడుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. దీనికితోడు డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా వందలసంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతి ఇస్తున్నారు.దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూ వంటి రోగాలను శక్తివంచనలేకుండా పెంచుతున్నాయి.మంత్రులు అప్పుడప్పుడు ఆకస్మిక పర్యటన చేసి ప్రజల ముందు అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తుంటారు. విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా కొత్త కాలనీలు వస్తున్నా డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పటిష్టం కాలేదనే చెప్పొచ్చు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. ఇక ప్రకటనలు, హెచ్చరికలు, కమిటీలు అంటూ కాలయాపన చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. ఇందులో ఏలాంటి ఒత్తిడికైనాలొంగి, నిర్లక్ష్యం చేసినా దేశంలోనే ఆదర్శంగా ఉండాల్సిన కార్పొరేషన్ అధోగతిపాలుకాక తప్పదు.

నీతో నీవు వ్యవహరించేటప్పుడు నీ బుర్ర ఉపయోగించు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు హృదయాన్ని ఉపయోగించు.



స్వామి చిన్మయానంద

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు

### సామాజిక న్యాయం చాటాలి

**అవినీతిపరులకు** ఎన్ని కఠినశిక్షలు విధించినా సమాజంలో అక్కడక్కడ లంచగొండితనం బయటపడుతూనే ఉంది. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్,వ్యవసాయం, పోలీసు శాఖల్లో ఇది ఎక్కువగాకన్పిస్తుంది.ఇందులో కేంద్ర,రాష్ట్రసర్వీసుల్లో పనిచేసే చిన్నాపెద్ద అధికారులు ఉంటున్నారు. జనం ఏదోలా లంచం డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారు.అలాంటివారిపై సర్కారు నామమాత్రపు చర్యలతో సరిపెడుతోంది. అయితే లంచగొండిలకు శాఖపరమైన చర్యలతోపాటు, మరెప్పుడూ లంచం తీసుకోనని ప్లకార్డులు ప్రదరిస్తూ రోడ్డుపై నిల్చోపెట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రోడ్డుపై ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీని కోర్టుశిక్షగా విధిస్తుంది. ఇది వాళ్లకి సామాజిక శిక్షగా చెప్పవచ్చు.ఇలాచేస్తే అవినీతిపరుల్లోనూ మార్పురావచ్చు.సామాన్య పౌరులకు విధించినట్టే. లంచగొండిలకూ ఇలాంటి శిక్ష అమలు చేసి సామాజిక సమన్యాయం చాటాలి. జనం నుంచి ఈ భావన వ్యక్తమవుతోంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### తారు రోడ్లు వేయాలి

**భారత ప్రభుత్వం** ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిల్లో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి దుస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచి నీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్‌కోసం సిమెంట్ రోడ్లు తోవుతున్నారు.పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కావున ప్రభుత్వం అధ్వాన్నంగా మారిన గుంతల రోడ్‌ల స్థానంలో, కొత్తగా వేసే రోడ్‌లను సైతం తారు రోడ్ వేయాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పనిచేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణలేకుండా ఉంది. మహిళలు,బాలికలకు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే ఏవిధంగా తమనుతాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి. అదే విధంగా మహిళలపై దాడులు చేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పైఅధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

### నమ్మేదెలా?

**ముఖ్యమంత్రిగారు** ఇటీవలకాలంలో ప్రభుత్వ వేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అని ప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు.ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్దిగోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటు లేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగావధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు ఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బస్సుల్లో వికలాంగుల సీట్లు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం ఒక సీటు ప్రతీ బస్సులలో ఉంటుంది. దానిలో తప్పక వికలాంగులు కూర్చునే విధంగా డ్రైవర్, కండక్టర్ కృషి చేయాలి. వికలాంగుల బస్‌పాస్ ఉన్నవారినే కూర్చోనివ్వాలి. శారీరక వికలాంగులకు సహకరించాలి. వాళ్లు నిలబడలేరు. వారిని ఇబ్బందిపెట్టడం సరికాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చట్టం అందరికి సమానమేనా?

**అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

'దొరతనంబు నందు దొంగతనంబు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే వారుచెప్పింది అక్షరాల నిజం అనిపిస్తుంది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత, వర్గ, లింగ, బేధాలు లేకుండా అందరికి సమానంగా ఉండేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణప్రభావంలో పడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. ఉన్నతస్థాయిలో మరికొందరు బడా పారిశ్రామికవేత్తలు వేలాది కోట్ల రూపాయలను బ్యాంకులను ముంచి విదేశాల్లో విలాసాల్లో మునిగితేలుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి, పటిష్టంగా రికార్డులు తయారుచేసి, అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తులు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందుకు రుజువులు సర్వంసిద్ధం చేసుకున్నప్పుడు కొందరు రాజకీయ నేతలు తమ అధికారాలను ఉపయోగించి మోకాలొడ్డుతున్నారు. అలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెరిగిపోతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను ప్రస్తుతం మారిన పరిస్థితులకు కాలానుగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించినస్థాయిలో అవి జరగలేదనే చెప్పొచ్చు.ఇందుకు కిందిస్థాయి అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం.గతంలో కూడా పోలీసు ఉన్నతాధికారులు కొందరు రాజకీయ నాయకులతో మమేకమైనా పైకి కన్పించకపోయేవారు. చట్టవిరుద్ధమైన పనులు చేయమని కొందరు నేతలు పురమాయించినా గౌరవప్రదంగానే తిరస్కరించేవారు. తమ ఉద్యోగాలకే కాదు ఆ తర్వాత రాజకీయంగా కూడా ఇబ్బందులు వస్తాయని సున్నితంగా విడమరిచి నచ్చచెప్పిన అధికారులు ఎందరో ఉన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. నేతలు చెప్పాల్సిన పనిలేదు వారి పెదవుల కదలికలను పసిగట్టి ఆఘమేఘాలపై వారు కోరుకున్న పనులను చేసిపెడుతున్నారు. ఇందువల్ల వారికే కాదు వారు అధిష్టించిన పదవులకు ఎంతటి అప్రతిష్ట తెస్తున్నారో గ్రహించలేకపోతున్నారు. ఇది అన్ని విభాగాల్లో ఉన్నా పోలీసుశాఖలో రోజురోజుకు పెరిగిపోతుండడంవల్ల సామాన్యులు ప్రత్యక్షంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా విస్తరించిందనే చెప్పొచ్చు. దీంతో వైట్‌కాలర్ నేరస్తులకు ప్రజలను ప్రత్యక్షంగా మోసం చేసే దగాకోరులకు అలుసుగా మారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని

ఒక్క మాట

కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దంలో ఇరవైవేల కోట్లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు మోసం చేసి దోచుకుంటున్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారు బాధిత సంఘాలు అంటూ ఏర్పడి ధర్నాలు, రాస్తారోకోలు,తదితర ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితాలు ఉండడం లేదు. ఇందులో కొందరు డబ్బు తిరిగి రాదనే నిరాశతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తి సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీలులేదని,కోర్టుకువెళ్లి చట్టపరంగా చర్యలు తీసుకొని వసూలు చేసుకోమని సలహాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదు చేయాల్సివస్తే రకరకాల ఆధారాలు, సాక్ష్యాల కోసం అడుగుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులు అన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలుకూడా విపరీతంగా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా పెరిగిన విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడిచిపోతున్నది. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పువస్తుందన్న భయంతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇక కొందరు రాజకీయ నేతలు పోలీసు అధికారులతో ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. ధర్నాలు, నిరసనలు జరుగుతున్నప్పుడు పరిస్థితి చేజార కుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత పోలీసులపైన ఉంది. ఆ విధుల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసు సిబ్బందిపై కొందరు నేతలు వాడుతున్న భాష, చేస్తున్న విన్యాసాలు వారి స్థాయికి తగినట్టుగా లేవు. ఇక ఎన్నో ప్రతిష్టాకరమైన కేసుల్లో దర్యాప్తు అధికారులు ముందుకు అడుగు వేయలేకపోతున్నారు. దర్యాప్తు పేరుతో ఏళ్లతరబడి జాప్యం జరుగుతున్నది. రాజకీయ ఒత్తిడి కారణంగా కేసులను నిద్రపుచ్చుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ఏదో చిన్నఆధారం దొరికితేనే దాని ద్వారా లోతైన పరిశోధనలు చేసి మొత్తం కూపీలాగి దోషులను కనిపెట్టగలిగిన సత్తా, సమర్థత ఉన్న మన పోలీసు యంత్రాంగం కొన్ని కేసుల్లో వివరాలు స్పష్టంగా కనపడుతున్నా ఎందుకు నిందితులను పట్టుకోలేకపోతున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలాంటి సంఘటనలు ఎన్నో ప్రభుత్వాల ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. పేర్లురాసి, కేసుల వివరాలు చెప్పి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఏ కేసులో ఎవరెవ్వరు బాధ్యులో, ఏ కేసును ఎవరు ముందుకు నడవకుండా చేస్తున్నారో ప్రజలందరికి తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# ధూమ, మద్యపానంతో చితికిపోతున్న కుటుంబాలు

సి.హెచ్. ప్రతాప్

ఇరవై ఒకటోవ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం చేసేవారిలో ఆరు కోట్లా ఇరవై లక్షల మంది ప్రాణాలను కోల్పోనున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గాలు చెబుతున్నాయి. అందులో ముప్ఫై లక్షల మంది ఒక్క భారతదేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక ఆందోళన కలిగిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ఆరుగురిలో ఒకరి మృత్యువు కేవలం ధూమపానం కారణంగానే సంభవిస్తోందని డబ్ల్యూహెచ్‌ఓ తెలిపింది. మనదేశ వయోజనుల్లో 35 శాతం మంది ఏదో ఒక రూపంలో పొగాకును వినియోగిస్తున్నట్లు మరొక సర్వే స్పష్టం చేసింది. పొగాకు వినియోగం వల్ల మధుమేహం, కేన్సర్, గుండెజబ్బులు, శ్వాసకోశ వ్యాధులు సోకుతున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ ఏనాటి నుంచో చెప్తూనే ఉంది. అయినా వాటి వినియోగం తగ్గడం లేదు. 1981 నుండి దేశంలో పొగాకు వినియోగించేవారి సంఖ్య ఏటా మూడు శాతం పెరుగుతోంది.ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా భావిస్తూ, వీటిని సేవించని వారిని ఎందుకూ కొరగాని వారుగా భావించడం జరుగుతోంది. యేటా కేన్సర్‌వలన సంభవిస్తున్న మరణాలలో 62శాతం ధూమపానం, మద్యపానం వినియోగదారులే ఉన్నారని 2017లో జాతీయ ఆరోగ్యమండలి ప్రజలను హెచ్చరించింది. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం యేటా వివిధ రూపాలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తోంది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు అధికారికంగా లైసెన్సులు ఇస్తోంది. దీంతో ఎక్కడపడితే అక్కడ అమ్మకాలు జరుగుతున్నాయి. దేవాలయాల ముందు, పాఠశాలల ముందు ఒక్క చోటేమిటి మంచినీళ్లు దొరకని గ్రామాలున్నాయేమోకానీ, బీడీలు, సిగరెట్లు దొరకని గ్రామాలు దేశంలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఒకపక్క ఆదాయం కోసం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మరో పక్క సాగును నిషేధిస్తూ ఉత్తర్వులుజారీ చేయడం ఎంతవరకు



సమంజసం? కాగితాలపై చట్టాన్ని చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతకంటే ముందు పొగాకు సాగు మీద ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలి. నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇక మద్యపానం విషయంలో ప్రభుత్వాలు మరీ విచిత్రమైన వైఖరి అవలంబిస్తున్నాయి. యేటా మద్యపానం కారణంగా మూడు లక్షల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నాయని 2014లోనే జాతీయ కుటుంబసంక్షేమ మండలి హెచ్చరించింది. అయితే ఇవేమీ పట్టని ప్రభుత్వాలు మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా భావించి ఇష్టారాజ్యంగా లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించాయి. ఫలితంగా వీధికో మద్యంషాపు నెలకొనే పరిస్థితి ఏర్పడింది. ఇక గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్టుషాపులను ప్రారంభించి మద్యాన్ని ఏరులైపారిస్తున్నారు. మద్యపానం కారణంగా సగటున నగరాలలో వినియోగదారులు 30శాతం, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సగటున 60శాతం తమ ఆదాయాన్ని మద్య, ధూమపానం కోసం వినియోగిస్తున్నారని, అందువలన ఈ రెండింటినీ వెంటనే నిషేధించాలని సామాజిక నిపుణులు, వైద్యులు, సంఘసంస్కర్తలు దశాబ్దాలుగా విజ్ఞప్తి చేస్తున్నా అవి ప్రభుత్వాల ముందు బధిర శంఖారావమే అవుతోంది. దేశంలోనికి వేగంగా చొచ్చుకువస్తున్న పాశ్చాత్య విషసంస్కృతి వలన ఈవిషపు అలవాట్లకు ఎక్కువగా యువత బానిసలైపోతుండడం బాధాకరమైన విషయం. వీటికి నగరాలలో మత్తుమందుల వ్యసనం కూడా గత అయిదేళ్ల కాలంలో తోడై యువతను కాటేస్తోంది.సమాజం పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ మన సినిమాలలో కూడా మద్యపానం, ధూమపానం ఒక సహజమైన అలవాటుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలను ఈ వ్యసనాలనుండి రక్షించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ కృషికి ప్రభుత్వపరంగా కూడా మద్దతు తోడైనప్పుడే ధూమపానం, మద్యపానం నుండి మన సమాజం రక్షించబడుతుంది.ఇప్పటికే కేరళ, బీహార్ వంటి రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానాన్ని అమలు చేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు కూడా ఈ రెండురాష్ట్రాల ప్రయత్నాలను స్ఫూర్తిగా తీసుకొని ధూమపానం, మద్యపానరహిత సమాజంకోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# కాంగ్రెస్ ఓటమికి బాధ్యులు అంతర్గత శత్రువులే!

డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్

ఏ దేశంలోనైనా అధికారంలో నెగ్గుకు రావడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చుననే చాణిక్యనీతిని అనుసరించి దేశంలోనూ, రాష్ట్రాలలోనూ పలు ప్రభుత్వాలు ప్రయత్నంతో అధికారాన్ని అనుభవిస్తున్నాయి. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీని, పార్టీలను బలహీనపరచి, అసత్యాలతో అనైతికంగా పలు పద్ధతులను అనుసరించి అధికారాన్ని చేజిక్కించుకోవడం 1957లో ఇండియాలోనే మొదలైంది. 1950 నుండి 1980వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఎదగనీయకుండా చేసి అధికారంలో కొనసాగింది.అందుకే కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకులు ఎవరూ ఉండరు. తన పార్టీ వారే శత్రువులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్‌ను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయరు. కాంగ్రెస్ వారే కాంగ్రెస్ పార్టీని ఓడించడం సహజంగా 1967 నుండి మొదలయింది. ఆనాడు కాంగ్రెస్ భూస్వాములు, లాయర్ల పార్టీ అనేవారు. అందుకే 1950 నుండి 1977, 1980-1984, 1984 నుండి 1989, 2004-2014 వరకు సంకీర్ణ ప్రభుత్వంలోనూ కాంగ్రెస్‌ను కాంగ్రెస్‌వారు బలహీనపరచడం, అధికారానికి దూరం చేయడం సహజంగా జరిగింది. కానీ ఏ ప్రతిపక్షం కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించలేదు. కాంగ్రెస్ మద్దతుదారులు లేకుండా ఏ ప్రతిపక్షం కొనసాగేది కాదు. చివరకు తమిళనాడులో అన్నాడిఎంకెను, కేరళ, బెంగాల్‌లో కమ్యూనిస్టులను కాంగ్రెస్ చూసి చూడనట్లు కొనసాగించింది. కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు దోబూచులాడుతూ 36 సంవత్సరాలు కొనసాగాయి. 1975 అత్యవసర పరిస్థితి తరువాత కాంగ్రెస్ ఓడిపోగా జనతా పార్టీ అవతరించింది. 1980లో పుట్టి పెరిగిన భారతీయ జనతా పార్టీ వాజ్‌పాయి నాయకత్వాన అధికారానికి వచ్చి సెక్యులర్ ప్రజాస్వామ్య పద్ధతులను, రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యపరిపాలన చేసి అమెరికాతో శభాష్ అనిపించుకుంది. సెటిలైట్ కమ్యూనికేషన్ రంగంలోనే మూడో దేశంగా ఎదిగింది. 2004లో బిజెపి అధికారం కోల్పోయి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంది. కాంగ్రెస్ సంకీర్ణ పార్టీల అవినీతి, అక్రమాస్తులు కూడబెట్టుకోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పార్టీల వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. అదే సమయంలో భారతీయ జనతాపార్టీ నూతన



నాయకత్వంలో రూపాంతరం చెందింది. ఏ స్థితిలోనైనా, ఏ పద్ధతిలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవడమే పరమావధిగా బిజెపి పనిచేసి గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని భారత్ నుండి విముక్త్ కాంగ్రెస్ నినాదంతో అధికారానికి రాకుండా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినా బలవంతంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపిలతోపాటు మాజీ కాంగ్రెస్ నాయకులైన ధనవంతులపై, మంత్రులపై మనీ లాండరింగ్ పద్ధతుల్లో ఆరోపణలు చేస్తుంది. మరికొందరిని అధికార బిజెపిలో చేర్చుకొని వారిని పునీతులను చేసి పార్టీలో అధికారపగ్గాలను అప్పగిస్తుంది. జాతీయ బిజెపి రాజకీయాలలో అందలమెక్కి ఆపరేషన్ పుష్పక్ అని, ఆపరేషన్ బెంగాల్ అని బుల్‌డోజర్ రాజకీయాలని బిజెపి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, హర్యానా, మణిపూర్ లాంటి రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంది. బిజెపి పాలన ప్రాంతీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారింది. అది బెంగాల్ ఎన్నికలలో తారాస్థాయికి చేరింది. బిజెపి పార్టీ మోడీ, షాల ద్వయం వ్యూహాలు, ఆలోచనల ప్రకారం నడుస్తుంది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తలు, ఎత్తుగడులు పన్నే నాయకత్వం లోపం ఏర్పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబీకులలో దమ్మున్న నాయకులు కరవైనారు. దానితో వ్యూహరచన చేసేవారు లేరు. కుటుంబ వారసులు రాహుల్‌గాంధీ, అధ్యక్షురాలు సోనియాగాంధీ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఉపయోగించి 2015లో ముగిసిపోయిన కేసును సుబ్రమణ్యస్వామి పిటిషన్ ఆధారం చేసుకొని మనిలాండరింగ్ చేశారు అనే కేసులో రాహుల్‌గాంధీని 10 రోజులు విచారించారు.సోనియాగాంధీకి కూడా ఇ.డి సమన్లు పంపారు.వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరం చేస్తూ, కీలక సమయంలో వారిని విచారణకు పిలవడం వలన కాంగ్రెస్ పార్టీని నడిపేవారు లేరు. ఇలాంటి ఎత్తుగడలు రాజకీయాలలో సహజం. కాంగ్రెస్‌ను ముక్త్ భారత్ చేయడం అంతసులభం కాదు. దేశంలో 25 శాతం మంది సాలిడ్ కాంగ్రెస్ సెక్యులర్ ప్రజాస్వామ్యపార్టీ అధికారానికి రావాలని కోరుకునే ఓటర్లు ఉన్నారు. కనుక కాంగ్రెస్‌ను ముక్త్‌భారత్ అంటే ఇండియా నుంచి తొలగించాలనుకోవడం సాధ్యమయ్యేపనికాదు. బిజెపి గెలవాలనుకోవడం తప్పుకాదు. కాంగ్రెస్‌ను దిగజార్చే ప్రయత్నం తప్పు. అందుకు మూల్యం చెల్లించుకోకతప్పదు. కాలమే దేశ దిశ,దశలను నిర్ణయిస్తుంది. 2024 ఎన్నికలు అంత ఈజీ కాదు. ●

# రిపబ్లిక్‌డే పెరేడ్‌కు నావికాదళ మహిళా కమాండర్ నాయకత్వం



**న్యూఢిల్లీ, జనవరి 20:** మహిళా నావల్ ఎయిర్ ఆపరేషన్స్ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ దిశ అమృత్ ఈసారి గణతంత్ర దినోత్సవాల పెరేడ్ నావికాదళం బృందానికి సారథ్యం వహిస్తోంది. నౌకాదళం రిపబ్లిక్‌డే బృందంలో 144 మంది యువ నావికులు ఉన్న శకటానికి ఆమె నాయకత్వం వహిస్తారు. నౌకాదళంలో నారీశక్తిని ప్రతిబింబించేవిధంగా ఈ శకటం పేరేడ్‌లో పాల్గొంటుంది. ముగ్గురు వమిళలు, ఐదుగురు అగ్నివీర్‌పురుషులు కూడా ఈ కర్తవ్యపథ్ పెరేడ్‌లో పాల్గొంటారు. దిశతోపాటు మరో మహిళా అధికారి సబ్ లెఫ్టినెంట్ వల్లీ మీనా కూడా ముగ్గురు ప్లాటూన్ కమాండర్స్‌తోపాటు పెరేడ్‌లో ఉంటారు. కర్ణాటకలోని బిఎంఎస్‌కళాశాల ఇంజరీఇంగ్ పట్టభద్రురాలైన 29 ఏళ్ల అమృత్ ఎన్‌సిసి రిపబ్లిక్‌డే టీమ్ 2008కి నాయకత్వం వహించింది. అంతేకాకుండా ఢిల్లీలో జరిగే త్రివిధ దళాల పెరేడ్‌కు ప్రాతినిధ్యం వహించాలన్న పట్టుదలతోపనిచేసింది. 2008 నుంచి రిపబ్లిక్‌డేపెరేడ్‌లో పాల్గొనాలనిభావిస్తోంది. మంగళూరు ప్రాంతానికి చెందిన ఆమె 2016లో నౌకాదళంలోకి వచ్చింది. అండమాన్; నికోబార్ దీవుల్లో మొదటిసారిగా 2017లో పోస్టింగ్ ఇచ్చారు. తమ శకటాన్ని ఈసారి బహుళ ధృక్కోణాలనుంచి కూడా ఎదుర్కొనే సామర్థ్యంతో ఉన్న శక్తిని ప్రతిబింబించేవిధంగా తీర్చిదిద్దినట్లు వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రీ తెలిపారు. శకటం ముందు భాగంలో డార్నియర్ విమానం మహిళా క్రూసిబ్బంది ఉంటారు. నౌకా దళంలో ఉన్న మేకిన్ ఇండియా నమూనాను ప్రనతి నీలగిరి క్లాస్ నౌక, ధృవ్ హెలికాప్టర్ మెరైన్ కమాండోలను దించడం వంటివి ఉంటాయని ఆయన అన్నారు. దేశీయంగా తయారుచేసిన కల్వరి క్లాస్ జలాంతర్గామిని కూడా చిత్రించినట్లు చెప్పారు.

# ఛార్జ్‌షీట్‌లను పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేం: సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 20:** పోలీసులు, సిబిఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు క్రిమినల్ కేసుల్లో వేసే ఛార్జ్‌షీట్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. స్వేచ్ఛ పొందేందుకు అవి ప్రజా దస్త్రాలు కావని, వాటిని జన బాహుళ్యంలో ఉంచలేమని స్పష్టం చేసింది. ఛార్జ్‌షీట్లు పౌరులందరికీ అందుబాటులో ఉంచాలని సౌరవ్ దాస్ అనే జర్నలిస్ట్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. ఛార్జ్‌షీట్ అనేది ప్రజాదస్త్రం కాదు. దానిని ఆన్‌లైన్ వేదికల్లో అందుబాటులో ఉంచలేం. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్‌లోని నిబంధనలకు ఇది విరుద్ధం అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఇందుకు సంబంధించిన విచారణను జనవరి 9నే ముగించింది. తీర్పును రిజర్వ్‌లో ఉంచిన సుప్రీంకోర్టు తాజాగా దానిని వెలువరించింది. ఈ సందర్భంగా ఎఫ్ఐఆర్‌లపై కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీం, కేసుకు సంబంధం లేని అధిక ప్రసంగికులు, ఎన్జీవోలకు ఎఫ్ఐఆర్‌లను ఇవ్వడం దుర్వినియోగానికి దారితీస్తుందని మౌఃకంగా అభిప్రాయపడింది. అయితే ఎఫ్ఐఆర్‌ను ఛార్జ్‌షీట్‌తో సరిపోల్చలేమని పేర్కొంది. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్ సమాచారాన్ని స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచడం ప్రతి ప్రభుత్వ విభాగం బాధ్యత అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్లలో కొంత సమాచారం లీక్ అవడం వంటివి అసత్య వార్తలు, గందరగోళానికి దారి తీస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు నిందితుడు, నేరాన్ని ఎవరు చేశారనే విషయాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని గుర్తుచేశారు. అయినా వీటిని పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



# 24 గంటల్లో రాజీనామా చేయండి

## రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడికి కేంద్ర క్రీడాశాఖ అల్టిమేటం

**న్యూఢిల్లీ, జనవరి20:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్ శరన్‌సింగ్‌కు క్రీడా మంత్రిత్వశాఖ అల్టిమేటం జారీ చేసింది. 24 గంటల్లో తన పదవికి రాజీనామా చేయాలని ఆదేశించినట్లు క్రీడా శాఖ వర్గాలు తెలిపాయి. బ్రిజ్‌ను తప్పించాలని, రెజ్లింగ్ ఫెడరేషన్‌ను రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేస్తున్న రెజ్లర్లతో కేంద్ర క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్ తన నివాసంలో సమావేశమైన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. మంత్రిని కలిసిన రెజ్లర్లలో బజరంగ్ పునియా, వినేష్ ఫొగట్, సాక్షి మాలిక్, రవి దహియా ఉన్నారు. బ్రిజ్, రెజ్లింగ్ సమాఖ్యకు వ్యతిరేకంగా వీరితో పాటు దాదాపు 30 మంది సీనియర్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. బ్రిజ్, కొంత మంది కోచ్‌లతో కలిసి లక్నోలోని జాతీయ శిబిరాల్లో మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని వినేష్ ఆరోపించారు. కాగా, నేరస్తుడు అనే ముద్రతో పదవికి రాజీనామా చేయడానికి తాను ఇష్టపడనని బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ అన్నారు. నాపై చేస్తున్న ఆరోపణల విషయంలో రెజ్లర్ల వద్ద ఏవైనా రుజువులు ఉంటే వాటిని బహిరంగపరచండని నేను తొలి రోజే చెప్పా. నాపై లైంగిక వేధింపుల ఆరోపణలు రుజువయితే ఉరిశిక్షకు అయినా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పాను. నేను 10 సంవత్సరాలుగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్నాను. నాపై వచ్చిన ఆరోపణలపై కేసును, సిబిఐ విచారణ సైతం ఎదుర్కొనేందుకు కూడా సిద్ధమే. రెజ్లింగ్ సమాఖ్య, దేశం కంటే నేనేమీ పెద్ద కాదు అని బ్రిజ్ స్పష్టం చేశారు.

# ప్రపంచదేశాల్లో ఆగని కరోనా ప్రతాపం

**67.27 కోట్లకు పెరిగిన కేసులు**
**67.40 లక్షలకు చేరిన మృతులు**

**జెనీవా, జనవరి 20:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ తన ప్రతాపం చూపిస్తూనే ఉంది. వేరియంట్లు, ఉపవేరియంట్లు విజృంభిస్తుండటంతో చిన్నదేశాల్లో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.27 కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.40 లక్షలమంది చనిపోయారు. మరో 44,857 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో ఇప్పటికీ 24.41 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.97 లక్షలమంది చనిపోయారు. మరో 6903 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.56 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.91 లక్షల మంది చనిపోయారు. మరో 9459 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.15 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 17,272 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.45 లక్షలమంది చనిపోయారు. మరో 10,275 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.54 కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,59,132 మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధిత లుంటే వారిలో 2,58,417 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,52,983 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.38 కోట్లకుపైగా బాధి తులుంటే వారిలో 24,603 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకు పైగా నమోదుకాగా మరో 1,76,438 మందిపరిస్థితి విష మించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



# 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు ఏప్రిల్ 1 నుంచి తుక్కు కేంద్రాలకు

**న్యూఢిల్లీ, జనవరి 20:** పదిహేనేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అన్ని వాహనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి తుక్కుగా పరిగణించనున్నారు. వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయనున్నారు. ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన బస్సులకూ ఈ నిబంధన వర్తిస్తుంది. ఈమేరకు రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, సైన్యం, శాంతిభద్రతలు, అంతర్గత భద్రతవంటి ప్రత్యేక విధుల కోసం వినియోగించే వాహనాలకు మినహాయింపు ఇచ్చింది. ప్రాథమిక రిజిస్ట్రేషన్ నమోదై 15 ఏళ్లు పూర్తయిన వాహనాలను వదిలించుకోవాలి. వాటిని చట్టప్రకారం రిజిస్టరైన వాహన తుక్కు పరిశ్రమలకు తరలించాల్సి అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2021..22 బడ్జెట్‌లో వెల్లడించిన విధానం ప్రకారం వ్యక్తిగత వాహనాలకు 20 ఏళ్ల తర్వాత, వాణిజ్య వాహనాలకు 15 ఏళ్ల తర్వాత సామర్థ్య పరీక్షలు తప్పనిసరి. ఏప్రిల్ 1,2022 నుంచి అమలులోకి వచ్చిన ఈ కొత్త విధానం ప్రకారం..పాత వాహనాలను తుక్కుగా మార్చిన తర్వాత వాటి యజమానులు కొనుగోలు చేసే కొత్త వాహనాలకు రహదారి పన్నులో 25 శాతం వరకూ రాయితీ ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ప్రతి 150 కిలోమీటర్లకు ఓ వాహన తుక్కు కేంద్రం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. దక్షిణాసియా ప్రాంతంలో మన దేశం పాత వాహనాల తుక్కు మార్పిడి కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశము న్నదన్నారు.

# బిజెపిలో చేరకుంటే బుల్డోజర్లతో ఇళ్లు కూల్చేస్తాం

## *తన వ్యాఖ్యల్ని సమర్థించుకున్న మధ్యప్రదేశ్ మంత్రి*

**భోపాల్, జనవరి 20:** బిజెపిలో చేరకుంటే బుల్డోజర్లతో ఇండ్ల కూల్చివేత తప్పదంటూ మధ్యప్రదేశ్ పంచాయతీశాఖమంత్రి మహేంద్రసింగ్ సిసోడియా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కాంగ్రెస్ సభ్యులారా వినండి. 2023లోనూ తిరిగి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది. నెమ్మదిగా ఇటు జరగండి. మామా(సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్) బుల్డోజర్ సిద్ధంగా ఉంది అని మహేంద్రసింగ్ హెచ్చరించారు. గుణ జిల్లాలోని రుతియాయి పట్టణంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేంద్రసింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింగ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



మంత్రి వ్యాఖ్యలు బిజెపి ప్రతిష్ఠను దిగజార్చాయని గుణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరిశంకర్ విజయవర్గీయ మండిపడ్డారు. తన వ్యాఖ్యల్లో తప్పేమున్నదంటూ మహేంద్రసింగ్ సమర్థించుకుంటున్నారు. ఇతర పార్టీలవాళ్లను మా పార్టీలో చేరమంటున్నాను. నేను ఎవరినీ బెదిరించడంలేదు. కాంగ్రెస్‌లో ఇంకా ఏమీ మిగల్లేదు. వారు వచ్చి బిజెపిలో చేరాల్సిందే. చట్టవిరుద్ధమైన పనులు చేసే కాంగ్రెస్‌వారిపై బుల్డోజర్ చర్యలుంటాయి అంటూ మరోసారి మహేంద్రసింగ్ పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. పలు నేరాల్లో నిందితులుగా ఉన్నవారి అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చివేసిన ఘటనలు మధ్యప్రదేశ్‌లో జరిగాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 145

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,650

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 145 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,505కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,48,815మంది కోలుకోగా 1962మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,728కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,009కి చేరగా, 79,88,464 మంది వరకు కోలుకున్నారు. 1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29, 366కి చేరింది. అందులో 67,56,534మంది కోలు కున్నారు. 71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,614 చేరింది. అందులో 40,32,189 మంది కోలుకున్నారు. 40,309మంది మర ణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,589కి చేరింది. అందులో 35, 56,491 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# మేరీలాండ్ గవర్నర్‌గా భారత అమెరికన్ మహిళ అరుణామిల్లర్

## భగవద్గీతపై ప్రమాణం చేయడంపై ముస్లిం సంస్థ నిరసన

**వాషింగ్టన్, జనవరి 20 :** అమెరికాలోని భారత సంతతి మహిళ అరుణామిల్లర్(58)ను మేరీలాండ్ రాష్ట్రానికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర గవర్నర్‌గా ఎన్నికైన తొలి భారత అమెరికన్ మహిళగా ఆమె రికార్డు సాధించారు. హిందువుల ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేస్తూ ఆమె బాధ్యతలు చేపట్టారు. డెమోక్రాట్ పార్టీ తరపున పోటీ చేసి ఆమె గెలుపొందారు. పలువురు రిపబ్లికన్లు ఆమెకు మద్దతు తెలిపారు. మేరీలాండ్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ ప్రతినిధిగా 2010 నుంచి 2018 వరకు వ్యవహరించారు. అరుణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి. ఆమె ఏడేళ్ల వయసులో ఉండగా, వారి కుటుంబం అమెరికాకు వెళ్లింది. మిస్సోరీ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి అరుణ డిగ్రీ పూర్తి చేశారు. ఆమె తండ్రి మెకానికల్ ఇంజినీర్‌గా ఐబిఎంలో పని చేశారు. ఆమె ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించారు. మేరీలాండ్ గవర్నర్ కావడం తనకు లభించిన గౌరవం అని ఆమె ట్వీట్ చేశారు. ఈ బాధ్యతను వినయపూర్వకంగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. అరుణా మిల్లర్ భగవద్గీతపై ప్రమాణం చేయడం పట్ల అక్కడి ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ నిరసన తెలిపింది. హిందూత్వతో తనకు లింకులు ఉన్నందుకు క్షమాపణ చెప్పాలని ఆ సంస్థ డిమాండ్ చేసింది. తన ప్రచారం కోసం హిందూత్వ సంస్థల నుంచి పొందిన నిధులను స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా ఇవ్వాలని కూడా ఆ ముస్లిం అతివార సంస్థ డిమాండ్ చేసింది. మిస్సోరీ రాష్ట్ర ట్రెజరర్‌గా భారత అమెరికన్ మరోవైపు భారత సంతతికే చెందిన వివేక్ మాలిక్(45) మిస్సోరీ రాష్ట్ర ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. ఆ రాష్ట్రానికి ట్రెజరర్‌గా ఎన్నికైన మొదటి తెల్లజాతేతరుడు వివేక్ అన్నది గమనార్హం. వివేక్ మాలిక్ హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాలో జన్మించారు. విద్యార్థిగా ఆయన అమెరికా చేరుకున్నారు. 2006 నుంచి వివేక్ మిస్సోరీలో న్యాయవాది వృత్తిలో ఉన్నారు. 2011 నుంచి లా ఆఫీసెస్ ఆఫ్ వివేక్ పేరుతో న్యాయసేవల సంస్థను నిర్వహి స్తున్నారు. ట్రెజరర్‌గా పూర్తి సమయం పని చేయడానికి వీలుగా తాను న్యాయ వాది వృత్తిని వదులుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.

# బహుభార్యాత్వం, నిఖా హలాలపై కొత్త రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 20:** సుప్రీంకోర్టు ముస్లిం మైనార్టీ వర్గాల్లో జరిగే బహుభార్యాత్వం, నిఖా హలాలపైదాఖలయిన పిటిషన్లను విచారించేందుకు కొత్తగా ఐదుగురు సభ్యులు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటుచేసింది. ముస్లిం మతస్తుల్లో అత్యధికంగా ఆచరణలో ఉన్న ఈ విధానం చట్టబద్ధతపై ఈ ధర్మాసనం విచారణచేస్తుంది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలు ఈసందర్భంగా న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తులనుపరిగణనలోనికి తీసుకుంది. ముస్లిం జనాభాలో బహుభార్యాత్వం, నికా హలాలా ఆచరణకు ఉన్న రాజ్యాంగ బద్ధతనుఈ ధర్మాసనం విచారణచేస్తుంది. 2018 జులైనెలలోనే ఉపాధ్యాయ్ దాఖలుచేసిన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. ఇప్పటివరకూ ఈ వ్యాజ్యాని జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ హేమంత్ గుప్తాల ఆధ్వర్యంలో విచారణ్రజరిపారు. అయితే వీరుపదవీ విరమణ చేయడంతో కొత్తధర్మాసనం ఏర్పాటుచేసారు. ఐదుగురుసభ్యుల బెంచ్‌పై మరికొన్ని ముఖ్యమైన కేసులు విచారణచేయాల్సి ఉందని, ఈ కేసును కూడా పరిగణనలోనికి తీసుకుంటున్నట్లు సిజె చెప్పారు. ఈ కేసు విచారణను గత ఏడాది నవంబరు రెండోతేదీన కూడా ఇదే అంశం ప్రస్తావించినట్లు ఉపాధ్యాయ్ చెప్పారు. గత ఏడాది ఆగస్టు 30వ తేదీ ఐదుగురుసభ్యుల బెంచ్ జస్టిస్ ఇందిరా బెనర్జీ, హేమంత్‌గుప్తా, సూర్యకాంత్, ఎంఎం సుందరేష్, సుధాంశు ధూలియాలను నియమించింది. జాతీయ మానవహక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్, మైనార్టీల కమిషన్‌లను పార్టీలుగాచేర్చి వారి వివరణ కూడా ఇవ్వాలని ఆదేశించింది. వీరిలో ఇందిరా బెనర్జీ, గుప్తాలు గత ఏడాది సెప్టెంబరు 23న, అక్టోబరు 16న రిటైర్ అయ్యారు. ఈధర్మాసనం మళ్లీ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఏర్పడింది. బహుభార్యాత్వం, నిఖా హలాలపై ఎనిమిది పిటిషన్లు పెండింగ్‌లోఉన్నాయి. ఉపాధ్యాయ్ తన పిటిషన్‌లో ఈరెండింటినీ రాజ్యాంగవ్యతిరేకమని, చట్టవ్యతిరేకంగాప్రకటించాలని కోరారు. బహు భార్యాత్వంలో ముస్లిం పురుషుడు నలుగురు భార్యలను పొందవచ్చు. నికా హలాలా అంటే ఒక ముస్లిం మహిళ తనకు విడాకులిచ్చిన భర్తను తిరిగి వివాహంచేసుకునేందుకు ఏర్పాటు చేసిన మైనార్టీ సాంప్రదాయం. ఈ మహిళ ముందు ఒకరిని వివాహంచేసుకుని ఆ తర్వాత ఆతనికి విడాకులిచ్చి మళ్లీ ఐచ్ఛికంగా వివాహం చేసుకోవచ్చు. సర్వోన్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ రాజ్యాంగధర్మాసనానికి నివేదించింది.



# వ్యాక్సిన్‌తో తగ్గని కరోనా - ఫైజర్ సిఇఒకి చుక్కలు చూపించిన జర్నలిస్టులు

**న్యూఢిల్లీ, జనవరి 20:** ఫైజర్ సిఇఒకు చేదు అనుభవం దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు హాజరైన ఫైజర్ సిఇఒ అల్బర్ట్ బౌర్లకు చేదు అనుభవం ఎదురయింది. కరోనా కట్టడి విషయంలో ఫైజర్ వ్యాక్సిన్ తీసుకున్నా, ఫలితం మాత్రం అంత గొప్పగా లేదంటూ కొందరు మీడియా ప్రతినిధులు అల్బర్ట్‌ను ప్రశ్నించారు. వరల్డ్ ఎకనామిక్ సదస్సు నుంచి బయటకు వచ్చి రూంవైపు అడుగులు వేస్తుండగా అల్బర్ట్‌ను చుట్టుముట్టారు మీడియా ప్రతినిధులు. మానవళిని తప్పుదోవ పట్టించి, అసత్యాలు, అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేశారని, వ్యాక్సిన్ల విక్రయించేముందు ఎంతో భరోసా ఇచ్చినా అవేవీ అమలు కాలేదని ప్రశ్నించారు. ఫైజర్ కంపెనీని నమ్మి వ్యాక్సిన్లు తీసుకున్న ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా, అల్బర్ట్ మాత్రం నోరు మెదపలేదు. వ్యాక్సిన్ వల్ల వైరస్ సంక్రమణ పూర్తిగా ఉండదని ముందుగానే తెలిసినా దాన్ని రహస్యంగా ఉంచారా అని విలేకరులు ప్రశ్నించారు. కరోనా వల్ల చనిపోయిన వారికి ఏం సమాధానం చెబుతావని నిలదీశారు. నీ మీద ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టకూడదని అడిగినా, అల్బర్ట్ మాత్రం మౌనంగా ఉండిపోయారు. కరోనా విక్రయాల ద్వారా 2.3 బిలియన్ డాలర్లు ఫైజర్‌కు వచ్చాయని, అసలు ఈ మొత్తం వ్యాక్సిన్ తతంగం వెనక ఎవరు కమీషన్లు ఇచ్చారని అడిగారు. కరోనా వ్యాప్తిని అడ్డుకుని మానవుల ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశ్యంతో 2020 ఏప్రిల్‌లో వ్యాక్సిన్‌ను తీసుకొచ్చింది ఫైజర్. అమెరికా ప్రభుత్వం ఆమోదించిన తొలి కొవిడ్ కట్టడి వ్యాక్సిన్ కూడా ఇదే. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఫైజర్‌ను మాత్రమే ఎంపిక చేసుకున్నాయి. దాదాపు ఒకటిన్నర బిలియన్ డోసులను ఫైజర్ విక్రయించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వ్యాక్సిన్లు తీసున్న కొందరిలో గుండెపోటు సమస్యలు తలెత్తాయని ఫిర్యాదులు వచ్చినా, అవి వ్యాక్సిన్ వల్లే వచ్చాయని శాస్త్రీయంగా పూర్తిస్థాయిలో నిరూపితం కాలేదు.

# ఎకె-47లను మించిన ఎకె-203 ఉత్పత్తి చేస్తున్న భారత్

**న్యూఢిల్లీ, జనవరి 20:** ప్రపంచ ఆయుధ చరిత్రలో ఏకే-47 తుపాకులు విప్లవాత్మకం అని చెప్పాలి. ఆటోమేటిక్ రైఫిళ్లలో ఇంతటి విధ్వంసకారి మరొకటి లేదు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఈ రష్యా తయారీ తుపాకీ కనిపిస్తుంది. సైనికులు వద్దే కాదు, ఉగ్రవాదులు, అసాంఘిక శక్తుల చేతుల్లోనూ ఏకే-47 తుపాకులు ఉంటున్నాయి. 40వ దశకంలో ఈ తుపాకీ రూపుదాల్చింది. ఇప్పటివరకు దీనికి సంబంధించి పలు వెర్షన్లు వచ్చాయి. అయితే అన్ని వెర్షన్లను మించి ఏకే-200 సిరీస్‌లో అత్యాధునిక అస్సాల్ట్ రైఫిల్‌ను ఇప్పుడు భారత్ ఉత్పత్తి చేస్తోంది. దీని పేరు ఏకే-203. భారత్-రష్యా సంయుక్త భాగస్వామ్యంతో అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తొలి బ్యాచ్ తుపాకులు తయారయ్యాయి. ఇది 7.62 ఎంఎం తుపాకీ. త్వరలోనే ఈ తుపాకులు భారత సైన్యం చేతికి అందనున్నాయి. ప్రపంచ ప్రసిద్ధికెక్కిన బ్రాండ్ కలాష్నికోవ్‌కు చెందిన ఏకే-200 సిరీస్ అస్సాల్ట్ రైఫిళ్లను ఉత్పత్తి చేయడం ప్రారంభించిన తొలిదేశం భారత్ కావడం విశేషం. భారత సైన్యం ఇప్పటి వరకు ఇన్సాస్ రైఫిళ్లను వినియోగిస్తోంది. ఇకపై ఇన్సాస్ స్థానంలో ఏకే-203 రైఫిళ్లు ఉపయోగించనున్నారు. ఈ తుపాకుల రేంజీ గరిష్టంగా 800 మీటర్లు. నిమిషానికి 700 రౌండ్లు కాల్చవచ్చు. కాగా ఏకే-47 తుపాకులను 1946లో రష్యా మిలిటరీ ఇంజినీర్ మిఖాయిల్ కలాష్నికోవ్ డిజైన్ చేశారు. ఆయన పేరు మీదగానే ఈ తుపాకులకు ఏకే (ఆటోమేట్ కలాష్నికోవ్) అని నామకరణం చేశారు.



# ఉక్రెయిన్‌కు అమెరికా స్ట్రైకర్ వాహనాలు - మరో 2.5 బిలియన్ డాలర్ల ప్యాకేజీ

న్యూఢిల్లీ, జనవరి 20: ఉక్రెయిన్ భద్రతకు అమెరికా మరో 2.5 బిలియన్ డాలర్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీలో భాగంగా మరిన్ని అత్యాధునిక ఆయుధాలను యుద్ధక్షేత్రానికి తరలించనుంది. వీటిల్లో స్ట్రైకర్ ఆర్మ్ వెహికల్స్, బ్రాడ్లీ ఫైటింగ్ వాహనాలను అందచేస్తున్నట్లు పేర్కొంది. హిమపాతం తగ్గాక రష్యా దళాలతో జరిగే కీలక పోరాటాల్లో ఈ వాహనాలు ముఖ్యపాత్ర పోషించనున్నాయి. ఉక్రెయిన్‌కు మరింత సాయంపై సంకీర్ణ మిత్ర దేశాలు జర్మనీలో భేటీ కావడానికి ఒకరోజు ముందు అమెరికా ఈ ప్యాకేజిని బహిర్గతం చేయడం విశేషం. దీంతో ఇప్పటి వరకు అమెరికా నుంచి దాదాపు 27 బిలియన్ డాలర్ల సాయం ఉక్రెయిన్‌కు చేరినట్లవుతుంది. ఉక్రెయిన్‌కు ప్రపంచ మద్దతును సమీకరించే పనిని అమెరికా కొనసాగిస్తుంది. మా మిత్రుల నుంచి అద్భుతమైన సంఘీభావం లభించడాన్ని మనం చూస్తున్నాం. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడానికి తరలివచ్చిన దేశాలను అభినందిస్తున్నాం. రష్యా ఏకపక్షంగా యుద్ధ విరమణ చేయాలి. అప్పటి వరకు మేము సమష్టిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడాతం అని అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకన్ పేర్కొన్నారు. సరికొత్త ఆయుధ ప్యాకేజీలో 90 స్ట్రైకర్ ఆర్మ్ పర్సనల్ క్యారియర్లు, 59 బ్రాడ్లీ ఇన్‌ఫాంట్రీ ఫైటింగ్ వాహనాలు కూడా ఉండనున్నాయి. ఉక్రెయిన్ సైన్యానికి అవసరమైన సాయుధ వాహనాల సరఫరాను అమెరికా గణనీయంగా పెంచుతోంది. దీంతోపాటు ఈ ప్యాకేజీలో హిమార్స్ రాకెట్ వ్యవస్థల మందుగుండు సామగ్రిని కూడా తరలిస్తోంది. ఇప్పటికే ఈ రాకెట్ వ్యవస్థ రష్యా దూకుడును భారీగా మందగింపచేసింది. ఈ ప్యాకేజీలో ఉక్రెయిన్‌కు ఒక నిరాశ కూడా ఎదురైంది. అమెరికా వినియోగించే ఎం1 అబ్రామ్ ట్యాంకులను మాత్రం కీవ్‌కు ఇవ్వడం లేదు. ఇప్పటికే అమెరికన్లు ట్యాంకులు పంపకుండా తమ లెపర్డ్ ట్యాంకులు తరలించాలని ఎగదోస్తున్నారని జర్మనీ గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే.

# కరోనా తర్వాత 18 నెలల వరకు మరణం ముప్పు

**న్యూఢిల్లీ, జనవరి 20:** కరోనా మహమ్మారి గురించి శాస్త్రవేత్తలు ముఖ్యమైన హెచ్చరిక చేస్తున్నారు. కరోనా ఇన్ఫెక్షన్ బారినపడి రికవరీ అయిన వారు ఏడాదిన్నర పాటు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ వైరస్ బారిన పడిన తర్వాత 18 నెలల వరకు మరణించే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. కరోనా ఇన్ఫెక్షన్ బారినపడని వారితో పోలిస్తే, ఇన్ఫెక్షన్‌కు గురైన వారు పలు గుండె సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఇది మరణానికి దారితీయవచ్చని సందేహం వ్యక్తం చేస్తున్నారు. యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీకి చెందిన కార్డియో వాస్క్యులర్ రీసెర్చ్ అనే జర్నల్‌లో ఈ అధ్యయన ఫలితాలు నమోదయ్యాయి. శాస్త్రవేత్తలు 1,60,000 మందిపై పరిశోధన చేశారు. కరోనా బారినపడి కోలుకుంటున్న వారిని ముఖ్యంగా యేడాది పాటు అయినా జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలని వీరు సూచిస్తున్నారు. ఆ కాలంలో గుండె సంబంధిత సమస్యలు బయటపడతాయని చెబుతున్నారు. ముఖ్యంగా కరోనా ఇన్ఫెక్షన్‌కు గురైన తర్వాత మొదటి మూడు వారాల్లో మరణించే ముప్పు 81 రెట్లు అధికమని, ఆ తర్వాత 18 నెలల కాలంలో మరణ రిస్క్ ఐదు రెట్లు అధికంగా ఉంటుందని వీరు అంటున్నారు. కరోనా ఇన్ఫెక్షన్‌కు లోనై, తీవ్ర దశలో ఉంటే గుండె జబ్బులు ఏర్పడే ప్రమాదం నాలుగు రెట్లు అధికంగా ఉంటుంది.

# వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయం

## ● అడవులు అడుగంటితే జీవన మనుగడకే ప్రమాదం: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త:** నల్లమల ప్రాంతంలో విస్తరించి ఉన్న అడవిలో వన్యప్రాణులు సంచరిస్తూ ఉంటాయని, అక్కడ దొరికే ఖనిజ సంపదను రక్షించి వన్య ప్రాణుల ప్రాణాలను కాపాడేందుకు అడవిలో మరణాయుధాలను నిషేధించామని, మితిమీరి ఎవరైన మారణాయుధాలతో అడవిలోకి వెళ్లి వన్యప్రాణుల ప్రాణాలకు హాని కలిగిస్తే చర్యలు తప్పవని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్ననూర్‌లో వనమాలికలో నూతనంగా నిర్మించిన ఆరు కాటేజీలు, 8 సఫారీ వాహనాల ప్రారంభోత్సవానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, జిల్లా జడ్పీ చైర్మన్ శాంతకుమారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మొక్కలను పెంచడంలో ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి బాధ్యతగా మొక్కలు నాటించి వృక్షాలుగా తయారు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తున్నదన్నారు.

అడవులు అంతరించిపోతుంటే మానవ మనుగడకు ప్రమాదమని గుర్తించిన ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కల్వాల్ రిజర్వాయర్ ఫారెస్ట్, అమ్రాబాద్ రిజర్వాయర్ ఫారెస్ట్ విశేషంగా అభివృద్ధి చేసిందని ఆయన గుర్తు చేశారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లలో నివసించే ఆదివాసులు, చెంచులు, గిరిజనులను అటవీ సంరక్షణ సిబ్బంది వాచర్‌లో ఇతర ఉపాధి కల్పించడం ద్వారా అడవిలో కలప చోరీ పూర్తిగా నిలిచిపోయిందని, వన్య ప్రాణుల సంఖ్య, సంరక్షణ, చెట్ల అభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. అడవుల ప్రత్యేకతను కాపాడుతూనే పర్యావరణహిత టూరిజం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.



సఫారీలను ప్రారంభిస్తున్న అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.1.20లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారుచేసిన 8 సఫారీ వాహనాలు, రూ.90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కాటేజీలను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. కాటేజీలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ 71 కిలో మీటర్లు కృష్ణ నదీ పరివాహక ప్రాంతం శ్రీశైలం, ఉమామహేశ్వరం, సలేశ్వరం, మద్దిమడుగు, ఆంజనేయస్వామి దేవాలయాలు కలిగి ఉండ టంతో ఏకో టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఇంతకు ముందు 12 పులలు ఉంటే ఈ యేడాది కెమెరా క్రాకర్‌లో 26 పులులు రికార్డు అయినట్లు తెలిపారు. వన్య ప్రాణుల సంరక్షణ కొరకు 160 ఊట చెరువులు, 99 చెక్ డ్యాంలు, 1149 సాసర్ పిట్స్, 29 సొలార్ బోర్‌వెల్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. టైగర్ స్టే ఫ్యాకేజీని ఇకపై ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా పోర్టల్‌ను ప్రారంభించారు. అమ్రాబాద్ వచ్చే సందర్శకులకు సేవలు అందించేందుకు కొత్తగా శిక్షణ ఇచ్చిన గైడ్లు ఇకపై అందుబాటులో ఉంటారని అటవీ శాఖ ప్రకటించింది.

స్థానిక గిరిజన, చెంచు మహిళలకు ఉపాధి కల్పించే జ్యూట్ బ్యాగుల తయారీ, హెల్త్ క్లీనిక్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయో ల్యాబ్‌ల సందర్శన, అక్కడ పనిచేసివారి నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ సంరక్షణలో స్థానికులే వాచర్లుగా నియమించుకున్నామని, వారికి ఉద్యోగ భద్రత, సరైన వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని మంత్రిని కోరారు. శివపార్వతులు నడియాడిన ప్రాంతం నల్లమల ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీ రాములు కోరారు. నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి అన్నారు.

## గర్భిణులు, బాలింతలకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సూచన

### 31లోగా వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లను సమర్పించాలి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల్లో భాగంగా అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు నేరుగా రాత పరీక్ష రాసేందుకు గానూ ఈ నెల 31వ తేదీలోగా దీనికి సంబంధించి వైద్యులు ఇచ్చే సర్టిఫికేట్లను సమర్పించాలని పోలీసు నియామక మండలి వెల్లడించింది. వీటిని డిజిపి కార్యాలయంలోని పోలీసు నియామక మండలి కార్యాలయంలో ఇవ్వాల్సి వుంటుందని పేర్కొంది. ఈ మేరకు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు ఆ దేశాల ప్రకారం పోలీసు కొలువులకు సంబంధించిన అర్హత పరీక్షల్లో పాస్ అయిన గర్భిణీలు, బాలింతలకు నేరుగా రాత పరీక్ష రాసేందుకు అనుమతిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే రాత పరీక్షలో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు పరీక్షలకు సంబంధించిన తుది ఫలితాలు వచ్చిన తరువాత పిఎంటి, పిఈటి పరీక్షలకు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారినే ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## హెడ్‌కానిస్టేబుల్ శ్రీమన్నారాయణ మృతి

**హైదరాబాద్ (జగద్గిరిగుట్ట), జనవరి 20, ప్రభాతవార్త:** జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీమన్నారాయణ (40) గురువారం మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజుమాదిరిగానే విధులకు వెళ్లేందుకు తయారయ్యే క్రమంలో స్నానం చేసేందుకు బాత్‌రూమ్‌లోకి వెళ్లిన శ్రీమన్నారాయణ ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం కన్నుమూశారు. ఆయనకు భార్య ధనలక్ష్మి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. శ్రీమన్నారాయణ మరణవార్త విన్న ఉన్నతాధికారులు వైద్యశాలకు చేరుకొని ఆయనకు నివాళులు అర్పించారు. విధినిర్వహణ కచ్చితంగా ఉండడంతోపాటు మంచి మనసున్న వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారని, ఆయన హఠాన్మరణం తీరనిలోటు అని ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూ రాలని పేర్కొంటూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



శ్రీమన్నారాయణ (ఫైల్)

## ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య



పద్మాచారి, మౌనిక దంపతులు(ఫైల్)

**హైదరాబాద్ (జగద్గిరి గుట్ట), జనవరి 20, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జగద్దిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూల్ జిల్లా, మారందొడ్డికి చెందిన వడ్ల పద్మాచారి(29) జీవనోపాధి కోసం మూడేళ్ల క్రితం నగరానికి వలస వచ్చి జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి హనుమాన్‌నగర్‌లోని ఓ ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. రెండెళ్ళ క్రితం కర్నూల్ జిల్లా బ్రహ్మణదొడ్డి గ్రామానికి చెందిన మౌనికను వివాహం చేసుకున్నాడు. పద్మాచారి కార్పెంటర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గత రెండు నెలలుగా సరిగా పనిలేకపోవడంతో దంపతులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈనెల 19న ఫైనాన్స్‌వారు వీరి బైక్‌ను సీజ్ చేయడంతో మరింత కృంగిపోయారు. ఈవిషయం స్థానికులకు వెల్లడించారు. పద్మాచారికి అతని బంధువులు గురువారం రాత్రి నుండి ఫోన్ చేసిన స్పందించకపోవడంతో ఇంటికి వెళ్ళగా మౌనిక ఫ్యాన్ ఉరివేసుకొని వేలాడుతూ, పద్మాచారి నేలపైన విగతజీవులుగా కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మసాజ్ సెంటర్ నిర్వాహకులకు బెదిరింపులు

### ● వసూళ్లకు పాల్పడిన నకిలీ పోలీసులు, విలేకరి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న ముగ్గురు యువకులు తమ సంపాదన కుటుంబ పోషణకు సరిపోక పోవడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు విలేకరిగా మారి మసాజ్ సెంటర్ నిర్వా హకులను బెదిరించి 20 వేల రూపాయలను దండుకున్నారు. అయితే దీనిపై సమాచారం అందుకున్న అసలైన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురిని కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ల ంగర్‌హౌజ్‌కు చెందిన మునవర్ హుస్సేన్ (29) కార్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా ఇతని మిత్రుడు సన్ సిటీకి చెందిన గఫార్ అలీ ఖాన్ అలియాస్ సల్మాన్ (23) లాబ్ టె క్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. మరో మిత్రుడు బండ్లగూడా జాగీర్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ రవూఫ్ అలియాస్ రవూఫ్ (33) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కాగా ఈ ముగ్గురి సంపాదన అంతంత మాత్రంగానే వుండడంతో దారితప్పారు. షేక్‌పేట్‌లోని ఓయు కాలనీలో గల ఓ మసాజ్ సెంటర్ వద్దకు ఇటీవల ముగ్గురు యు వకులు వెళ్లారు. ఇందులో మునవర్ హుస్సేన్, గఫార్ అలీ ఖాన్‌లు మసాజ్ సెంటర్ లోపలికి వెళ్లారు. ఇద్దరిలో మునవర్ హుస్సేన్ తనను తాను టాస్క్‌ఫోర్స్ అధి కారిగా పరిచయం చేసుకుని, మీ వద్ద అక్రమాలు, గోల్‌మాల్ వ్యవహారాలు జరుగుతున్నాయి, వీటిపై చర్యలు తీసుకోవాల్సి వుంటుందని బెదిరించాడు. ఇదే సమయంలో గఫార్ అలీ ఖాన్ తనను తాను కరెంట్ మీడియా ఛానల్ విలేఖరిగా పనిచయం చేసుకుని తన సెల్‌ఫోన్ ద్వారా వీడియో తీయసాగాడు. ఇదే సమయంలో మసాజ్ సెం టర్ బయట సయ్యద్ అబ్దుల్ రవూఫ్ కాపుకాశాడు. మొత్తం మీద మసాజ్ సెంటర్ నిర్వాహకులను బెదిరించిన నేరగాళ్లు 20 వేల రూపాయలను దోచుకున్నారు. కాగా దీనిపై సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం సాయంత్రం షేక్‌పేట్ ప్రాం తంలో దాడిచేసి ముగ్గురిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మసాజ్ సెంటర్ నిర్వాహకుల నుంచి దోచుకున్న 20 వేల రూపాయలతో పాటు సఫారి దు స్తులను, మీడియా ఐడి కార్డును జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం గోల్కొండ పోలీసులకు అప్పగించారు.





టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీసులు, విలేకరి

## ఫిబ్రవరి 22 నుంచి డైట్ విద్యార్థులకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా సంవత్సరం 2021-23కు సంబంధించిన డైట్ విద్యార్థుల మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి ప్రారం భం కానున్నాయి. ఇందుకు సంబంధిం చిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శుక్రవారం విడుదల చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి 27 వరకు జరుగుతాయి. ఫిబ్రవరి 22న పేపర్-1, 23న పేపర్-2, 24న పేపర్-3, 25న పేపర్-4, ఫిబ్రవరి 27న పేపర్-5ను నిర్వహిస్తారు. ఇక డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలను ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22న పేపర్-1, 23న పేపర్-2, 24న పేపర్-3, 25న పేపర్-4, 27న పేపర్-5, ఫిబ్రవరి 28న పేపర్-6ను నిర్వహించనున్నారు.

## సెట్ పరీక్ష.. 25 వరకు దరఖాస్తుకు అవకాశం

### అపరాధ రుసుంతో ఫిబ్రవరి 10 దాక..

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్) పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ సీనియర్ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. టీఎస్ సెట్ నోటిఫికేషన్‌ను గత ఏడాది డిసెంబర్ 23న జారీ చేయగా.. డిసెంబర్ 30 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. రూ. 1500 అపరాధ రుసుంతో జనవరి 30 వరకు, రూ. 2000తో ఫిబ్రవరి 5 వరకు.. రూ. 3000 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 10 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులో తప్పులను సరిచేసుకోవడానికి ఫిబ్రవరి 12, 13 తేదిల్లో ఎడిట్ ఆప్షన్‌ను కల్పించినట్టు మురళీకృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి వారంలో అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇక టీఎస్ సెట్ పరీక్షను మార్చి మొదటి వారంలోగానీ లేదా రెండో వారంలో గానీ నిర్వహించనున్నట్టు టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏపి కేడర్ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులపై

# పిఎంఒకు ఫిర్యాదు చేసాం

### ● బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో కొనసాగుతున్న ఏపి కేడర్‌కు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులపై ప్రధాని కార్యాలయానికి ఫిర్యాదు చేసినట్లు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఐఏఎస్, ఐపిఎస్ అధికా రులకు ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడికి వెళ్లి పనిచేయాలన్నారు. ఈ విషయాన్ని సుప్రింకోర్టు సైతం స్పష్టం చేసిందన్నారు. కానీ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్) పేరుతో సుప్రింకోర్టు తీర్పునకు భిన్నంగా 15 మందిని పంపకుండా అడ్డుకున్నారంటూ విమర్శించారు. మాజీ సిఎస్ సోమేశ్‌కుమార్ తరహాలోనే ఇతరులను కూడా వారికి కేటాయించిన స్థానాలకు పంపించాలన్నారు. ఐఏఎస్‌ల కేటాయింపుపై ఈనెల 27న విచారణ జరుగుతుందని, 13 మందిపై 13 సార్లు వేర్వేరుగా పిటిషన్లు, తీర్పులతో సమయం వృదా కాకుండా ఈ కేసు మొత్తాన్ని ఒకటిగా పరిగణించి తీర్పు ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను ముందు గానే చేసి ఉంటే చాలా తప్పిదాలు జరిగి ఉండేవి కాదన్నారు. తెలంగాణ డిజిపిని కూడా ఏపి కేడర్‌కు కేటాయించారని, అక్కడికి పంపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. మియాపూర్ పరిధి హాఫీజ్ పేటలోని సర్వేనెంబరు.78కి సంబంధించిన భూమిని ఇతరులకు కేటాయిం చడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఎనిమిది ఎకరాలు తీసుకున్న వ్యక్తికి ఒక న్యాయం, 40 ఎకరాలు తీసుకున్న వ్యక్తికి మరొక న్యాయమా అన్నారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పం దించి చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై సిఎస్‌కు బహిరంగ లేఖ పంపిం చినట్లు తెలిపారు. మీడియా సమావేశం జరుగుతుండగానే సిఎస్ కార్యాలయానికి రఘునందన్ రావు ఫోన్‌చేసి సోమవారం నుంచి శుక్రవారం వరకు సమయం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే.. రాష్ట్రాన్ని దోచుకుంటున్న బిఆర్ఎస్

### ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్



**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసి తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీ తెలంగాణాను దోచుకుంటుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్ మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్‌అలీ, చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, కమలాకర్‌రావు, అనంతుల శ్యాంమోహన్, అనిల్‌యాదవ్‌లో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చే సమయానికి రూ.10వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే, కెసిఆర్ ప్రభుత్వం రూ.5లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రజల ఆశలను కెసిఆర్ నెరవేర్చ లేకపోయారన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ లేకుండా కూటమీ ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అన్నారు. పార్టీలో వేరువేరు వాదనలు వినిపించినా, పార్టీ కోసం అంతా కలిసి కట్టుగా పనిచేస్తారన్నారు. ఎంఐఎం పార్టీ బిజెపికి బి టీం అని, ఎంఐఎంతో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదన్నారు. బిజెపి ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యాలను నెరవేరే వరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. బిజెపి మేలు చేయడమే ఆ పార్టీ పని అన్నారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తిని దేశంలో ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు హాత్ సే హాత్ జోడో యాత్ర అన్నారు.

# బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు





సమావేశంలో మాట్లాడుతున్న సిపి స్టీఫెన్‌రవీంద్ర

### బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి
### 2023 సంవత్సర లక్ష్యాలపై బాలానగర్ జోన్ పోలీసులకు దిశానిర్దేశం
### నేరాల నియంత్రణ, దర్యాప్తు తీరుతెన్నులపై సిపి స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం

**హైదరాబాద్ (జీడిమెట్ల) జనవరి 20, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధి బాలానగర్‌జోన్ డిసిపి కార్యాలయంలో కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర శుక్రవారం జోన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో క్రైమ్ సమీక్షాసమావేశం నిర్వహించి 2023 సంవత్సరానికి గాను చేధించే లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధులలో నేరాలను నియంత్రణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కన్విక్షన్లను తీసుకురావడంతో పాటు సెక్టార్ ఎస్సైల పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సెక్టార్ ఎస్సైలది కీలకపాత్ర అని వారి వారి సెక్టార్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నేరాలను నియంత్రించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలన్నారు. ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్ షీట్స్ ద్వారా ఎప్పటికప్పుడు సెక్టార్ ఎస్సైల పనితీరు అంచనా వేయడం జరుగుతుందన్నారు. కోర్టు పని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పాయింట్స్ బుక్, పోలీసింగ్‌కి సంబంధించిన వివిధ నైపుణ్యాలు, న్యాయ పరిజ్ఞానం, నేర పరిశోధనలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని సెక్టార్ ఎస్సైలకు మార్కులు ఇచ్చి వారి పనితీరును పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిపి తెలిపినట్లుగా 5హెచ్,5డబ్ల్యు,టిఐపి వంటి పద్ధతులతో నేర పరిశోధనలో నాణ్యత పెంచాలన్నారు. అదే విధంగా ఇన్‌స్పెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, స్పష్టమైన గమ్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతివారం లా అండ్ ఆర్డర్‌పై ఇన్‌స్పెక్టర్లు సమీక్షలు చేయాలని తెలిపారు. సాక్ష్యాలను సేకరించడం, సంబంధిత న్యాయమూర్తులను సంప్రదించి త్వరితగతిన బాధితులకు న్యాయ సేవలు అందించాలన్నారు. డిసిపిలు 15రోజులకు ఒకసారి, ఎసిపిలు వారం రోజులకు ఒకసారి, డిఐలు తరచుగా సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సెక్టార్ ఎస్సైల పనితీరుపై తానే స్వయంగా దృష్టి సారిస్తానన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్‌లోని చిన్న పెద్దతరహా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈఎస్ ప్రాంతాలు పెట్టుబడులకు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నందున నేర నియంత్రణ, శాంతి భద్రతలను అదుపులో ఉన్నట్లైతే యువతకు ఉపాధఙ కల్పన జరుగుతుందన్నారు. 2023 సంవత్సరానికి అన్ని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందికి నేరాల నియంత్రణలో సాధించాల్సిన లక్ష్యాలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందని, అదే విధంగా విజిబుల్ పోలీసింగ్, ప్రోయాక్టివ్ పోలీసింగ్ పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. గస్తీ వాహనాలు ఎల్లవేళలా ప్రజారద్దీగా ఉండే ప్రాంతాలు, కూడళ్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కేసుల పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఆయా స్టేషన్‌లలో నమోదైన అన్ని కేసులను చట్ట ప్రకారం నాణ్యమైన పద్ధతులలో దర్యాప్తు చేసి త్వరితగతిన చార్జ్‌షీట్లు వేసి కోర్టులలో దర్యాప్తు అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా పాయింట్ పుస్తకాల పునఃవ్యవస్థీకరణ చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసులను త్వరితంగా లోక్ అదాలత్, కన్విక్షన్లు తీసుకురావాలన్నారు.

**ట్రాఫిక్ సమీక్ష.. 2023 లక్ష్యాలు**

ట్రాఫిక్ అధికారులతో సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రూరల్ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలలో అవసరమైతే లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. రోడ్డు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి వివిధ స్టేక్ హోల్డర్లతో భాగస్వామ్యం చేసుకొని పనిచేయాలని పేర్కొన్నారు.

**కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత**

షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ షరీఫ్ ఇటీవల విధి నిర్వాహణలో భాగంగా వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. షరీఫ్ బార్య, కుటుంబసభ్యులకు సిపి స్టీపెన్ రవీంద్ర డిసిపి, ఎసిపిల సమక్షంలో రూ,25లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆర్‌యుపిపిటి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్‌యూపీపీ-టీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింద. ప్రస్తుతం పదోన్నతులు ఇచ్చే సమయంలోనే అన్ని క్యాడర్లతోపాటు తమకు కూడా పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, ఉపాధ్యక్షులు జి దేవేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎస్‌ని కలిసి వినతిపత్రం సమర్పించినట్టు కాంతికృష్ణ తెలిపారు. త్వరలో ప్రకటించబోయే ఉపాధ్యాయ పదోన్నతులు, బదలీల షెడ్యూల్‌లో భాషా పండితులకు అన్ని క్యాడర్లతో పాటు పదోన్నతులు కల్పించాలని కోరినట్టు తెలిపారు. పాఠశాలల్లోని ఉన్నత తరగతులైన 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తాము గత కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేక తీవ్ర నిరాశా, నిస్పృహాలకు లోనవ్వుతన్నామని చెప్పారు. కాబట్టి హైకోర్టు అనుమతి తీసుకొని తుదితీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించేవిధంగా విద్యా శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రపంచ తెలుగు మహాసభల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని.. వాటిని అమలు పరచి పండితులకు న్యాయం చేయాలని కోరినట్టు చెప్పారు. సీఎస్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.



కూడవెల్లి వాగు ఒడ్డున వెలసిన రామలింగేశ్వరాలయం

# నేటి నుండే కూడవెల్లి జాతర

### దక్షిణ కాశీగా రామలింగేశ్వరుడు

### జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు

**అక్బర్‌పేటభూంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త:** నమ్ముకున్న భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా భక్తుల కొంగు బంగారంగా కూడవెల్లి రామలింగేశ్వరస్వామి విరాజిల్లుతున్నారు. కూడవెల్లి వాగు ఒడ్డున వెలసిన ఈ ఆలయం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. ప్రతి యేటా పుష్య బహుళ అమావాస్య నుంచి ఐదు రోజులపాటుగా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఆలయానికి ఉమ్మడి మూడు జిల్లాల సరిహద్దుల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా జాతర సాగుతుంది. అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరపల్లి గ్రామ సమీపంలో మూడు వాగుల వద్ద అవసరపురమైన కూడవెల్లి ప్రాంతంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వెలిశారు. క్రీ.పూ. 900 సంవత్సరాల క్రితం ద్వాపర యుగంలో రామలింగేశ్వరస్వామి వెలిసినట్లు చరిత్రకారులు చెబుతారు. శైవ, వైష్ణవ సంప్రదాయాల ప్రకారం అప్పటి రాజులు ఆలయాన్ని నిర్మించిజేశారు. శ్రీరాముడు అరణ్యవాసం చేసేటప్పుడు కూడవెల్లి వాగు వద్ద శివార్చనకు ఉపక్రమించి శివలింగాలు లేపోవడంతో శ్రీరాముడు ఆంజనేయుడిని లింగాన్ని తేవాలని ఆదేశిస్తాడు. ఆంజనేయుడు తిరిగిరాకపోవడంతో తానే శివలింగాన్ని తయారుచేసి పూజకు ఉపక్రమిస్తుండగా ఆంజనేయుడు అక్కడికి చేరుకొని లింగాన్ని తెస్తాడు. దీంతో శ్రీరాముడు రెండు లింగాలను పూజలు చేశాడని ప్రతీతి. కూడవెల్లి వాగు నీరు ఎంత ఉధృతిగా ప్రవహించినా శివలింగం మాత్రం మునగదు. కూడవెల్లి జాతరకు సుమారు 3 లక్షల మందికిపైగా భక్తులు వస్తారని అంచనా. భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ పూజారి చంద్రం, ఆలయ కార్యనిర్వహణ అధికారి విశ్వనాథశర్మ, ఆలయ పూజారి సంకేత్ శర్మ, శ్రీనివాస్ శర్మ, సంఘమేశ్వర ఆలయ పూజారి జంగం రాజు తెలిపారు. సిద్దిపేట జిల్లా అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, సిద్దిపేట ఏసిపి చల్ల దేవ్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ఫణీంధర్, దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ చట్టపరంగా భద్రత కల్పించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# రేపు ఎఇఇ పరీక్ష

### హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న 68,421 మంది

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను రేపు(ఆదివారం) తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించనుంది. పరీక్షకు సంబంధించి 81,571 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శుక్రవారం సాయంత్రం వరకు 68,421 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. ఏఈఈ పరీక్షను ఈ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నారు.

## ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థకు స్కాచ్ అవార్డ్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎన్‌పిడిసిఎల్) స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ రెండు అవార్డులకు ఎంపికైంది. ఈ అవార్డులను 88వ స్కాచ్ సదస్సు ఆన్ లైన్ వీడియో సమావేశంలో బహుకరించారు. ఐఆర్డిఏ జిపిఆఎస్ ఎనైబెలెడ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ ఎనర్జీ ఇన్ ఎన్‌పిడిసిఎల్ కేటగిరీలలో అవార్డులు వచ్చాయి. ఈ అవార్డులను స్కాచ్ వైస్ ఛైర్మన్ గురుశరణ్ దంజల్ నుండి శుక్రవారం ఆన్ లైన్‌లో ఎన్‌పిడిసిఎల్ సిఎండి ఎ గోపాల్‌రావు స్వీకరించారు.

### తెలంగాణ సంస్కృతి, కళలకు అద్దం పడుతూ

# సుస్వర రాగోత్సవం-2023

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి కళలకు అద్దంపడుతూ ప్రజలకు వీటిపట్ల అవగాహన పెంచేందుకు దోహదపడే ధ్యేయం శుక్రవారం నుండి మూడురోజులపాటు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుస్వర రాగోత్సవం-2023కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ విశిష్ట అతిథి తెలంగాణ మహిళా భద్రత విభాగం సుమతి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డిలతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. సంధ్యారాగం శీర్షికన ఈ రోజు జరుగుతున్న సుస్వర రాగోత్సవంలో ప్రఖ్యాత గాత్ర సంగీత విదా ్వంసులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు, తెలంగాణ రాష్ట్ర పురస్కార గ్రహీతలు, హైదరాబాద్ బ్రదర్స్‌గా పేర్గాంచిన రాఘవచారి, శేషాచారిల; వేణుగాన విదుషీమణి డా. జయప్రద రామమూర్తి; ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, తెలంగాణ రాష్ట్ర పురస్కార గ్రహీత కొమాండూరి రామాచారిల సంధ్యారాగం ప్రదర్శనలు అత్యంత అద్భుతంగాసాగి ఆహుతులను ఉత్తేజపరిచి సంగీతలోకంలో విహరింపజేశాయి. రెండవరోజు శనివారం సుస్వర రాగోత్సవంలో రాత్రి 6గంటల నుండి ప్రఖ్యాత గాత్ర సంగీత విద్వాంసురాలు హరిప్రియ, గాత్రసంగీత విదుషీమణి శ్వేతప్రసాద్, రంజని శివకుమార్ సిద్దారెడ్డి, వయోలిన్ విద్వాంసులు అశోక్ జి.గుర్జాలేల సంధ్యారాగం ప్రదర్శనలుంటాయని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో

## శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 20, ప్రభాతవార్త:** బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూలు (హెచ్‌పీఎస్) లో శతాబ్ది ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం బేగంపేట హెచ్‌పీఎస్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఏడాది పాటు నిర్వహించే (నాలుగవ ఎడిషన్ ఇండియా సైన్స్ ఫెస్టివల్ 2023) వేడుకలను ఇండియన్ సైన్స్ ఫెస్టివల్ (ఐఎస్‌ఎఫ్)తో ప్రారంభించారు. ఐఎస్‌ఎఫ్‌లో భాగంగా ఫౌండేషన్ ఫర్ అడ్వాన్సింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఫాస్ట్ ఇండియా),తెలంగాణా స్టేట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (టీఎస్ఐసీ) సంయుక్_ంగా ఫ్యూచర్ ఈజ్ నౌ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి అతిథులుగా హాజరైన పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు కె.శ్రీనాథ్‌రెడి స్విట్జర్ ల్యాండ్ సీఈఆర్ఎన్ కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అర్చనా శర్మ,ఐఎస్‌ఎఫ్ సలహాదారు ప్రొఫెసర్ కె.విజయరాఘవన్,ఫాస్ట్ ఇండియా ఫౌండర్లు వరుణ్ అగర్వాల్,ఆశిష్ దావన్,సీఈఓ జయంత్ కృష్ణ,టీఎస్ఐసీ ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ శాంతా తోతమ్,హెచ్‌పీఎస్ సొసైటీ అధ్యక్షుడు గుస్తీనోరియా,ప్రిన్సిపాల్ మాధవ్‌దేవ్ సరస్వత్‌లు పాల్గొన్నారు.దీనికి మైక్రోసాఫ్ట్,ఐబీఎమ్,గూగూల్ రీసెర్చి ,యూరోపియన్‌స్పేస్ ఏజెన్సీ,ఎయిమ్స్ అశోక్ యూనివర్శిటీ,తదితర సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై ప్రసంగించారు.శాస్త్ర,సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు,అమలు పరుస్తున్న పాలసీలను ఈ సందర్భంగా వారు వివరించారు.ఆయా రంగాల్లో నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని వారు పిలుపు నిచ్చారు.

# ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ భేష్

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రశంస

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** ఆరోగ్య రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాల అమలు తీరును కమిటీ సభ్యులు ప్రశంసించారు. శుక్రవారం ఆరోగ్యం,కుటుంబ సంక్షేమంపై పార్లమెంటరీ స్థాయి స్టాండింగ్ కమిటీ అధ్యయనం నిమిత్తం హైదరాబాద్ పర్యటనకు వచ్చింది. పార్లమెంటరీ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరోగ్య సంరక్షణ, నిర్వహణ చర్యలు,ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ అమలు కార్యక్రమాలపై సమీక్షించారు. భువనేశ్వర్ కలిత నేతృత్వంలోని కమిటీ ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సిఎస్ శాంతికుమారి నిర్వహణ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో ఆరోగ్య,మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. వైద్య కళాశాలల నిమిత్తం ప్రభుత్వం భారీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేపట్టినట్లు కమిటీకి తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కెసిఆర్ కిట్ పథకం ద్వారా గర్భిణీలకు ఆర్థిక సహాయం,ఇతర ఆరోగ్య సంబంధిత పథకాలను కమిటీకి తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అంధత్వ రహిత తెలంగాణ' కోసం ప్రభుత్వ



లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాల అమలు తీరుపై పార్లమెంటరీ కమిటీ సభ్యులు ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి రిజ్వీ,విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మొహంతి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన,పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 9శాతం వృద్ధి ఉంటేనే ఐదు లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా భారత్



- ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రంగరాజన్

**న్యూఢిల్లీ, జనవరి 20:** ఐదులక్షల కోట్ల డాలర్ల వ్యవస్థగా ఆర్థిక వ్యవస్థ స్వల్పకాలికంగా రూపు దిద్దు కోవడం సంక్లిష్టమేనని, ఇపుడున్న ఎనిమిదినుంచి తొమ్మిది శాతం వృద్ధిరేటుతో భారత్ లక్ష్యసాధనకు చేరుకోవాలంటే 20 ఏళ్లుపడుతుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ సి రంగరాజన్ పేర్కొన్నారు. భారత్ ఇప్పటికీ తలసరి ఆదాయంలో 3472 డాలర్లతో మధ్య ఆదాయవనరులున్న దేశంగా పరిగణింపబడుతోందని చెప్పారు. ఎగువస్థాయి ఆదాయ వనరులున్న దేశంగా మారాలంటే మరో రెండేళ్లుపడుతుందని, అభివృద్ధిచెందిన దేశంగా మారడానికి మరింత వ్యవధి అవసరమన్నారు. అభివృద్ధిచెందిన దేశంగా మారాలంటే తలసరి ఆదాయం కనీసం 13,205 డాలర్లుగా ఉండాలని, ఈదిశగా మారాలంటే భారత్‌కు కనీసం మరో రెండుదశాబ్దాలుపడుతుందని ఎనిమిదినుంచి తొమ్మిదిశాతం వృద్ధి ఉంటేనే సాధించగలమని అన్నారు. ఇక్ఫాయ్ 12వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ గరిష్టస్థాయి ఉత్పత్తిస్థాయిలో భారత్ ప్రస్తుతం ఐదోఅతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా కొనసాగుతున్నదని, ఇదొక మంచి పరిణామంగా రంగరాజన్ చెప్పారు. అయితే తలసరి ఆదాయం పరంగా ఐఎంఎఫ్ అంచనాల్లో భారత్ ర్యాంకు 142గా ఉంది. మొత్తం 197దేశాల్లో భారత్ 142వ స్థానంలో ఉందని గుర్తుచేసారు. విధాన నిర్ణేతలు ఆర్థికవ్యవస్థవృద్ధిరేటును మరింతగాపెంచాలని, ఐదులక్షలకోట్ల డార్ల ఆర్థికవ్యవస్థగా మార్చేందుకు స్వల్పకాలిక లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. తొమ్మిదిశాతం ఆర్థికవృద్ధికి కనీసం ఐదేళ్లు పడుతుందని, అప్పటికీ కూడా భారత్ తలసరి ఆదాయం కేవలం 3472 డాలర్లుగా మాత్రమే ఉంటుందని ఆనాటికి కూడా భారత్‌ను దిగువ ధ్యస్థాయి వనరులున్న దేశంగానే పరిగణిస్తారని అన్నారు. కొవిడ్ అనంతపరిణామాలు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం అయిన తర్వాత భారత్ భవిష్యత్ వృద్ధికి స్పష్టమైన ప్రణాళిక వేసుకోవాలిస ఉంటుందన్నారు. ముందు వృద్ధిరేటును ఏడుశాతానికి పెంచాలని ఆతర్వాత ఎనిమిదినుంచి తొమ్మిదిశాతానికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగరాజన్ చెప్పారు. భారత్‌కు ఇదిసాధ్యమేనని గతంలో కూడా ఈ రికార్డుస్థాయి వృద్ధిరేటు ఉందని, ఆరునుంచి ఏడేళ్లకాలంలో సాధించే సత్తా కూడా భారత్‌కు ఉందని మాజీ ఆర్థిక సలహాదారు చెప్పారు.

# రాష్ట్రంలో ఉధృతమవుతున్న ఆందోళనలు

## విద్యుత్ ఎసిడి చార్జీలపై వ్యతిరేకత

## ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్ ఎఇ నిర్బంధం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కరెంటు వినియోగదారులపై ఏసీడీ (అడ్వాన్స్ కన్సంప్షన్ డిమాండ్) చార్జీల భారాన్ని మోపుతున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల వ్యవహారంపై రాష్ట్రంలో క్రమంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. డిసెంబరు నెలకు సంబంధించిన బిల్లులో ఏసీడీ చార్జీలను భారీగా వేయడంతో సామాన్యుల్లో తీవ్ర వ్యతిరేకత వెల్లడవుతోంది. రెండు, మూడొందలు కరెంటు బిల్లు చెల్లించే పేదలకు సైతం ఏసీడీ చార్జీల కింద 3 వేల రూపాయలకు పైగా భారం వడ్డించడంతో వారంతా ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టు మిట్లాడుతున్నారు. రకరకాల చార్జీల పేరుతో విద్యుత్ అధికారులు దోపిడీ చేస్తున్నారనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏసీడీ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా క్రమంగా ఆందోళనలు, నిర్బంధాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై వివిధ జిల్లాల్లో సామన్యులు రోడ్డెక్కుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని ఖాప్రీలో ఏసీడీ పేరిట విద్యుత్ చార్జీల వసూళ్లను వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర సిబ్బందిని నిర్బంధించారు. స్థానిక పంచాయితీ కార్యాలయంలో వారిని నిర్బంధించి ఏసీడీ చార్జీలను తగ్గించేంత వరకూ వదలిపెట్టేది లేదని భీష్మించుకున్నారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో ఏసీడీ చార్జీలకు నిరసనగా పలువురు వినియోగదారులు ఆందోళనలు, నిరసనలు తెలియచేశారు. హుజూరాబాద్‌లో సైతం పలువురు ఆందోళనలు చేయగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విధంగానే వారం రోజుల క్రితం వరంగల్‌లో పలువురు వినియోగదారులు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వందల మీద వచ్చే కరెంటు బిల్లులే చెల్లించలేకపోతుండగా, ఏసీడీ చార్జీలను ఎలా కట్టాలని అధికారులను నిలదీశారు. కాగా అడ్వాన్స్ కన్సంప్షన్ డిమాండ్ చార్జీల పేరుతో విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ నెల మొదటి వారంలో ఇచ్చిన బిల్లుల్లో భారం మోపాయి. కరెంటు వినియోగం ఎన్ని యూనిట్లు అయినా ఏసీడీ చార్జీల కింద 300 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకూ ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. గతంలో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య తదితర కమర్షియల్ కనెక్షన్లతో పాటు, 500 యూనిట్లకు పైబడి కరెంటు వాడిన గృహ వినియోగదారులపై ఏసీడీ చార్జీలు వసూలు చేస్తుండగా, ఈ నెల నుండి యూనిట్లతో సంబంధం లేకుండా గృహోపయోగ విద్యుత్ కనెక్షన్లన్నింటికీ ఈ చార్జీలను వేస్తున్నారు. డిసెంబరు నెలకు సంబంధించి ఈ నెలలో ఇచ్చిన బిల్లులో 300 యూనిట్ల లోపు కరెంటు వాడిన వారికి కూడా ఏసీడీ చార్జీలు వేశారు. దీంతో కరెంటు బిల్లులు గతం కంటే మూడు, నాలుగు రెట్లు వరకూ ఎక్కువ వస్తుండడంతో ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. గత ఏడాది ఇదే సమయంలో డెవలప్‌మెంట్ చార్జీల పేరిట అదనంగా బిల్లులు వసూలు చేసిన తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రస్తుతం ఏసీడీ చార్జీలను కూడా కలిపి జారీ చేస్తుండటంతో గృహ వినియోగదారులు ఠారెత్తిపోతున్నారు.

## పశువులకు ఇంటి వద్దనే ఉచిత వైద్యం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సంజీవని కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, చిత్రంలో ఎంపికె.లక్ష్మణ్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** సరైన ఆహారం, వైద్యం అందక పశువులు మృతి చెందడం బాధకలిగిందని, పశువులకు ఇంటి వద్దనే వైద్యం అందించి వాటి ప్రాణాలను కాపాడటానికి బిఎఫ్ఐఎల్ సంజీవని పశుసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్ల మెంటరీ నియోజకవర్గం పరిధిలోని పశు పోషకులు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం బర్కత్‌పూరలోని గుజరాతి భవన్‌లో సంజీవని పశుసేవా కేంద్రాన్ని బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్‌తోకలిసి ప్రారంభించి ప్రసంగించారు. పాల ఉత్పత్తిదారులకు ప్రయోజనకరంగా ఉండేలా ఈ కేంద్రం నిరంతరాయంగా పనిచేస్తుందని, పశువులు రోగాలబారినపడకుండా వాటి సంరక్షణకు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కేంద్రాలను పాల ఉత్పత్తిదారులు, గోశాల నిర్వాహకులఉ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు వైద్యసేవలను పొంద డానికి 18001032019, 18005992016 టోల్‌ఫ్రీ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అన్ని ఉచితం అంటూ కెసిఆర్ ప్రభుత్వం ఊదరగొడుతోందని, యాదవులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## తిరుపతి-ఆదిలాబాద్ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదరింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి20:** తిరుపతి నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలులో బాంబు ఉందంటూ వచ్చిన ఫోన్ కాల్‌తో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్,జీఆర్పీ సిబ్బంది ఉరుకులు పరుగులు పెట్టారు. మౌలాలి రైల్వే స్టేషన్‌లో రైలును ఆపి ఇంజిన్ వెనుక ఉన్న జనరల్ బోగిల్లో ముమ్మరంగ తనిఖీలు చేపట్టారు. చివరకు ఎలాంటి బాంబు లేదని తనిఖీల అనంతరం పోలీసులు నిర్ధారించ డంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మౌలాలి స్టేషన్ నుంచి రైలు బయలుదేరింది. బాంబు ఉందంటూ ఫోన్ చేసిన అగంతకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# స్మార్ట్ మీటరింగ్‌కు కొత్త బడ్జెట్‌లో నిధుల పెంపు

- రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్‌కు ప్రాధాన్యత
- విద్యుత్ డిస్కంల సామర్థ్యం పెంపు, నష్టాల తగ్గింపు
- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రానున్న 2023-24 వార్షిక బడ్జెట్‌లో విద్యుత్ స్మార్ట్ మీటరింగ్‌కు నిధులు భారీగా పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకుగాను రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్ఎస్) కోసం బడ్జెట్ వ్యయాన్ని పెంచాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. ఐదేళ్లకు 3,03,758 కోట్ల రూపాయల వ్యయంతో 97,631 కోట్ల రూపాయల ప్రభుత్వ బడ్జెట్ మద్దతు (జిబిఎస్) అంచనాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) కార్యాచరణ సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటుగా, వాటికి వస్తున్న నష్టాలను తగ్గించం, ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశ్యంతో ఆర్‌డిఎస్ఎస్‌ను అమలు చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి సాంకేతిక, వాణిజ్య నష్టాలను పాన్ ఇండియా స్థాయిలకు 12 నుండి 15 శాతానికి తగ్గించడం, ఆదాయం, ఖర్చుల మధ్య అంతరాన్ని సున్నా స్థాయికి తీసుకు రావడమే లక్ష్యంగా దీన్ని అమలు చేస్తోంది. ఇందుకు గాను ప్రస్తుత 2022-23 వార్షిక బడ్జెట్‌లో 7,565.59 కోట్ల రూపాయలను కేటాయించగా, వచ్చే 2023-24 కొత్త బడ్జెట్‌లో దాన్ని రెట్టింపు చేసి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఇప్పటికే విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. ముఖ్యంగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లతో దేశ వ్యాప్తంగా మరిన్ని గృహాలను కవర్ చేయడం, మొత్తంగా సాంకేతిక, వాణిజ్య (ఎటి అండ్ సి) నష్టాలను తగ్గించడమే ధ్యేయంగా ఈ నిర్ణయం తీసుకుంది. స్మార్ట్ మీటర్ నేషనల్ ప్రోగ్రామ్ (ఎస్ఎంఎన్‌పి) పద్దు కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ కంపెనీలు స్మార్ట్ మీటరింగ్ వ్యాపారంలోకి రావడంతో ఈ కార్యక్రమం ఊపందుకోనుందని విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు తెలిపారు. వీరిచ్చిన సమాచారం నప్రకారం కరోనా మహమ్మారి, చిప్స్, సెమీ కండక్టర్లకు ప్రపంచ వ్యాప్తంగా కొరత కారణంగాగత రెండేళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ నేషనల్ ప్రోగ్రామ్ అమలు మందగించింది. రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ కింద ఇప్పటి వరకూ దేశంలోని 23 రాష్ట్రాల్లోని దాదాపు 40 విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) పరిధిలో 17,34,39,869 ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, 49,02,755 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌మిషన్ (డిటి) మీటర్లు, 1,68,085 ఫీడర్ మీటర్లు మంజూరు చేయబడ్డాయి. ఇందుకుగాను మొత్తం 1,15,493.79 కోట్ల రూపాయలు వ్యయం చేశారు. వీటి ఫలితంగా వివిధ రాష్ట్రాల్లోని 56 విద్యుత్ పంపిణీ సంస్థల సాంకేతిక, వాణిజ్య నష్టాలు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 22 శాతం నుండి 2022-23 డిసెంబరు చివరి నాటికి 17 శాతానికి తగ్గుదల నమోదైంది. నిర్ధిష్ట కాల వ్యవధిలో పేర్కొన్న స్థాయిలకు సగటు రాబడి (ఎఆర్ఆర్) అంతరాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2021లో 0.69 కిలో వాట్ పర్ అవర్ నుండి 2022లో 0.22 కిలో వాట్ పవర్ అవర్‌కు, 2024-25 నాటికి సగటు రాబడి, వ్యయాల మధ్య అంతరాన్ని సున్నాకు తగ్గించే లక్ష్యంతో ఉన్నట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# 27 నుంచి బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలి

### పారదర్శకంగా నిర్వహించాలంటూ విద్యాశాఖ అధికారులకు మంత్రి సబిత ఆదేశం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఒకటి, రెండు రోజుల్లో విడుదల కానుంది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డితో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు శుక్రవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీలను ఎటువంటి సమస్యలు రాకుండా నిర్వహించాలని సూచించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి ఉన్న సమస్యలను మంత్రిని అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. ఎటుంటి సమస్యలు రాకుండా.. బదలీలు, పదోన్నతులు జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రిని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. సీఎంతో సమావేశం అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, అడిషనల్ డైరక్టర్ లింగయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను ఈ నెల 27 నుంచి ప్రారంభించాలని మంత్రి అధికారులను సూచించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు. సమగ్రమైన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# రేవంత్, కోమటిరెడ్డి భేటీ

>> వల్ల ఇటీవల రాలేకపోయానని వివరించారు. తానెప్పుడూ గాంధీభవన్‌కు రానని చెప్పలేదని అన్నారు. కాంగ్రెస్‌ను ఎలా అధికారంలోకి తేవాలో భేటీలో చెబుతానని వివరించారు.

**భవిష్యత్‌లో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తన ధ్యేయం**

భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తన ధ్యేయమని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సీనియర్ నేతగా తనకున్న అనుభవంతో అధినాయకత్వానికి... తన నుంచి సలహాలు, సూచనలు అందిస్తానని తెలిపారు. రాష్ట్రంలో అణగారిపోతున్న పార్టీ కార్యకర్తలలో బలం నింపి, తిరిగి కాంగ్రెస్‌కు పునర్వైభవం సాధిస్తామని వివరించారు. ఖమ్మం లాంటి సభలు కాంగ్రెస్ వందల్లో పెట్టిందని గుర్తు చేశారు. ఎన్ని సభలు పెట్టినా కెసిఆర్ ఏం చేయలేరని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

**గాంధీ భవన్ నుంచి అలిగి వెళ్లిపోయిన విహెచ్...**

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు గాంధీభవన్ నుంచి అలిగి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. తాను ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ క్రికెట్ టోర్నీకి ఠాక్రేను ఆహ్వానించారు. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా రాలేకపోతున్నట్లు తెలిపారు. ఠాక్రే.... విహెచ్ మాట్లాడుతున్న సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ జోక్యం చేసుకున్నారు. దీంతో విహెచ్, మహేశ్‌కుమార్ మధ్య వాగ్వాదం జరిగింది. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హనుమంతరావు గాంధీ భవన్ నుంచి అలిగి వెళ్లిపోయారు.

**అసంతృప్తులను చల్లార్చే పనిలో మాణిక్‌రావు ఠాక్రే..**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఉన్న అసంతృప్తులను చల్లార్చేందుకు ఆయన ఈ రోజు గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈనెల 26 నుంచి కాంగ్రెస్ చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి పార్టీ నేతలు,అనుబంధ సంఘాలను పూర్తి సమాయత్వపర్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రచారం, ఎన్నికల నిర్వహణ, ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీలతో గాంధీభవన్‌లో మాణిక్‌రావు విడివిడిగా భేటీ అయ్యారు. రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కార్యదర్శులతో సమావేశమయ్యారు. శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టిపిసిసి విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ,సేవాదళ్,యూత్ కాంగ్రెస్,ఐఎన్‌టీయుసి కార్యవర్గాలతో విడివిడిగా సమావేశమవుతారు.

**మూడు రోజులు పాటు నగరంలోనే....**

ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు ఠాక్రే హైదరాబాద్ చేరుకున్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానశ్రయానికి వచ్చిన ఆయనకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. మూడు రోజుల పాటు టిపిసిసి, అనుబంధ సంఘాల నేతలో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై నేతలో ఠాక్రే చర్చించనున్నారు.

# తెలంగాణ వాసి జక్కి శ్రీకాంత్‌కు జాతీయ యువజన అవార్డు

### సవ్యసాచి ఘోష్ అభినందన

**హైదరాబాద్ జనవరి 20 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 2019-2020 సంవత్సరానికిగాను జాతీయ యువజన అవార్డును తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్ ఎంపిక య్యారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్వాడ్‌లో 12 నుంచి 16వ తేదీ వరకు జరిగిన జాతీయ యువజ నోత్సవాల్లో జక్కి శ్రీకాంత్‌కు జాతీయ యువజన అవార్డును ఆ రాష్ట్ర గవర్నర్ తావల్‌ఛంద్ గెహ్లాట్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై, కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖమంత్రి అనురాగ్ ఠాగూర్, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చేతులమీదుగా తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి జాతీయయువజన అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణం. కోవిడ్ సమయంలో విద్యార్థులకు విలేజ్ లర్నింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేయడం, విద్యార్థినిలకు ఆత్మరక్షణా కార్యక్రమం నిర్వహించడంతో పాటు ఇంకా మరెన్నో జనాభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించినందుకు ఈ అవార్డురావడం సంతోషంగా ఉందని అవార్డుగ్రహీత జక్కి శ్రీకాంత్ సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శి సభ్యసాచి ఘోష్ తన ఛాంబర్‌లో జాతీయ యువజన అవార్డు పొందిన జక్కి శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు కూడా పాల్గొన్నారు.



## వైజాగ్‌లో 'ఐకాన్‌స్టార్'కు ఘనస్వాగతం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా మూవీ 'పుష్ప ది రూల్' లో నటిస్తున్నారు.. ఈచిత్రం షూట్ ఆల్‌రెడీ ప్రారంభమైంది.. తాజాగా మేకర్స్ బన్నీతో సహా వైజాగ్‌కు చేరుకున్నారు.. దీంతో వైజాగ్‌లో ఉన్న భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ అల్లు అర్జున్‌కు ఘనస్వాగతం పలికింది..బుధవారం రాత్రి వైజాగ్‌కు బన్నీచేరుకోగానే ఆయనకు ఘనస్వాగతం లభించింది.. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్‌అయ్యాయి.. ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్‌లు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.


## విశ్వక్‌సేన్ ' దాస్ కా ధమ్కీ'



డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ.. అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఫస్ట్‌సింగిల్ అల్మోస్ట్ పడిపోయిందే పిల్ల...కు మంచి స్పందన వచ్చింది... దీంతో సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి.. ఈ వీడియో సాంగ్‌కు కూడ అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ సింగిల్ మావాబ్రో.. లిరికల్ సాంగ్ వీడియోను విడుదల చేశారు.. ఇది రామ్ మిరియాల స్పెషల్ లైవ్లీ బీట్‌లతో పెప్పీ నంబర్‌ను స్కోర్ చేశారు. అతని వాయిస్ కూడ లవ్లీగా ఉంది.. నిజానికి రామ్ మిరియాల వాయిస్ మరో స్థాయికి తీసుకెళ్తుంది.. ట్యూన్ క్యాచీగా ఉంది.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విశ్వక్‌సేన్ ఈసాంగ్‌లో లవ్లీగా కన్పించారు.. ఆయన డ్యాన్స్ చూడటానికి ట్రీట్‌గా ఉంది.. ఆది ఆల్బమ్ నుంచి మరొక బ్లాక్ బస్టర్ నవంబర్ అవుతుందని అంటున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ప్రసన్న కుమార్ బెజవాడ డైలాగులు అందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## బాలకృష్ణకు 'ఆకృతి'-ఎల్వీప్రసాద్ పురస్కారం ప్రదానం

స్వశక్తితో అత్యున్నత స్థితికి వెళ్లాలంటే అకుంఠిత దీక్ష కావాలి నిరంతరం ప్రయత్నం జరగాలి..అలాంటి వారిలో శిఖర సమానులు ఎల్వీ ప్రసాద్ అని ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తాజాగా బంజారా హిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆకృతి-ఎల్వీ ప్రసాద్ పురస్కార ప్రదానోత్సం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ పురస్కారం స్వీకరించి భావోద్వేగంతో ప్రసంగించారు.. నాన్నగారితో ప్రసాద్‌గారికి అనుబంధం ఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఆయనలోని ప్రతిభను మొదట గుర్తించింది ఎల్వీ ప్రసాద్‌గారే అన్నారు. అందుకే మనదేశంలో వేషం ఇచ్చి పల్లెటూరి పిల్లలో హీరోని చేశారన్నారు. అంతే కాక ఆయన వెనుదిరిగి చూసుకో లేదని, ప్రసాద్‌గారి కుటుంబంతో మా అనుబంధం ఎంతో ప్రత్యేకమైం దన్నారు. ఆ ప్రత్యేకతను రమేష్ ప్రసాద్‌గారితో మేం కొనసాగిస్తున్నామని అన్నారు.



ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు.. ఎల్వీ ప్రసాద్ సంపాదించిన ప్రతి పైసా తిరిగి సినిమాకే ఖర్చుపెట్టారన్నారు. అందుకే ఈ రోజు ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రపంచంఒలన అత్యుత్తమ ఆసుపత్రిగా పేరు పొందిన ఆసుపత్రిగా నిలిచిందన్నారు.. రమేష్ ప్రసాద్‌గారు ఎల్వీ ప్రసాద్ పేరు నిలబెడితే.. ఎన్టీఆర్ పేరను బాలకృష్ణ నిలబెట్టారనాన్రు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ మూడు భాషల తెలుగు టాకీలో నటించిన ప్రసాద్‌గారు చిరస్మరణీయులన్నారు.. సినిమాల్లోనే కాకుండా అన్‌స్టాపబుల్ టివిషో ద్వారా ఎంతో ప్రజాదరణ బాలకృష్ణ సొంతం చేసుకున్నారనాన్రు. మురళీమోహన్, ఎన్టీఆర్, బాలకృష్ణతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు అధ్యక్షత వహించారు.. రమేష్ ప్రసాద్ తమ తండ్రితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. ఆకృతి సుధాకర్ పర్యవేక్షించారు.

## నందమూరి కళ్యాణ్‌రామ్, మైత్రీ మూవీ కాంబినేషన్

వైవిధ్యమైన సినిమాలు పాత్రలతో తనకంటూ ప్రత్యేక క్రేజ్, ఇమేజ్‌ను సంపాదించుకున్న టాలీవుడ్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్.. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. శాండిల్‌వుడ్ బ్యూటీ అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆమె తొలి తెలుగు సినిమా ఇది.. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. హై స్టైలిష్ యాక్షన్ మూవీగా రూపొందనుంది.. ఈ మూవీ నుంచి శుక్రవారం



యెక యెక.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటను గమనిస్తే ఇది ఒకేలా ఒకరికొకరు.. సంబంధంలేని ముగ్గురు వ్యక్తులు మంజునాథ్, సిద్ధార్థ్, మైకేల్ మధ్య ఉన్న అను బంధాన్ని తెలియజేస్తుంది.. ఈ మూడు పాత్రలను నందమూరి కళ్యాణ్‌రామ్ పోషించారు.. అలాంటి ముగ్గురు అమిగోస్ ఎంతో సంతోషంగా ఉన్నారు. బీచ్‌లో ఎలా ఆడి పాడారనే విషయాలను పాటలో ఎలివేట్ చేశారు. జిబ్రాన్ సంగీత దర్శకుడిగా పనిచేసిన ఈచిత్రంలోని ఈ పాటను రామజోగయ్యశాస్త్రి అద్భుతంగా రాశారు.. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఫిబ్రవరి 10న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా

### 'రైటర్ పద్మభూషణ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యూనిట్

టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్‌పద్మభూషణ్'తో వస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మాతలు కాగా జి. మనోహరన్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని వెల్లడించింది. విజయవాడకు చెందిన ఒక మధ్యతరగతి యువకుడు పద్మభూషణ్ గుర్తింపు పొందిన రచయిత కావాలని కలలు కంటాడు.. చివరకు అతను తన మొదటి పుస్తకాన్ని ప్రచురిస్తాడు. అది నిరాశపరుస్తుంది.. అందరూ అతన్ని కించపరిచినపుడు టీనా అతన్ని గొప్ప రచయితగా గుర్తిస్తుంది. కానీ కథలో ఒక ట్విస్ట్




ఉంది.. ఇది ప్రేమ కథకు ట్రబుల్స్ తెస్తుంది... కథాంశం, కథనం ఫ్రెష్‌గా అన్పిస్తోంది.. క్యారెక్టరైజేషన్స్ నుంచి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రజెంట్ చేయటం వరకు.. దర్శకుడు షణ్ముక ప్రశాంత్ అద్భుతంగా పనిచేశారు.. సుహాస్ తన హిలేరియస్ పాత్రతో కొత్తదనం తెచ్చారు.. రొమాంటిక్ ట్రాక్ కూడ ఆకట్టుకుంటోంది.. టీనా శిల్పరాజ్ తన చార్మ్‌తో ఆకట్టుకుంది.. ఈ సందర్భంగా నిర్మాత అనురాగ్ మాట్లాడారు. తాము కొత్తవారితో సినిమాలు చేయటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సుహాస్ ఇపుడు హీరోగా మా ప్రొడక్షన్‌లో సినిమా చేయటం ఒక సర్కిల్ పూర్తయినట్టు అన్పించిందన్నారు.. సుహాస్ అనే నటుడ్ని మనం సెలబ్రేట్ చేసుకోవాలన్నారు.. మనం ఎంత సపోర్ట్‌చేస్తే అతను అన్ని మంచి సినిమాలు ఇస్తూనే ఉంటాడన్నారు.. తన నుంచి మరిన్ని సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. అడివిశేష్ మాట్లాడుతూ, ఇది ఫ్యామిలీ వేడుకలా ఉందన్నారు. సుహాస్ టెర్రిఫిక్ యాక్టర్ అన్నారు ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హరీశ్ శంకర్, సుహాస్, హను రాఘవపూడి, శశికిరణ్ తిక్క, టీనా, దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్, నిర్మాత శరత్, నిర్మాతచంద్రు, రోహిణి తదితరులు మాట్లాడారు.




## శీతాకాలంలో హాట్ సమ్మర్!

బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్.. హిందీలో 'శుద్ద్ దేశి రొమాన్స్' మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఉత్తరాదిన పలు సినిమాలు చేసి హాట్ భామగా పేరొందింది.. సౌత్‌లో నాచురల్ స్టార్ నానితో కలిసి 'ఆహా కల్యాణం' అనే చిత్రంలో నటించింది.. తమిళ, తెలుగులోకూడ ఈచిత్రం రిలీజైంది.. బాలీవుడ్‌లో బేఫికర్ మూవీలో రణబీర్‌కపూర్‌తో నటించింది.. ఆ తర్వాత హృతిక్ రోషన్‌తో కలిసి నటించిన వార్ సినిమా ఆమెకు కొంత వర్కవుట్ అయ్యింది.. ఇదిలా ఉండగా, తాజాగా సోషల్‌మీడియాలో అభిమానులకు మంచి ట్రీట్ ఇస్తోంది. ఎప్పటికపుడు తన హాట్ ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా షేర్ చేస్తోంది.. తాజాగా ఒక డిజైనర్‌గౌనులో మెరిసింది.. తన పొడవాటి కాళ్ల సోయగంను చూపిస్తూ, మరోవైపు వీపు అందాలతో ఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డన చేసింది.. అంతేకాదు ఈ ఫొటోలకు ఒక క్యాప్షన్‌కూడ పెట్టింది.. ' ప్రస్తుతం ప్రపంచమంతా శీతాకాలంలో ఉంటే.. కొన్ని చోట్ల మాత్రం సమ్మర్ ఉంది' అని పోస్ట్‌చేసింది..ఇక ఆమె అభిమానులు ఊరికే ఉంటారా... మరింత రెచ్చిపోయి కామెంట్లు పెడుతున్నారు.

## 'ఆర్‌ఎక్స్ 100' దర్శకుడి చిత్రానికి 'కాంతార' సంగీత దర్శకుడు




ఆర్‌ఎక్స్ 100 సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు అజయ్ భూపతి తన సొంత బ్యానర్ ఏ క్రియేటివ్ వర్క్స్ మరియు ముద్ర మీడియా వర్క్స్‌పై న్యూ జానర్ కథతో తన మూడవ చిత్రం చేయనున్నారు.. విక్రాంత్ రోనా, కాంతార వంటి చిత్రాలకు సెన్సేషనల్ ఆల్బమ్ అందిందిచన అజనీష్ లోకనాథ్ . ఒకవైపు డివైన్ ఆల్బమ్స్ ఇస్తూనే మాస్ పాటలతో ఉర్రూతలూగించారు.. ఎలాంటి కథలో అయినా తన నేపథ్య సంగీతం , పాటలతో మరోస్థాయికి తీసుకెళ్లే అజనీష్ లోకనాథ్ అజయ్ భూపతి మూడవ చిత్రానికి సంగీతం అందించనున్నారు.. సరికొత్త కథ కథనాలతో తెరకెక్కుతున్న ఈచిత్రం టైటిల్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దర్శకుడు అజయ్ భూపతి అన్నారు.

## మనోజ్ మంచు 'వాట్ ది ఫిష్'



మీరు హార్ట్ పంపింగ్, యాక్షన్ ప్యాక్డ్, సైడ్, స్ప్లిటింట్లీ హిలేరియస్ రైడ్ కోసం సిద్ధంగా ఉన్నారా? సరే.. మీ సీట్లలో ఉండండి.. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు మీకు ఓ ప్రత్యేక 'వార్త' అందిస్తున్నారు.. ఆరేళ్ల విరామంలో ఉన్న మంచు మనోజ్ శుక్రవారం అధికారికంగా ప్రకటించిన కొత్త ప్రాజెక్టుతో గతంలో కంటే ఎక్కువ ఎనర్జీతో తిరిగి వస్తున్నారు.. వాట్ ది ఫిష్ అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వరుణ్ దర్శకత్వంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రపంచ స్థాయి వైబ్‌లను కల్గిస్తోంది.. పోస్టర్ చిత్రానికి సంబంధించిన ముఖ్య అంశాల అంతర్గత వివరాలను వెల్లడిస్తోంది.. ఈ ఆసక్తికరమైన పోస్టర్‌లో చాలా మంది తెలియని వ్యక్తులను ఎదుర్కొవటానికి మనోజ్ సిద్ధమైనట్టు తెలుస్తోంది.. గోగల్ మాస్క్‌తో ఉన్న అమ్మాయి క్యారికేచర్ చిత్రాన్ని చూపిస్తోంది.. బ్యాక్ ఫోజ్‌లో మనోజ్ ఫిట్‌గా కన్పిస్తున్నారు. మనోజ్ ఒకింత మేకోవర్ అయ్యారు. ఆయన కొత్త గెటప్‌నుచూడటానికి మరికొంత సమయం వెయిట్ చేయాల్సిందే.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, మనోజ్ మంచుగారితో సినిమాచేయటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. డార్క్ కామెడీ, హై ఆక్టేన్ థ్రిల్లింగ్ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఉంటుందనారను.. భారతీయ సాంస్కృతిక కంటెంట్‌ను అంతర్జాతీయంగా చూపించాలనే చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. ఈసినిమా అడ్వెంచర్ షూటింగ్ అందమైన టొరంటో నగరం, కెనడాలోని వివిధ ప్రాంతాల్లో 75 రోజులపాటు జరగనుందని అన్నారు. ప్రతిభావంతులైన తెలుగు నటీనటులు, ప్రపంచ ప్రఖ్యాత నటీనటులు, సిబ్బంది ఈచిత్రం కోసం పనిచేస్తున్నారని అన్నారు. త్వరలోనే వివరాలు తెలియజేస్తామన్నారు. వివిధ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## హాట్ బ్యూటీ మరో క్రేజీ ప్రాజెక్టు

హాట్ బ్యూటీ శ్రద్ధా కపూర్.. సాహోసినిమాతో తెలుగుప్రేక్షకులకు చేరువైంది.. బాలీవుడ్‌కు పూర్తిగా సమయం కేటాయిస్తూ తాజాగా 'తూ జూతీ మైన్ మక్కార్' మూవీలో నటించింది.. ఈచిత్రంలో రణబీర్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను ఈనెల 23న విడుదల



చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈపోస్టర్‌లో శ్రద్ధాకపూర్ అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవుతున్నారు.. అందరి అంచాలకు తగ్గట్టుగా ఈ మూవీ ఉంటుందని అంటున్నారు. కాగా రణబీర్, శ్రద్ధా జోడీకి బాలీవుడ్‌లో యమా క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. మార్చినెలలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అంతర్జాతీయ వేదికపై ఆదివాసీల గొంతు



ఆదివాసీలు అనగానే అడవుల్లో నివసించే వారు, అభివృద్ధి ఎరుగరన్న సమాధానాలను మార్చాలనుకున్నారామె. వారిపట్ల జరిగే హింస, దోపిడీలకు అడ్డుకట్ట వేయడానికి విలేకరిగా మారి వారి గళాన్ని ప్రపంచానికి వినిపిస్తున్నారు. జసింతా కెర్‌కెటా. ఆ పల్లెల్లో మార్పునీ తెస్తున్నారు. ఆవిడ ప్రయాణమిది.

'ఝార్ఖండ్‌లోని 'ఒరాన్' తెగ మాది. ఖుద్‌పోష్ స్వస్థలం. నాన్న జయప్రకాష్ అథ్లెట్. స్పోర్ట్స్ కోటాలో పోలీసయ్యారు. ఆయన ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో చదివా. పట్టణం స్కూల్లో చేరినప్పుడు ఆదివాసీల పట్ల చిన్నచూపును మొదటిసారి చూశా. ఇతరులతో పోలిస్తే నేను నల్లగా ఉండేదాన్ని. అడవి పిల్ల, ఏమీ తెలియదంటూ నానా మాటలనేవారు. కోపమొచ్చేది. దాన్ని చదువుపై పెట్టా. పరీక్షల్లో సాధించిన రెండో స్థానం ఆత్మ విశ్వాసాన్నిచ్చింది. ఆ తర్వాత స్కూలు మారా. అక్కడ పరిస్థితి మరీ దారుణం. మనుషుల్లా కూడా చూసేవారు కాదు. ఇక్కడా నా దృష్టి చదువుపైనే! ఈసారి మొదటి ర్యాంకు. కాపీ కొట్టానని విడిగా విడిగా కూర్చోబెట్టి రాయించేవారు. అయినా ర్యాంకు అలాగే కొనసాగింది. టీచర్లూ మెచ్చుకపోగా గుర్రుగా ఉండేవారు. అప్పట్నుంచి ఇక వాళ్ల అభిప్రాయం మార్చదలచుకోలేదు' అంటారు 39 ఏళ్ల జసింతా.

**బాధకి అక్షరరూపం...**

ఎనిమిదో తరగతి అమ్మాయి.. బాధ ఎవరికి చెప్పాలో తెలియక దానికి కథలు, కవితలుగా అక్షర రూపమిచ్చారు. 'రాహి' అనే పత్రికకు పంపేవారు. అయిదేళ్లలో అవి ఎంతోమంది అభిమానుల్ని, స్నేహితుల్ని తెచ్చిపెట్టాయి. 'జర్నలిజంపై ఆసక్తికి మాత్రం ఓ సంఘటన కారణం. నాన్నతో విభేదాలొచ్చి అమ్మ గ్రామానికి వెళ్లిపోయింది. సెలవుల్లో ఊరెళ్లేదాన్ని. ఓసారి ఓ ఆదివాసీ జంపై కొందరు పెద్దమనుషులు ఆయుధాలతో దాడి చేశారు. పంటలు బాగా పండాలని ఓ చిన్నమ్మాయిని బలిచ్చారని.. అందుకే అలా చేశామన్నారు. భర్తను చంపేసి, భార్యను జైలుకి పంపారు. పత్రికల్లోనూ ఇదే అచ్చయ్యింది. కానీ అక్కడ జరిగింది వేరు. ఎవరో ఆ అమ్మాయిని చంపి, పొలంలో పడేశారు. తర్వాత విషయంతెలిశాక పత్రికల్లో ఆ ప్రస్తావనే లేదు. అప్పుడే ఆదివాసీల గొంతుక అవ్వాలని జర్నలిజంలోకి వచ్చా'నంటారు జసింతా.

**విదేశాల్లోనూ గుర్తింపు....** మాస్‌కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశారీమె. కొన్నాళ్లు వివిధ పత్రికలకు పనిచేశాక. ఫ్రీలాన్సర్‌గా మారారు. బిహార్, ఒడిశా, ఝార్ఖండ్.. వివిధ రాష్ట్రాల ఆదివాసీల సమస్యలు. భూవివాదాలు, వారిపై జరిగే అత్యాచారాలు వంటివెన్నింటినో బయటపెట్టారు. ఆవిడ వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వాళ్ల జీవితాలను పుస్తకం, కవితల రూపంలో తెచ్చారు. ఇవి పలు భాషల్లోకీ అనువాదమయ్యాయి. ఆదివాసీ గ్రామాల్లో పిల్లలు, మహిళలకు చదువు చెప్పిస్తున్నారు. పట్టణాలకు వలసపోయిన వారిని తీసుకొచ్చి సేవాకార్యక్రమాల్లో భాగం చేస్తున్నారు. వాళ్లూ వాళ్ల మూలాలు మర్చిపోకూడదనే ఇలా చేస్తున్నా అంటారీమె. జసింతా ఆదివాసీలపై ఉండే అభిప్రాయాలను మార్చడానికి ఓ ఎన్‌జిఓతో కలిసి పిల్లల ప్రత్యేకంగా కథలు, కవితలతో ఓ మ్యాగజీన్‌నీ తీసుకొస్తున్నారు. అంతర్జాతీయ వేదికపై 'ఆదివాసీ జీవనం'పై ప్రసంగాల్చిన జసింతా రచనలు రష్యా, జర్మనీ సహా ఎన్నో భాషల్లోకి అనువాదమయ్యాయి. ❑

# కాలుష్యానికి విరుగుడు..



మన చుట్టూ ఉన్న కాలుష్యాన్ని, తింటున్న ఆహారంలో కల్తీని తిట్టుకోని రోజంటూ ఉండదు. చీకటిని తిట్టుకుంటూ కూర్చుంటే లాభమే ముంది. లేచి దీపం వెలిగిస్తే కదా వెలుగులు పరచుకునేది. లోకంలో ఏదీ సవ్యంగా, ప్రణాళికాబద్ధంగా ఉండదు. అస్తవ్యస్తంగా ఉన్నదాన్ని తిట్టుకోవడం, నిందించడం వల్ల ఒనగూరేదేమీ ఉండదు. మన వంతు ఏం చేయ గలమో ఆలోచించి కృషి చేసేందుకు ఒక అడుగు ముందుకేస్తే మరికొందరు వచ్చి కలుస్తారు. పర్యావరణ కాలుష్యానికి విరుగుడు మొక్కల పెంపకం. ఎక్కువెక్కువ మొక్కలు, పెద్దపెద్ద చెట్లు పెంచే వెసులుబాటు లేదంటే ఇక చేయగలిగింది ఏముంది అని ఆదర్శానికి తిలోదకాలు ఇవ్వొద్దు. చిన్న మొక్కలతో పని మొదలెట్టండి. మీ వ్యాపకం ఎన్నాళ్లు సాగుతుందో నమ్మకం లేదంటే కుండీలు కూడా కొనకండి. ఖాళీ అయిన స్వీట్ బాక్సులు, కొబ్బరి చిప్పలు, చిన్న చిన్న డిస్పోజబుల్ కంటెయినర్లు. లాంటి వాటిల్లో చిన్న చిన్న మొక్కల్ని ఎంచక్కా పెంచేయొచ్చు. కిటికీలు, బాల్కనీ, వరండా ఎక్కడ వీలుంటే అక్కడ పెట్టేయండి. కాసిని నీళ్లు, కొద్దిగా సూర్యరశ్మి ఉంటే చాలు. ఉల్లి పొట్టు, కూరగాయల వ్యర్థాలు వాటికి సహజ ఎరువుగా వేస్తే ఏపుగా పెరుగుతాయి. పుదీన, మెంతికూర, కొత్తిమీర, గోంగూర, అల్లం, ఉల్లి, పచ్చిమిర్చి బెండ లాంటి మొక్కల్ని నాటితే.. అవి ఎదగడం, పుష్పించి ఫలించడం చూస్తుంటే ఆనందానికి మాటలు చాలవు. ఆ ఉత్సాహం మరిన్ని మొక్కల పెంపకానికి దారితీస్తుంది. ఆనక మీ అభిరుచికి తగ్గట్టుగా అనేక మొక్కలను ఎంచుకోవచ్చు. వాకిట్లో స్థలం ఉంటే సొర, బీర, పొట్ల, కాకర, చిక్కుడు లాంటి తీగెలను డాబా మీదికి లేదా పెన్సింగుకు పాకించేయొచ్చు. మల్లె, కనకాంబరం, బంతి, చేమంతి, గులాబి, లిల్లీ, సన్నజాజి లాంటి పూలమొక్కల్ని నాటొచ్చు. మామిడి, జామ, సపోటా, నేరేడు, పనస లాంటివీ పెంచొచ్చు. ఆసక్తి, అభిరుచి ఉండాలే కానీ ఆకాశమే హద్దుగా సాగుతుంది మొక్కల పెంపకం. అది మరెందరికో ప్రేరణ కలిగిస్తుంది. ❑

# వేడుకలకు కేప్ స్టైల్..

మనవైన సంప్రదాయ దుస్తులు ఎప్పుడూ అన్నింటా బెస్ట్‌గా ఉంటాయి. కానీ, వీటికే కొంత వెస్ట్రన్ టచ్ ఇవ్వడం అనేది ఎప్పుడూ కొత్తగా చూపుతూనే ఉంటుంది. వెస్ట్రన్ లుక్స్‌ని కూడా మన వైపు కదిలించేలా కేప్స్‌ను డిజైన్ చేస్తున్నారు డిజైనర్లు ఇవి అటు పాశ్చాత్య దుస్తులు ఇటు సంప్రదాయ దుస్తులకూ బాగా నప్పుతాయి. ఏ డ్రెస్‌లోనా స్టైల్‌గా కనిపించవచ్చు వేడుక ఏదైనా బెస్ట్‌గా వెలిగిపోవచ్చు.



**ఎంబ్రాయిడరీ హంగులు...**

నెటెడ్, క్రేప్, జార్జెట్ ఫ్యాబ్రిక్‌లతో డిజైన్ చేసే కప్‌కి జరీ జిలుగులు తోడైతే ఆ అందమే వేరు. అందుకే బ్లౌజ్ నుంచి ఎంబ్రాయిడరీ కేప్‌కు కూడా మారింది.







**మిర్ర్ మరుపులు...**

సంప్రదాయ దుస్తులకు అద్దాల మెరుపులు తెలిసిందే. కానీ, వెస్ట్రన్ స్టైల్ కేప్‌కు అద్దాలను జతచేస్తే పెళ్లి కూతురి కళ్లలోని మెరుపులా మరింత అందంగా కనిపిస్తుంది.

**చెలి చిట్కా**

ఇంగు వను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

## ఆరోగ్య భాగ్యం


# ఇన్‌ఫ్లుయెంజా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇన్‌ఫ్లుయెంజా దీన్నే ఫ్లూ జ్వరం లేదా గ్రిప్పీ జ్వరం అంటారు. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి కాబట్టి దీన్ని ఇన్ఫెక్షువస్ డిసీజ్ అంటారు. అంతేగాకుండా ఇది చలికాలంలో ముఖ్యంగా నవంబర్ నుండి మార్చి నెలలో వచ్చే వ్యాధి కాబట్టి సీజనల్ డిసీజ్ అని అంటారు. ఇది ఆర్థో మిక్సో వైరస్ తరగతికి చెందిన వైరస్ ఇన్ఫెక్షన్.


**రకాలు :** ఇది ఇన్‌ఫ్లుయెంజా ఎ,బి,సి,డి అనే నాల్గు వైరస్‌ల వస్తుంది. ఇన్‌ఫ్లూయెంజా ఎ వల్ల ప్రతి 2-4 సంవత్సరాలకి ఫ్లూ జ్వరం ఎపిడమిక్‌గా అందరికి వ్యాపిస్తుంది. ఇన్‌ఫ్లుయెంజా బి వల్ల పిల్లలకి ప్రమాదకరం. ఇన్‌ఫ్లుయెంజా సి వల్ల పిల్లలు, పెద్దలకి తీవ్రంగా వ్యాధిలక్షణాలు కన్పించి లివర్, మెదడు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు కన్పిస్తాయి. ఇన్‌ఫ్లుయెంజా డి వల్ల పందులు, ఆవులు వంటి జంతువుల్లో వ్యాధి లక్షణాలు కన్పించి వ్యాపిస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి వ్యాధి లక్షణాల్ని 1. మైల్డ్ రకం 2. సివియర్ (తీవ్రమైన) రకంగా పరిగణించవచ్చు.ఇది శ్వాసావయవాలు, ముక్కు, గొంతుకు వచ్చే ఇన్ఫెక్షన్ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 3-5 మిలియన్స్ మంది ఫ్లూ జ్వరంతో బాధపడుతుంటారు. దీనివల్ల గత వందేళ్ళల్లో రెండు లక్షల మంది దాకా మరణించడం జరిగింది. ఇండియాలో ప్రతి సంవత్సరం 5-10 వేల మంది బాధపడు తుంటారు. దీన్ని 5వ శతాబ్దంలో చైనాలో గుర్తించారు. 13వ శతాబ్దంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి గురించి అందరికి తెలియవచ్చింది. ఇది బాక్టీరియెంజా వ్యాధి గురించి అందరికి తెలియ వచ్చింది. ఇది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌తో వస్తే హోమ్‌ఫిలస్ ఇన్‌ఫ్లుయెంజాగా మారుతుందని ఆర్‌ఎఫ్‌జె ప్రొఫిస్ 15వ శతాబ్దంలో కనుగొన్నాడు. ఒకసారి ఫ్లూ జ్వరం వచ్చిన తర్వాత అదే వైరస్ వల్ల మళ్లీ రాదు. ఆ వైరస్‌కు శరీరం వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకుంటుంది. ఇతర కారకాల వైరస్‌ల వల్ల (100 రకాలు) వ్యాధి ప్రబలే అవకాశముంది. ఉదా: కొరనా వైరస్. ఇది ఇటాలియన్ పదం నుంచి వచ్చింది. దీని వ్యాప్తి : అర్థం ఇన్ ఫ్లుయెన్స్,



విజిటేషన్. ఇది ఒకరి నుంచి మరొకరికి చాలా తేలికగా వ్యాపిస్తుంది. రోగి వస్తు వులు, మాట్లాడేటప్పుడు, తుమ్మే టప్పుడు, తగ్గేటప్పుడు వెలువడే తుంపర్ల వల్ల, స్రావాల వల్ల, గాలిద్వారా పీల్చినా, తాకినా వ్యాధి వ్యాపించే ఆస్కార ముంది. ❑

# శివ కేశవులు

దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించేందుకు చెడుని తుంచి మంచిని పెంచేందునకు శ్రీ మహా విష్ణువు అనేక అవతారాలు ధరించాడు. మహాపరాక్రమ శాలియై తన భక్తులను రక్షించుటకు అనేక అవతారాలు దాల్చి, పాలసంద్రమున పడుకొని భక్తుల పాపములను, శత్రువుల ప్రాణాలను హరించేవాడు శ్రీ మహా విష్ణువు. ఓం నమశ్శివాయ అనేక నామ స్మరణతోనే స్వరోషాలు, సమస్తపాపాలు, సర్వరోగాలను హరింపజేస్తాడు అభిషేక ప్రియుడు పరమేశ్వరుడు. సకల ఐశ్వర్య ప్రదాత అయినప్పటికీ బోలా శంకరుడు నిర్వికారుడు, నిరాడంబరుడు. ఆయన్ని అర్థం చేసుకోవడం అంత సులభతరం కాదు. కుటుంబంలో భార్యాభర్తల ఐకమత్యం దెబ్బతిన కూడదని భావించిన శంకరుడు తన భార్యకి తనలో సగభాగానిచ్చి అర్ధనారీశ్వరునిగా ఉండిపోయాడు. శ్రీమహా విష్ణువు తన వక్షస్థలమీద భార్య లక్ష్మీదేవిని ధరించి 'లక్ష్మీపతి' అనిపించుకుంటే, పరమేశ్వరుడు సగం శరీరంలో తన భార్యని ధరించి 'అర్ధనారీశ్వరుడు' అనిపించుకున్నాడు. ఈ విధంగా పేరిన నెయ్యి శివుడైతే, కరిగిన నెయ్యి విష్ణువు. నాణానికి బొమ్మ శివుడైతే, బొరుసులాంటివాడు విష్ణువు. పుట్టిన వాళ్ల పోషణ రక్షణాలను విష్ణువు చూస్తుంటే, కాలం తీరిందనగానే లయాన్ని చేసేవాడు శివుడు. ఇద్దరూ ధనస్సులను ధరిస్తారు. ఒకరు నిలువు నామమైతే, మరొకరు అడ్డబొట్టు పెట్టుకుంటాడు. ఇద్దరు కన్నులు సూర్యచంద్రులే! ఇద్దరి చేతుల్లోనూ అత్యంత పవిత్రమైన శంఖం ఉంటుంది. ఒకరిది వైకుంఠమైతే, మరొకరిది కైలాసం, ఇలా ఇద్దరూ ఒకే విధంగా ఉంటూ రూపాలు వేరుగా కనిపిస్తాయి.



- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# గర్భిణిగా ఉన్నప్పుడు పని చేస్తే..

ఆరోగ్యం సహకరిస్తే గర్భిణిగా ఉన్నప్పుడు మహిళలు తమ తమ విధుల్లో కొనసాగడం వల్ల ఇటు తల్లికి, అటు పుట్టుబోయే బిడ్డకు మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో..



- తొమ్మిది నెలల పాటు చురుగ్గా పని చేయడం వల్ల సుఖ ప్రసవం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయట.
- ఇలా మనం ఎప్పుడూ పనిలో బిజీగా ఉండడం వల్ల లేనిపోని ఆలోచనలు మనసులోకి రాకుండా మానసికంగా దృఢంగా ఉండచ్చు.
- కొంతమంది కాబోయే తల్లులు పనిలోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. అలా వారు ప్రెగ్నెన్సీ అంతా హ్యాపీగా ఉంటే. పుట్టబోయే బిడ్డ కూడా హ్యాపీగా, యాక్టివ్‌గా ఉండే అవకాశాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఈ సమయంలో మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు.
- గర్భిణిగా ఉన్నప్పుడు కూడా కొంతమంది వ్యాయామాలు చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో మీ సొంత నిర్ణయం కాకుండా నిపుణుల సలహా మేరకే వాటిని చేయడం మంచిది. అలాగే మీ ఆరోగ్యం సహకరించకపోయినా వ్యాయామం చేసే విషయంలో మీ శరీరాన్ని అస్సలు బలవంత పెట్టద్దు. ఎందుకంటే ఇలా బలవంతంగా మీరు చేసే వ్యాయామాలు మీపై, మీ బిడ్డపై ప్రతికూల ప్రభావం చూపచ్చు.
- నెలలు నిండుతున్న కొద్దీ పెరుగుతున్న పొట్ట వల్ల అసౌకర్యం కలగచ్చు. ఈ క్రమంలో పొట్ట సపోర్ట్ కోసం గైనకాలజిస్ట్ సలహా మేరకు బెల్లీ బ్యాండ్ వాడచ్చు.
- గర్భిణిగా ఉన్నప్పుడు ఇంట్లోనే కాదు. బయటికి వెళ్లినా సౌకర్యవంతంగా ఉండే దుస్తుల్ని ధరించడానికే మొగ్గు చూపాలి. ఈ క్రమంలో వదులుగా ఉండే, కాటన్ తరహాదుస్తులు వేసుకుంటే కంఫర్టబుల్‌గా ఉంటుంది. అలాగే హీల్స్‌కు బదులుగా ఫ్లాట్‌గా ఉండే చెప్పులు ఎంచుకుంటే ఎలాంటి అసౌకర్యం ఉండదు.
- ఖాళీ సమయాల్లో మీకు నచ్చిన పనులు చేయడం, మ్యూజిక్ వినడం.. వంటివి చేస్తే మనసుకు శరీరానికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. అలాగే సరిపడా నిద్ర పోవడం కూడా ముఖ్యమే.
- ఇక పని బిజీలో పడిపోయి నిర్ణీత వ్యవధిలో క్రమం తప్పకుండా డాక్టర్ చేత చెకప్ చేయించుకోవడం మాత్రం అస్సలు మర్చిపోవద్దు.

ఇలా ఈ చిట్కాలన్నీ పాటిస్తూ గర్భిణిగా ఉన్న సమయంలోనూ హ్యాపీగా తమ తమ పనుల్ని, వృత్తి ఉద్యోగాల్ని కొనసాగించచ్చని చెబుతున్నారు నిపుణులు. అయితే ఒకవేళ ఈ క్రమలో మరీ అల సటగా అనిపిచినా, శరీరం సహకరించ కపోయినా బలవంతంగా ముందు కెళ్లడం మాత్రం అస్సలు చేయద్దంటున్నారు. తద్వారా తల్లీబిడ్డలిద్దరి మీదా దాని ప్రభావం పడుతుందట!కాబట్టి ఇది గుర్తుపెట్టుకొని నిపుణుల సలహా మేరకు మసలుకుంటే అటు ప్రెగ్నెన్సీని ఎంజాయ్ చేయచు. ఇటు మీ పనుల్నీ పూర్తిచేసుకోవచ్చు. ❑

# కళ్లకు మేకప్ వేస్తున్నారా ?

సందర్భం చిన్నదైనా, పెద్దదైనా సరే... మేకప్ మాత్రం అదిరిపోవాలనుకునే అమ్మాయిల సంఖ్య ఎక్కువ. అందుకే వీటిని విరివిగా వాడేస్తున్నారిప్పుడు. అయితే, కళ్లకు అలంకరణ చేసేప్పుడు మాత్రం కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలనీ హెచ్చరిస్తున్నారు మేకప్ నిపుణులు.

- కంటికి మేకప్ వేసుకుని అలానే నిద్రపోవద్దు. ఎందుకంటే అవి కళ్లల్లోకి వెళ్తే అలర్జీలు వస్తాయి. కచ్చితంగా పడుకునేముందు తప్పనిసరిగా శుభ్రం చేయాలి. ఇందుకోసం ఆల్కహాల్ ఫ్రీ రిమూవర్‌ని వాడితే మేలు.
- . కళ్లకు వాడే మేకప్ వస్తువులు హైపో అలెర్జినిక్ రకాలై ఉండేలా చూసుకోండి. లేదంటే వేలితో కొద్దిగా తీసుకుని చేతిమీదో, చెవి వెనుకో రాసి పరీక్షించండి. ఎందుకంటే వీటి తయారీలో ఉండే రంగులూ, పరిమళాలూ, ఇంతరత్రా ప్రిజర్వేటివ్స్.. మీ కళ్లని ఇబ్బంది పెట్టొచ్చు.

**ఫంక్షన్‌లలో..** ఒకే మేకప్‌ని ఇద్దరు ముగ్గురు వాడేస్తుంటారు. అలా చేయొద్దు. మేకప్ ఆర్టిస్ట్‌తో వేయించుకున్నా.. కూడా ఇతరులతో అస్సలు పంచుకోవద్దు. ఎందుకంటే వీటిల్లో బోలెడంత బ్యాక్టీరియా ఉంటుంది. ఇది ఒకరినుంచి ఒకరికి పాకి.. పరిణామం చెందే అవకాశమూ ఉంది. కొత్త సమస్యలు కొని తెచ్చుకోవద్దు.



# రెండో వన్డేపై టీమిండియా ధీమా

## నేడు రాయ్‌పూర్‌లో భారత్ వర్సెస్ కివీస్ మ్యాచ్



**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌పై మూడు వన్డేలసిరీస్‌లో తొలిమ్యాచ్‌లో విక్టరీ బోణీచేసిన జోష్‌లో ఉన్న టీమిండియా రెండో వన్డేకూడా గెలిచి సిరీస్ కైవసంచేసుకునేపట్టుదలతో ఉంది. చివరిమ్యాచ్‌లో బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని కూడా ఆలోచిస్తోంది. తొలివన్డేలో ఓడినా మైకేల్‌బ్రేస్‌వెల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రెండింతలు ధీమా పెరిగింది. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. రెండో వన్డేలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. శుభ్‌మన్ గిల్ విధ్వంసకర డబుల్‌సెంచరీకి మహ్మద్‌సిరాజ్ సంచలనప్రదర్శన తోడుకావడంతో టీమిండియా విజయం సాధించింది. విన్నింగ్ కాంబినేషన్‌నే టీమ్‌మేనేజ్‌మెంట్ కొనసాగిస్తుంది. రెస్ట్‌పేరిట బెంచ్‌కు పరిమితంచేసిన పేస్ సెన్సేషన్‌ను ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. అదేజరిగితే తొలివన్డేలో విఫలం అయిన శార్దూల్‌ఠాకూర్‌పై వేటుపడుతుంది.

ఉప్పల్ వన్డేలో శార్దూల్‌ఠాకూర్ రెండు వికెట్లు తీసినా పరుగులు ఎక్కువ ఇచ్చాడు. ఏడు వైడ్లు వేసి విమర్శలపాలయ్యాడు. కానీ చివరి ఓవర్‌లో విధ్వంసకర బ్రేస్‌వెల్‌ను ఔట్‌చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇక వరుసగా ఆడుతున్న మహ్మద్‌షమీకి ఈ మ్యాచ్‌నుంచి విశ్రాంతి రావచ్చు. ఉప్పల్‌మ్యాచ్‌లో షమీస్థాయికి తగిన ప్రదర్శన ఇవ్వలేదు. ఒక వికెట్‌తీసినా కీలక సమయంలో పరుగులు ఇచ్చేశాడు. పరిస్థితులకు తగినట్లుగా షమీ బౌలింగ్ చేయలేకపోయాడని ఆతడికి రెస్ట్ ఇచ్చే యోచనలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఉంది. అదేజరిగితే శార్దూల్‌ప్లేస్‌కు ఢోకాలేదు. అప్పుడు షమీ ప్లేస్‌లో ఉమ్రాన్‌బరిలోకి వస్తాడు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు రావచ్చు. డబుల్ సెంచరీతో గిల్ ఓపెనర్‌గా ముద్ర పడ్డాడు. ఇక కోహ్లీ మొదటి వన్డేలో విఫలం అయినా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. రాయ్‌పూర్‌లో మంచిరికార్డుఉంది. మిడిలార్డర్‌లో ఇషాన్ విఫలం అయినా ఆతడికి మరోఛాన్స్ రావచ్చు. సూర్యకుమార్‌యాదవ్ ఐదోస్థానంలో బరిలోకి వస్తాడు. ఆతడుభారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. టాప్5లో మార్పులుచేసే ఛాన్స్‌లేకపోవడంతో రజత్‌పటీదార్, శ్రీకర్‌భరత్‌లు బెంచ్‌కేపరిమితం అవుతారు. ఇక ఆల్‌రౌండర్లుగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్‌లు ఉంటారు. షెహబాజ్ అహ్మద్‌కూడా బెంచ్‌కే పరిమితం అవుతాడు.

స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ చోటుకు ఢోకాలేదు. ఫలితంగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితంఅవుతాడు. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ నడిపిస్తాడు. షమీ, ఉమ్రాన్‌లతోకలిసి పేస్ పర్యవేక్షణచేస్తాడు. ఇక తుదిజట్టు పరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్/శార్దూల్‌ఠాకూర్‌లు ఉంటారని అంచనా.



## రోహిత్ కెప్టెన్సీకి బిసిసిఐ ఎసరు?

**న్యూఢిల్లీ:** రోహిత్‌శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతోంది శ్రీలంకపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా కివీస్‌పై తొలి వన్డేలో విజయం సాధించి ప్రపంచకప్ సన్నద్ధతను మెరుగ్గా ప్రారంభించింది. ప్రపంచకప్ ముగిసాక వన్డేల్లో టీమిండియా కెప్టెన్సీని హార్థిక్ పాండ్యకు అప్పగిస్తారని తెలుస్తోంది. దీనితో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్థిక్ పాండ్యకు ఇచ్చినట్లవుతుంది. 2024 టి20 వరల్డ్‌కప్‌వరకూ పరిమిత ఓవర్లక్రికెట్‌లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్యా వ్యవహరించనున్నాడు. రోహిత్‌శర్మకు ఇప్పటికే 36 ఏళ్లుఉన్నాయి. ఆతడు గాయాలబారినపడిన సందర్భాలున్నాయి. దీనితో ప్రపంచకప్ తర్వాత హిట్‌మ్యాన్‌కొనసాగే అవకాశాలు లేవు. ఒకవేళ భారత్ ప్రపంచకప్ గెలిస్తే ఆతడు వెంటనే రిటైర్మెంట్‌ప్రకటించే అవకాశం లేకపోలేదు. ప్రపంచకప్ ముగిశాక రోహిత్‌శర్మ టెస్టుఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతాడని బిసిసిఐ అంచనావేస్తోంది. టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగింపు, హిట్‌మ్యాన్‌భవిష్యత్తుపై వన్డే ప్రపంచకప్ తర్వాత బోర్డు ఒకనిర్ణయానికి వస్తుంది. ఒకవేళరోహిత్ టెస్టుల్లోకొనసాగినా రాహుల్‌కు కెప్టెన్సీ అప్పగించే ఛాన్స్ ఉంది. ఈ ఏడాది వరల్డ్‌కప్ టోర్నీవరకూ రోహిత్ జట్టును నడిపిస్తాడు. 2023 వరల్డ్‌కప్ ముగిసాక కెప్టెన్సీ, వన్డేఫార్మాట్‌లో ఆడే విషయమై ఆతడిని ఒక నిర్ణయం తీసుకోవాలని బిసిసిఐ యోచిస్తోంది. రోహిత్‌తోపాటే సీనియర్లెవరకూ ఇకపై టి20ల్లోఆడే అవకాశం కనిపించడంలేదు. టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తోజరిగే మ్యాచ్‌రోహిత్‌కు చివరి టి20 అని చెప్పాలి. సీనియర్లను పొట్టిఫార్మాట్‌కు ఎంపికచేసే ప్రక్రియలో సెలక్టర్లు సుముఖంగా లేరు. కెప్టెన్సీ మార్పుపై బిసిసిఐ అధికారికప్రకటన చేయకపోయినా బ్రాడ్‌కాస్టర్, బిసిసిఐలోని కీలకవ్యక్తులు క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రాణింపులేని కెఎల్ రాహుల్‌స్థానంలో వైస్‌గా వన్డేల్లో హార్థిక్‌పాండ్యనుప్రమోట్‌చేసిన సెలక్టర్లు ఇప్పటికే హార్థిక్‌ను సిఫారసు చేసినట్లు అంచనా. రోహిత్‌కుప్రత్యామ్నాయంగా పాండ్యాకంటే మంచి ప్రత్యామ్నాయం లేదు. ఇక టెస్టు కెప్టెన్సీ పరంగా కెఎల్‌రాహుల్‌నుపరిశీలిస్తున్నట్లు బిసిసిఐ వర్గాల భోగట్టా.

## ఆడక్కర్లేదు..నాతో కూర్చుంటే చాలు!


### రిషబ్‌పంత్‌పై ఢిల్లీ కేపిటల్స్ కోచ్ రికీపాంటింగ్



**న్యూఢిల్లీ:** టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ గాయపడి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కోలుకోడానికి ఆరునెలలకుపైగా సమయం పడుతుందని ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రి వర్గాలు తెలపడంతో ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా పంత్ దూరం అవుతున్నాడు. పంత్ ఢిల్లీ కేపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. పంత్‌విషయమై ఢిల్లీ కేపిటల్స్ హెడ్‌కోచ్ రికీపాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. పంత్ ఈసారి ఐపిఎల్ ఆడకపోయినా పర్లేదు కానీ డగౌట్‌లో నాపక్కన కూర్చుంటే చాలని అన్నాడు. ట్విట్టర్‌లో బుమ్రా భార్య ప్రెజంటేటర్ సంజనాగణేశన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాంటింగ్‌మాట్లాడాడు. అలాంటి వ్యక్తులను భర్తీచేయలేదు. అంతే అలాంటి ప్లేయర్స్ చెట్లపై పెరగరు. టీమ్‌లో పంత్‌స్థానంలో వచ్చే వికెట్‌కీపర్ బ్యాటర్‌కోసం మేం వెతకాలి. ఆతడు చూడటానికి ఫిట్‌గా లేకపోయినా కూడా పంత్‌మాతో ఉండాలనే కోరుతున్నాం. పంత్ ఓ కెప్టెన్‌గానే కాదు అందరినీ ఆకట్టుకునే ఆతని నవ్వు మాకు నచ్చుతుంది. పంత్‌ప్రయాణాలకు సిద్ధంగా ఉంటే టీమ్‌తోపాటు రాగలిగితే ఆతడు డగౌట్‌లో నాతోపాటు కూర్చోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. మార్చినెలలో మేం శిబిరం ఏర్పాటుచేస్తాం. అప్పటిలోగా ఆతడు రాగలిగితే టీంతోపాటు ఉండాలనికోరుతున్నా. పంత్ అంటే నాకు చాలా ఇష్టం ఆతడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

## కావ్యా..నన్ను పెళ్లాడతావా?

### సన్‌రైజర్స్ యజమానికి వింత అనుభవం!




**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ అదరగొట్టే ప్రదర్శనచేస్తోంది. మూడో విజయం సాధించిన ఆజట్టు పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. పార్ల్ రాయల్‌ను 127/7కే పరిమితంచేసిన జట్టు ఐదు వికెట్లతేడాతో రాయల్‌పై విక్టరీ నమోదు చేసింది. దీనితో ఆరెంజ్ ఆర్మీ ఫ్రాంచైజీ కావ్యమారన్‌కు సంతోషం పెరిగింది. కాగా పార్ల్‌రాయల్‌మ్యాచ్‌లో విస్తుపోయే సంఘటన జరిగింది. మ్యాచ్ చూడటానికి వచ్చిన ఓ సౌతాఫ్రికన్ కావ్యమారన్ నన్ను పెళ్లిచేసుకుంటావా అని అడిగాడు. కావ్య మారన్ విల్‌యు మ్యారీమీ అనే అక్షరాలు ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. ఈ మ్యారేజ్ ప్రపోజల్‌ను ఎస్20 తన అధికారిక సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేసింది. సన్‌నెట్‌వర్క్ కళానిధి మారన్ కుమార్తె కావ్యమారన్ అన్న సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచూజీకి సహయజమానిగా ఉన్న కావ్య ఇటీవలే ప్రారంభించిన సౌతాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్‌కు యజమానిగా ఉన్నారు. సన్‌మ్యూజిక్2తోపాటు సన్‌టివి నెట్‌వర్క్‌లోని ఎఫ్‌ఎం ఛానెళ్లు ఆమె చూస్తున్నారు. ఆరెంజ్ టాప్ మేనేజ్‌మెంట్‌తోకలిసి ఏటా ఐపిఎల్ వేలంలో చురుకుగా పాల్గొంటారు. ఆరెంజ్ ఆర్మీ ఆడే మ్యాచ్‌లో స్వయంగా వీక్షిస్తారు. ఎస్‌ఎ టి20లో వరుస విజయాలతో జోష్‌మీదున్న సన్‌రైజర్స్ శనివారం జోబర్గ్ సూపర్‌కింగ్స్‌తో తలపడుతుంది.

## కొత్త లుక్‌తో ధోనీ జోష్!



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ కొత్త అవతారంలో భేషుగ్గా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత ధోనీ బయటకు పెద్దగా రావడం లేదు. కేవలం ఐపిఎల్ ఉన్నపుడు మాత్రమే దర్శనమిస్తున్నాడు. మరో రెండునెలల్లో ఐపిఎల్ మొదలవుతున్న నేపథ్యంలో ధోనీ తన ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇటీవలే తన ప్రాక్టీస్‌కు సంబంధించిన విడియోకూడా సోసల్‌మీడియాలో వైరల్‌అయింది. ప్రాక్టీస్ ముగించుకుని వస్తున్న ధోనీ తెల్లగడ్డం, నల్లజుట్టుతో సాల్ట్ అండ్ పెపర్‌లుక్‌లో అభిమానులకు కనిపించాడు. ధోనీ ఇలా కొత్తగా కనిపించడం చాలామందిని ఆకట్టుకుంది. ఒకరోజు ముందుకూడా ధోనీ ఫోటోలు తీసారు. కానీ స్పష్టంగా రాకపోవడంతో పట్టువదలనివిక్రమార్కుడిలా మళ్లీ ప్రయత్నించి ఫాన్స్ ఫోటోలు తీసారు. ఈఫోటోలతోపాటు ధోనీకి ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ అన్న ఊహాగానాలకు కూడా తెరతీసారు. గత ఏడాదికూడా ఇదేప్రచారంజరిగింది. ధోనీ సారథ్యంలో సిఎస్కే ఇప్పటివరకూ నాలుగుసార్లు ఐపిఎల్ టైటిల్ గెలిచింది.

# వాణిజ్యం

## వేల మంది గూగుల్ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, జనవరి 20:** గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ వేలాది మంది ఉద్యోగులకు షాకిస్తోంది. ఆల్ఫాబెట్ ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగాలను తగ్గించనుంది. ఈ మేరకు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ శుక్రవారం ఉద్యోగులకు ఒక ఇ-మెయిల్‌లో సమాచారం అందించారు. ప్రత్యర్థి మైక్రోసాఫ్ట్ 10వేల మంది కార్మికులను తొలగిస్తామని చెప్పిన కొన్ని రోజుల తర్వాత తాజా పరిణామం వెలుగులోకి వచ్చింది. టెక్ దిగ్గజ సంస్థల్లో గత కొన్నాళ్లుగా సాగుతున్న ఉద్యోగాల తొలగింపులు ఐటి ఉద్యోగుల్లో కలకలం రేపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తన సిబ్బందిలో 6శాతం మేర తగ్గించుకోనుంది. ఖర్చుల నియంత్రణ, పెరుగుతున్న ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వర్క్‌ఫోర్స్‌ను సుమారు 12వేల మందిని తొలగిస్తున్నామనే బాధాకరమైన నిర్ణయాన్ని వెల్లడించడం కష్టంగా ఉంది. ఇష్టంతో కష్టపడి పనిచేసే అద్భుతమైన ప్రతిభావంతులకు వీడ్కోలు పలుకుతున్నందుకు చాలా బాధగా ఉంది. ఇప్పటికే ప్రభావితమైన ఉద్యోగులకు ప్రత్యేక ఇ-మెయిల్‌ను పంపాం అని సుందర్ పిచాయ్ తన




ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగులను తొలగించడం గతంలో ఎన్నడూ లేదని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా గత యేడాదితో పోలిస్తే కంపెనీ లాభం 27 శాతం పతనమై 13.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## 500 ఎయిరిండియా ఆర్డరులో 'ఇంజిన్ సమస్య'!

**న్యూఢిల్లీ, జనవరి 20:** దాదాపు 500 విమానాల కోసం ఎయిరిండియా పెట్టదలచిన అత్యంత భారీ ఆర్డరు తాత్కాలికంగా నిలిచిపోయింది. బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు కావాల్సిన ఇంజిన్ల సరఫరా కోసం జనరల్ ఎలక్ట్రిక్‌కు చెందిన సిఎఫ్‌ఎం ఇంటర్నేషనల్, సాఫ్రన్ ఎస్‌ఎ సంస్థలతో కూడిన జాయింట్ వెంచర్‌తో జరుపుతున్న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలిసింది. మరమ్మత్తుల కోసం ఎయిరిండియా గంట లెక్కల చెల్లించే పరిహారం విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బోయింగ్, ఎయిర్‌బస్‌లలో వినియోగిస్తున్న టర్బోఫ్యాన్ ఇంజిన్లలో అంచనాల కంటే ముందే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని ఇంజిన్ల తయారీ సంస్థల వాదన. ఈ నేపథ్యంలో చెల్లింపుల విషయంలో సదరు సంస్థలు ఏ మాత్రం రాయితీ ఇవ్వడానికి సిద్ధంగా లేవని తెలుస్తోంది. ఈ భారీ ఆర్డరు విలువ 100 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.2 లక్షల కోట్లు కంటే ఎక్కువగా ఉంటుంది.



ఎయిర్‌బస్, బోయింగ్‌లతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఈ డీల్ కుదుర్చుకొనేందుకు రెడీ అయిన విషయం విదితమే. పౌర విమానయాన చరిత్రలోనే అతి పెద్ద ఆర్డరుగా దీన్ని చెబుతున్నారు. వాస్తవానికి గత యేడాది చివరి నాటికే అధికారికంగా ఈ డీల్‌ను ఖరారు చేసుకోవాలని ఎయిరిండియా భావించింది. గత కొన్నినెలలుగా ఆయా కంపెనీలతో చర్చలు జరుపుతోంది. కానీ ఇంజిన్ సరఫరా సంస్థలతో ఏర్పడిన ప్రతిష్టంభన వల్ల ఇది ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఎయిరిండియా తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు.

## 19యేళ్ల తర్వాత టాటా గ్రూప్ ఐపిఒ..


**ముంబై, జనవరి 20:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ అయిన టాటా టెక్నాలజీస్ కంపెనీని ఐపిఒగా మార్కెట్లోకి తీసుకురావాలని గ్రూప్ నిర్ణయించింది. అయితే ఇది 19 యేళ్ల తర్వాత టాటాల నుంచి మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ కావడం విశేషం. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.3,500 నుంచి రూ.4,000 కోట్లను సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.




ఈ ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 16,200 కోట్ల రూపాయల నుంచి 20వేల కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని సమాచారం. దీనిని కార్యరూపంలోకి తీసుకొచ్చేం దుకు ఇప్పటికే టాటాలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు మూలాల ప్రకారం తెలుస్తోంది. గత నెలలో టాటా మోటార్స్ బోర్డు ఐపిఒ దనఆవరా టాటా టెక్‌లో కొంత వాటాను విక్రయించే ప్రతిపాదనను ఆమోదించింది. అప్పటి నుంచి కంపెనీకి చెందిన అన్‌లిస్టెడ్ షేర్లు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం టాటా సన్స్ చైర్మన్‌గా ఉన్న ఎన్.చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూప్‌కి ఇదే తొలి ఐపిఒ కావడం విశేషం. అయితే కంపెనీ ఐపిఒ కోసం ఎటువంటి తేదీని నిర్ణయించలేదు. కంపెనీలో టాటా మోటార్స్ 74.42శాతం, ఆల్ఫా టిసి 8.96శాతం, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 4.48 శాతం వాటా కలిగి ఉన్నాయి. దేశంలోని పురాతన వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్ చివరిగా 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం దేశంలోని రెండవ అత్యంత విలువైన కంపెనీగా టిసిఎస్ ఎదిగింది.

## నీటిశుద్ధి రంగంపై అదానీ ఫోకస్


**ముంబై, జనవరి 20:** దేశంలోని గాలి, నేల, నీరు అనే తేడా లేకుండా అన్ని రంగాల్లోనూ అదానీ గ్రూప్ తన వ్యాపారాలను విస్తరించుకుంటూ పోతోంది. ఇప్పటికే ఈ వ్యాపార సమూహం పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విద్యుత్ ఉత్పత్తి అండ్ పంపిణీ, సిమెంట్ తయారీ, డేటా సెంటర్లు వంటి అనేక వ్యాపారాల్లోకి ప్రవేశించింది. అయితే ఇప్పటికే కంపెనీ తన విస్తరణ వాదాన్ని వీలైనంత ముందుకు తీసుకెళ్లేందుకు మొగ్గుచూపుతోంది. అదానీ గ్రూప్ తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వాటాలని విక్రయించాలని నిర్ణయించినట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుకేశిందర్ సింగ్ తెలిపారు. వచ్చే వారం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ నుంచి రూ.20వేల కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధర రూ.3,112-3,276 మధ్య ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇది విజయవంతమైతే కంపెనీ దేశంలో రెండవ అతిపెద్ద ఎఫ్‌పిఒ ప్లేట్ చేసిన కంపెనీగా అవతరిస్తుంది. ఇప్పటి వరకు అనేక రంగాల్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్న అదానీ కన్ను ఇప్పుడు నీటిపై కూడా పడింది. కంపెనీ వాటర్ ఫ్యూరిఫికేషన్, ట్రీట్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వంటి రంగాల్లోని వ్యాపార అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించిందని జుకేశిందర్ సింగ్ వెల్లడించారు. నీటి రంగంలో ఉన్న అవకాశాలను గ్రూప్ అధ్యయనం చేస్తోం



దని తెలుస్తోంది. అయితే సొంతంగా ముందుకు సాగాలా లేక జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు, కంపెనీల కొనుగోలు చేయాలా అనే వ్యూహాలను కంపెనీ చూస్తున్నట్లు సమాచారం. ఎఫ్‌పిఒ ద్వారా సేకరించిన రూ.20వేల కోట్లలో రూ.10,869 కోట్లను గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, ప్రస్తుత విమానాశ్రయాల్లో పనులు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కంపెనీ వినియోగించనుంది. ఇక రూ.4,165 కోట్లను విమానాశ్రయాలు, రోడ్లు, సోలార్ ప్రాజెక్ట్ అనుబంధ సంస్థల కోసం తీసుకున్న రుణ చెల్లింపులకు కంపెనీ వినియోగించనుంది. గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థలో 3 మిలియన్ టన్నుల వరకు గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రానున్న 10యేళ్లలో దాదాపు 50 బిలియన్ డాలర్లను వెచ్చించాలని నిర్ణయించినట్లు గతంలో ప్రకటించింది. ఇదే క్రమంలో గుజరాత్ ముంద్రా సెజ్‌లో తన సోలార్‌మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని యేడాదికి 10 జిడబ్ల్యూ వరకు విస్తరించాలని అదానీ గ్రూప్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.


## ప్రత్యక్ష పన్నుల్లో 19% వృద్ధి కష్టమే!

**న్యూఢిల్లీ, జనవరి 20:** నికర ప్రత్యక్ష పన్నుల్లో ఈ యేడాది నమోదైన రికార్డు వృద్ధిని వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచవ్యాప్తంగా మందగమనం, ఈ యేడాది రికార్డుస్థాయి వసూళ్లు ఎక్కువ ప్రాతిపదికే అందుకు కారణమని ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నును కలిపి ప్రత్యక్ష పన్నులుగా లెక్కిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 10 నాటికి ఇవి 19.55 శాతం వృద్ధితో రూ.12.31 లక్షల కోట్లకు చేరాయి. ఇది బడ్జెట్ అంచనాల్లో 88.68 శాతానికి సమానం. ప్రపంచ మాంద్యం వల్ల 2023-24లో తక్కువ నామ మాత్రపు జిడిపి నమోదయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇది వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాయి. ఈ యేడాది నామమాత్రపు జిడిపి 15.4 శాతంగా నమోదవుతుందని అంచనా. దీన్ని ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత వాస్తవ జిడిపి 7శాతానికి చేరొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి.




## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే ప్రతికూలంగా మొదలైన సూచీలు, మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల్లో చలించాయి. తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను కలవరపెట్టాయి. చివరికి సెన్సెక్స్ 236.66 పాయింట్లు క్షీణించి 60,621.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, భారతీఎయిర్‌టెల్, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి సేవల సంస్థ కోఫోర్జ్ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి రాణించింది. నికర లాభంలో 24శాతానికిపైగా వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సంస్థ షేరు 3.36శాతం లాభపడి రూ.4,100 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 3.81శాతం క్షీణించి రూ.2,548.75 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.13 రూపాయల వద్ద స్థిరపడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.